ఇట్లు గృహ్యాగ్నిప్రతిష్ఠ జేసి వివాహగృహమునకు తిరిగివచ్చి, అతిసంతోషయుక్తుడగు వరుడు ఆసనమునందు ప్రాఙ్ముఖముగా నాసీనుడయి బ్రాహ్మణులు, మిత్రులు, పుత్రులు, కళత్రము మొదలగువారితో గూడికొన్నట్టియూ,వస్త్రమణిగంధభూషణభూషితుడైనట్టియూ, భద్రాసనమునందు ఉత్తరాభిముఖముగా, నాసీనుడైనట్టియూ, దాతచే నివ్వబడినదియూ,అర్ఘ్యపాద్యాద్యుపచార సహితమైనదియూ, అగుమధుపర్కపూజనుపరిగ్రహించి పిమ్మటదాతచే నివ్వబడినగంధము, అక్షతలు, పుష్పమాలికలు, యజ్ఞో

పవిత్రమువస్త్రము అలంకారములు మొదలగు పదార్థములను పరిగ్రహించవలెను.

సుముహూర్తము

యావజ్జ్యోతిర్విదత్తంలగ్నం వదేయుస్తావత్కల్యాణాష్టకంచూర్ణికాంచ
లగ్నేప్రాప్తేన్యోన్యమాలోకనీయంవాస్యేశీర్షేశర్కరాజీరకేస్తః

అనంతరము జ్యోతిష్కులు సుముహూర్త పర్యంతము మంగళాష్టకములను చూర్ణికను పఠించి సుముహూర్తసమయమున వధూవరులు పరస్పరము జూచుకొని శిరస్సులయందు పరస్పరము గుడసహితముగు జీలకఱ్ఱను ఉంచుకొనవలెను.

కన్యాందృష్ట్వా భ్రాతృమంత్రంజపిత్వాతామీక్షేతాఘోర మంత్రేణచాథ। ఆశీఃకార్యాబ్రాహ్మణైర్వేదవిద్భిఋగ్భిస్తస్మైస్సామభిర్వా
యజుర్భిః॥౨౩

తర్వాతకన్యకను వరుడు చూచి "అభ్రాతృఘ్నీం" అను మంత్రమును జపించి, "అఘోర చక్షుః," అను మంత్రముచే ఆకన్యకను చూడవలెను. అనంతరము, వేదవేత్తలగు బ్రాహ్మణుల వలన మంగళకరంబులగు ఋగ్యజుస్సామములచే ఆశీర్వాదమునుపొందవలెను.

వరవధూసంకల్పము

దర్భేష్వాసీనౌవరవధ్వౌసంకల్పయేతామావాభ్యాంకర్మాణి కర్తవ్యాని
ప్రజాశ్చోత్పాదయితవ్యాఇత్యనయోర్మైత్రికర్మవిధానే॥౨౪

దర్భలయందాసీనులగు వధూవరులు "ఆవాభ్యాంకర్మాణి కర్తవ్యాని ప్రజాశ్చోత్పాదయితవ్యాః" కర్మలను మనము చేయవలెను. సంతానము పుట్టించవలెను" అని సంకల్పమును చేయవలెను.

వధూభ్రూమార్జనము

ధృత్వాంగుష్ఠానామికాభ్యాంచదర్భంతస్యాస్సంమృజ్యభ్రువోరంతరంహి
మంత్రేణైతత్తంప్రతీచ్యాంనిరస్యేదంభస్స్పృష్ట్వారౌద్రరాక్షేతిమంత్రాత్

అంగుష్ఠానామికలచే వరుడు దర్భనుపట్టుకొని వధువుకనుబొమ్మలమధ్యను "ఇదమహం" అనుమంత్రముచే తుడిచి, దర్భను పశ్చిమదిశయందు పడవేసి "రౌద్రరాక్షస" అనుమంత్రమునందు చెప్పబడుటవలన ఉదకోపస్పర్శనము చేయవలెను.

యుగచ్ఛిద్రాభిషేకము

శ్లోకేప్రాప్తేచేజ్జపేదుక్తమంత్రంయుగ్మాన్విప్రానేకకార్యార్థయుక్తాన్

అర్ఘ్యేర్ద్వాభ్యాం దద్యుం భాంసియుంజ్యాత్ కన్యాక్షిణాస్యేన ఛేత్వా పుత్ర
తస్యా [illegible] హిరణ్యకం
బహి [illegible] ॥ ౬౭ ॥ [illegible]
[illegible] పంచభిస్స్నాపయిత్వా మంత్రైః
[illegible] సోమా తాభ్యాం [illegible]

తల్లిదండ్రులు, కన్యక, అన్యోన్యవిలోకనము [illegible] యను మంత్రముజపించవలెను. యుగ్మసంఖ్యాకులు, ఏక [illegible], అన్య [illegible] పన్నులు, అగ్ని బ్రాహ్మణులను [illegible] పంపించవలెను. కన్యక శిరంబున ఉత్తరీయమునుంచి [illegible] హిరణ్య [illegible] "[illegible]" అను [illegible] మంత్రమును జెప్పి, [illegible] ఉదకమునంచే స్నానము జేయింపవలెను. అనంతరము "పరిత్వా గిర్వణో గిరః" అను మంత్రముచే వధూవరులు అహత వస్త్రములను కట్టి ఆచమనము జేయింపవలెను.

మాంగళ్యసూత్రయోక్త్రధారణము

పూర్వాకార్యా మంగళస్సైవ [illegible] బధ్వా సూత్రం మంగళం భూషణాని
ఆశాసానేత్యనేన చాబధ్య యోక్త్రం కుర్యాద్ [illegible] తారోపణం చ

మంగళగౌరీపూజను జేసి "మాంగళ్యతంతునా" అను మంత్రముచే కన్యకా కంఠమునందు మాంగళ్య సూత్రమును కట్టి అలంకారములను ధరింపజేసిన తర్వాత "ఆశాసానా సౌమనసమ్" యను మంత్రముచే గొంతుకమూడ్చి యున్న కన్యకను యోక్త్రమును కట్టవలెను. అనంతరము అక్షతారోపణము జేయవలెను.

యోక్త్రధూర్వా మంగళం సూత్రబంధః కేచిత్కుర్యుస్సన్న దేశాంతరస్థాః
శిష్టాచారాదక్షతారోపణాంతే బ్రహ్మగ్రంథిం కంకణం కుర్యురార్యాః

యోక్త్రధారణానంతరము మాంగళ్యసూత్రమును అన్యదేశస్థులు కొందరు కట్టించుచున్నారు. అది శాస్త్రసమ్మతము గాదు. అక్షతారోపణానంతరము బ్రహ్మగ్రంధిని కంకణధారణమును శిష్టాచారమువలన ఆర్యులు చేయుచున్నారు.

అక్షతారోపణము

శ్రీరాత్స్వా [illegible] అంజలినావరస్స్వయం [illegible] హిద్వి [illegible]
తేష్వకాన్। ద్విస్తండులానోప్య [illegible] అభిఘారణం ద్విరస్య [illegible]

శిరస్యపూరాతి॥ వధ్వాంజలేశ్చే పరిసంస్థితేస్మిన్ ధారాంబునాస్యాక్షత-
శిలాన్వితాశ్చ! సించేచ్చ భూస్తాన్వరశీర్ష్ణిచావయోర్వధ్వాశ్చశి
ర్ష్ణ్యేవ వరస్త్రిర్వాగం ॥౧౭॥ తదాక్షతారోపణకాలమేవాయే
తజ్జన్మతారాగ్రహదైవతే తయోః।

అక్షతారోపణ సమయమున వధూవరులకు వేరువేరుగా క్షీరసుగంధతండులములు వే
రువేరుభాజన (పళ్ళె) ములయందు బోసితీసుకునిరావలెను. పిమ్మట సువాసినులచేవధూ
హస్తమునందు ద్విరుపస్తరణము జేసి నవ తండులములను రెండుసార్లుంచి రెండుసా
ర్లాభిఘారించవలెను. తర్వాత వరాంజలియందును వధూహస్తమునందువలెనే ఇతరులు ఉపస్త
రణావదానాభిఘారములు చేయవలెను. వరుడు హస్తపరిభాగంబునుంచి కపిలాః గావస్సంతు, ఇత్యా
దివాక్యములచే సంకల్పార్థము చెప్పవలెను. కపిలాదివాక్యజపానంతరము వధు
వు తన దోసిలియందలి తండులములను ముందుగా వరశిరస్సునందుంచగా దర్వాత
వరుడు స్వాంజలిస్థతండులములను వధూశిరస్సునందుంచవలెను. ఇట్లు మూడుప
ర్యాయములు చేయవలెను. అక్షతారోపణ సమయమున వధూవరుల జన్మనక్షత్రాధి
దేవతను జన్మరాశ్యధిపతులను ఊహించి చెప్పవలెను. అక్షతారోపణ విధి మాచే వి
చిత్రమైన బొప్పనభట్టీయమున విస్తరించి చెప్పబడియున్నది.

బ్రహ్మగ్రంధి

హేమ్నాహారిద్రాక్షతపూగపుష్పయుగ్వస్త్రాగ్రయోర్బంధనమాచరం
న్త్యే॥౧౮॥

అక్షతారోపణానంతరము సువర్ణము, హరిద్రాక్షతలు, పుష్పములు, వధూవరుల
వస్త్రాగ్రములయందు కట్టవలెను.

కంకణబంధము

రక్షార్థం మంగళార్థంచకంకణందక్షిణేకరే బధ్నీయాద్వరస్యాదౌ
వధ్వావామకరేత్వథ॥౧౯॥

రక్షణముకొరకు శుభము కొఱకు వరహస్తము నందు ముందుగా కంకణమును కట్టి
ఆనంతరము వధూవామహస్తము నందు కట్టవలెను.

వధ్వాఃపాణిందక్షిణందక్షిణేనహస్తేనస్వేనైవతూష్ణీంగృహీత్వా
తాంపూషాత్వేతోనయత్విత్యృచాగ్నిమభ్యానియాదాపరేణాగ్నిమాస్తే

వధూ దక్షిణహస్తమును తన దక్షిణహస్తముచే వరుడు మంత్రరహితముగా గ్ర

హించి "పూషాత్వేతోనయతు" యను మంత్రముచే నగ్ని సమీపమునకు దీసుకొని వెళ్లి అగ్నికి పశ్చిమభాగంబున ఉండవలెను.

ప్రధానహోమములయందుదక్షిణవధూనిర్ణయము

వధ్వాసహాగ్నిమభిగమ్యాథతస్యపశ్చిమే పీఠాదిష్వాసవిశతోయుగప
ద్వధూవరౌ తత్రోత్తరోవరఇతీరణాత్ వివాహకర్మాదిమాష్టవిధకర్మ
సుచోత్తరోవరః ॥౧౮౬॥ ప్రధానహోమోయుద్బృదాదిహోమః ప్ర
వేశఆగ్నేయచరోశ్చహోమః తచ్ఛేష హోమోహృదయాభి
సంగమస్సీమంతకః పుంసువనాఖ్యహోమః ॥౧౮౭॥ ఏతేషుహోమే
ష్వపిచోత్తరోవరశ్చాసీనఆగూర్యకరోతికర్మాణి ఆరభ్యచాబ్రహ్మ
విసర్జనాంతతః ఫలప్రదానేపితథోత్తరోవరః ॥౧౮౮॥

ఇట్లు వధూసహితుడై అగ్ని సమీపమునకు వెళ్లి, అగ్నికి పశ్చాద్భాగమున పీఠాదులయందొక్కపర్యాయము కూర్చుండవలెను "ఉత్తరోవరః" అప-గృ-౪-౮- అనుట వలన వివాహాద్యష్టవిధకర్మలయందు వరుడు ఉత్తరమున గూర్చుండవలెను. ప్రధానహోమము, యుద్బృదాదిహోమము, ప్రవేశహోమము, ఆగ్నేయస్థాలీపాకము, వివాహశేషహోమము, హృదయసంసర్గహోమము, సీమంతము, పుంసువనహోమము అనుసీవి నిమిదికర్మలయందు ఉత్తరమున వరుడాసీనుడై సంకల్పప్రభృతి బ్రహ్మవిసర్జనాంతము చేయవలెను. ఫలప్రదానము (ప్రశ్నస్థలు) నందు ఉత్తరమున వరుడు ఉండవలెను.

అహోమహోమాత్మకసర్వకర్మసుస్మార్తేషుపత్నీచ పతేశ్చదక్షిణే
కర్తోత్తరస్స్యాందిశిచాసనస్థో యతాసురాగూర్యకరోతిచాఖిలం ॥౧౮౯॥

హోమరహితములు, హోమసహితములు, అగుసమస్త స్మార్తకర్మలయందు తన దక్షిణభాగంబున పత్నినికూర్చుండజేసి తానుత్తరమున వాసీనుడై ప్రాణాయామప్రభృతి సమస్తముచేయవలెను.

కామ్యవ్రతోద్యాపనకర్మసుస్యాత్కర్తోపవిష్టోదిశిదక్షిణస్యాం
సర్వేషుపర్వస్వపిచాగురాంతః కుర్యాన్నచోర్ధ్వాంనియమోథకించ

కామ్యవ్రతోద్యాపనములయందు, సమస్త పర్వములయందు, కర్త దక్షిణ భాగంబున కూర్చుండి సంకల్పముగాఅట్లు జేసి తనవడికేడ్వైన పత్నిని ఉంచుకొనవలెను.

హిరణ్యకేశివ్యతిరిక్తశాఖానాంప్రధానహోమాదిషు [illegible] నిత్యం
శాఖావిభేదాత్తునసంశయోత్రతత్తేద్వధూర్దక్షిణతోవరస్య ॥౧౯౦॥

హిరణ్యకేశులుగాక మిగిలిన సమస్తశాఖలవారు ప్రధాన హోమాది అఖిలకర్మలను దక్షిణవధువుగానుంచి చేయవలెను.

ఇత్యుక్తమార్గైస్సర్వైర్బహుభిస్సర్వవృద్ధైః సూత్రార్థతాత్పర్యవివేకవద్భిః
సంకల్పమారభ్యసమాపనాంతం కర్త్రా సమేవం సకలం క్రియాసు ।౯౭।

సూత్రార్థ తాత్పర్య వివేకము కలిగినట్టియు, వృద్ధులైనట్టియు, అనేకుమంది పెద్దలచే నీప్రకారముగా చెప్పబడినందున సంకల్ప ప్రభృతి సమాప్తి పర్యంతము పత్ని ఉత్తరమున నాసీనయై కర్త సమస్త కర్మలు చేయవలెను.

ప్రధాన హోమము

సుఖోపవిష్టస్స్వపరేణ పావకం స్వదక్షిణాసీనవధూముపస్పృశన్ వ
రోయతాసుస్స్వనయానవోఢయా వధ్వా సహోత్రైవివాహహోమకం
కరిష్యఇత్యూర్జ్యతతోఽగ్నిమిద్ధ్వాత్యాద్యాజ్యభాగాంత ఇహాదిమర్గ్ఖ్యాం
నుసంస్పృశన్నేవ హృదయంచవధ్వా సిష్టస్వాస్తామభిమంత్రయేత్ ।౯౮।

వరుడు అగ్నికి పశ్చిమ భాగంబున సుఖాసీనుడై తనకు దక్షిణ భాగంబున నాసీనయగు వధువును స్పృశించుచు ప్రాణాయామము జేసి "అనయావోఢయా వధ్వా సహ వివాహ ప్రధాన హోమం కరిష్యే" యని సంకల్పము జేసి అగ్నింధనాద్యాజ్యభాగాంతము నందుచేసి "సోమః ప్రథమో వివిదే, సోమోఽదద్గంధర్వాయ" యను ఋగ్ద్వయముచే నాసీనురాలగు వధువు హృదయమును స్పృశించుచూ వధువునభిమంత్రించవలెను.

పాణిగ్రహణము

మంత్రైః కన్యాదక్షిణోత్తానపాణిం సాంగుష్ఠం స్వకపాణినా దక్షిణేన
గృహ్ణీయాత్ త్రీన్ పుంస్పృహః పుత్రకామో హ్యంగుష్ఠమేవ కేవలం చాంగుళీః స్త్రీప్రజార్థీ ।౯౯।

స్త్రీ పురుష సంతానకాముడగు వరుడు తన స్వహస్తముచే (బోర్లించబడిన) దక్షిణ హస్తముచే "గృహ్ణామి తే సుప్రజాస్త్వాయ" ఇత్యాది నాలుగు మంత్రములచే నుచ్చరించి మంత్రాంతమునందు, సాంగుష్ఠము, బోర్లించబడినదియు, అగు వధూదక్షిణహస్తము గ్రహించవలెను. కేవల పుత్రకాముడగు వరుడు బొటనవ్రేలిని మాత్రమే గ్రహించవలెను. కేవల స్త్రీ సంతానము కోరునతడు అంగుష్ఠముగాక మిగిలిన వ్రేళ్లను పట్టుకొనవలెను.

సప్తపది

అథోత్తరేణాగ్నిమిమాం వధూం తు ప్రాచీం దిశం వాప్యథవాప్యుదీచీం

ప్రక్రామయత్యగ్నేరుదక్షిణేన పదావదస్యైమిషేణ సప్త।
మంత్రక్రమేణైవ హి సప్తమే పదే జపేన్సఖేత్యాద్యనసూనృతాంతతః
కేచిద్వ్రీహీన్ సప్తపదక్రమార్థం కుర్వన్తి రాశీనపి తండులానాం త్యజన్ ।
సువర్ణపూగీఫలపుష్పవస్త్రైరలంకృతానామిహ నామ్యరోహేత్

అనంతరము అగ్నికి ఉత్తరభాగమున ప్రాక్సంస్థగాగాని ఉదక్సంస్థగాగాని వధూదక్షిణపాదముచే "ఏకమిషే" ఇత్యాదిమంత్ర ప్రత్యేకముగా చెప్పుచూ సప్తపాదములను త్రొక్కించి సప్తమపాదమునందు "సఖేత్యాది" మంత్రమును జపించవలెను సప్తపదక్రమార్థము తండులాదిముగా రాసులను కొందరు చేయుచున్నారు. అటులే మూలందు సువర్ణపూగీఫల, పుష్ప, వస్త్రాదులచే అలంకరింపబడిన అక్షతలాది రాసులయందు పూర్వోక్తక్రమముగా మంత్రము జపించుచూ సప్తపదములను త్రొక్కించవలెను.

ప్రదక్షిణం కేవలమగ్నిమాచరేద్వధూవరౌ తావుపవిశ్య పూర్వవత్
హోమాత్ప్రధానాహుతిభిః షడశంతతో హ్యశ్మస్థాపనం స్థాప్యోపవిశ్య పూ
ర్వవత్

అనంతరము వధూవరులు కేవలము అగ్నికి మాత్రమే ప్రదక్షిణము జేసి, పూర్వమందు వలెనే దక్షిణ వైపుగా కూర్చుండి "సోమాయజని విదేస్వాహా" ఇత్యాది పదునారు మంత్రములచే హోమము జేసినపిమ్మట అశ్మస్థాపనము జేసి దక్షిణపువైపుగా కూర్చుండవలెను.

లాజహోమము

వరోపవిశ్య స్త్రీహ్యపి కన్యాంజలౌ లాజాన్ద్విరోప్యవతతోభిఘారణం
కృత్వావశ్యచాంజలి వామపార్శ్వతో జుహోతి సహవా జామదగ్ని
జోవరః లాజాంస్త్రిరేవావపత్యధావరేజుహోతి లాజానిహ దేవతీర్థతః

దక్షిణవైపుగా గూర్చుండి వరుడు కన్యాంజలి యందు ఉపస్తరణజేసి, లాజలను రెండు సార్లుంచి, అభిఘారింపగా కన్యక అంజలివామపార్శ్వముచే నొక్క పర్యాయము హోమము జేయవలెను. పంచార్షేయ ప్రవరగల జమదగ్ని శ్రీవత్స గోత్రజులు లాజలను మూడు పర్యాయములుంచవలెను. లాజహోమము, దేవతీర్థముతో (అనగా అంగుళ్యగ్రములనుండి చేయవలెనని కొందరు చెప్పుచున్నారు.

ఇత్యుక్తం తంత్రోపదేశాతిదేశాభావాదేవస్యాపి హోమాసతిష్ఠన్

శ్రోత్రాలాభేనావధ్యస్త్రికే చిత్రాన్ హుస్త్వబ్భ్యాభ్యాంతరాచాదపః

గ్రంథమునను ఉపశోభాతి దేశములు [illegible], [illegible], [illegible] చే యరాదను. [illegible] [illegible] చెప్పు చున్నారు. ఇది శాఖాంతర విషయముగాని అస్మదీయ సంప్రదాయము గాదు.

[illegible] ఇత్యాచార్యాః [illegible] తన్నేష్టం [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] కార్యమిత్యుక్తమేవ॥

[illegible] "పిశే" యను శబ్దము [illegible] [illegible] వినయమైన [illegible] [illegible] శాఖాంతర విషయమని [illegible] [illegible]. [illegible] "[illegible]" యను శబ్దము [illegible] [illegible] అని [illegible]. [illegible] [illegible] [illegible]

[illegible] దీపమోక్షము

[illegible] [illegible] * [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] కన్యకను [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] దంపతీ

[illegible] [illegible] [illegible] ముఖం నయయుర్ద్విజాః

సేవకులు [illegible] ముందు తీసుకొని వెళ్లుచుండగా [illegible] [illegible] మొదలగు వాహనములయందు [illegible] [illegible] [illegible] ముఖముగ దీసికొని వెళ్లవలెను.

విచ్ఛిన్నాగ్నిపునస్సంధానము

వివాహవహ్నేః పరిరక్షణీయః ప్రధానహోమాద్యథయావదాయుః

భ్రమాత్ప్రమాదాద్యదివాపినాయం ప్రాతశ్చ ఔపాసనకాలపర్వ॥౨౦॥

శాంతిం గతే సత్యనలప్రతిష్ఠాం కృత్వా [illegible] ఔపాసనమేవ హుత్వా

ఆహోమకాలాదుపవాసయుక్తః పత్న్యాశ్చ [illegible] [illegible]

పరిధానహోమ ప్రభృతి యావజ్జీవము ఔపాసనాగ్ని విచ్ఛిన్నము కాకుండా

* [illegible] ఇతి పాఠాంతరం.

రక్షింపవలెను. (భ్రమవలనగాని ప్రమాదము వలనగాని సాయంప్రాతః కాలౌపాసనము లయందు విచ్ఛిన్నమైనయెడల విచ్ఛిన్నౌపాసనాగ్ని పునస్సంధానముజేసి హోమకాలము పర్యంతముదంపతులిద్దరు ఉపవసించి యుండవలెను.

యజమానే ప్రవసతి సత్యగ్ని స్థాపనాదికం
కారయిత్వా తదారభ్య పత్నీ తూపవసేదితి॥ ౨౦౭

అది మొదలుకొని భర్తప్రవాసము వెళ్లినప్పుడు అగ్ని విచ్ఛిన్నమైనచో విచ్ఛిన్నాగ్ని స్థాపనస్సంధానము జేయించి తదారభ్యభర్త వచ్చువరకు పత్ని ఉపవసించియుండవలెను.

రోగోపవాసాతురసంకటాదిషు త్వయాశ్చేతు వ్యాహృతిభిస్స్రువాహుతిః
హుత్వాన్నమద్యాద్యదిసాయమహ్నా వాథో విశ్య మానాగ్నిరపి ప్రమాదతః॥ ౨౦౮॥ భ్రమాచ్చతూరాత్రమహూయమానోగ్నిర్లౌకికస్స్యాత్ప్రతిపద్య తేధ సప్తరాత్రాజ్జుహుయాదిహైతే వనస్పతించ ప్రతిహోమమేకే॥ ౨౦౯॥ ఆద్వాదశాహాదితి కేచిదాహుః పునశ్చసంధిస్తదతిక్రమేతు అతిక్రమే ద్వాదశవాసరే పునస్సంధానముక్తం స్మృతికృద్భిరుత్తమైః॥ ౨౧౦॥

సాయంప్రాతః కాలముల యందు రోగము, ఉపవాసము, ఆపద మొదలగునవి తటస్థించినయెడల ఔపాసనము చేయలేకపోయినచో "అయాశ్చ" యను మంత్రముచేతను వ్యాహృతులచేతను స్రువాహుతినిజేసి భుజించవలెను. మరియు ప్రమాదమువలనగాని భ్రమవలనగాని అగ్ని విచ్ఛిన్నము గాకపోయినను నాలుగురాత్రములు ఔపాసనము జేయనిచో ఆఅగ్నిలౌకికమగును. సప్తరాత్రముల వఱకు ఔపాసనము జేయనిచో లౌకికమగునని యు, తద్దోష పరిహారార్థమై వనస్పతి హోమము జేయవలయునని యుకొందఱు చెప్పుచున్నారు. ద్వాదశరాత్రముల ఔపాసనము చేయనిచో లౌకికమగునని కొందఱు చెప్పుచున్నారు. ద్వాదశరాత్రాతిక్రమమైన యెడల పునస్సంధానము జేయవలయునని స్మృతికర్తలు చెప్పుచున్నారు.

అథోత్తరం సూత్రముహోత్తరారధస్యోత్తంభనీత్యాపదన ప్రవేశాత్
ప్రయాణకార్యం యదృదాదిహోమాత్మకం ధర్మ్యంవిహాయైవ మనీషిణోఖిలాః
ప్రధానహోమే సతితత్సమాప్తౌ గృహప్రవేశార్థమిహప్రయాణం
ఉక్తం విసృజ్యాథునికాశ్చతత్ర కుర్వంతితత్కర్తురనుజ్ఞయైవ॥ ౨౧౧

ఇకను "ఉత్తరాగథస్యోత్తంభనీ" ఆప-గృ-౫-౨౧-ఇత్యాదివచనేవాళీమధితిష్ఠతి,, ఆప-గృ-౬-౯-ఇత్యంత సూత్రోక్తకార్యముల వధూప్రవేశనకార్యము, యాన్ప్రదాది హోమమును, విడిచి ప్రధాన హోమానంతరము ఆధునిక కులజు విద్వాంసులు అందఱు కన్యాదాత యనుజ్ఞచే కన్యాగృహము నందే వివాహప్రవేశ హోమమును జేయు చున్నారు.

ఉద్వాహాగారప్రవేశాఖ్యహోమో న్యాయతో గృహే స్వేయోహ్యకర్తవ్యపవ
అస్మిన్నార్మసంత్వేవదీక్షా ప్రారంభ మూలకో వ్యస్తార్యధతీద్యనా దా||

దాతచేతను జ్ఞాతులచేతను వరుడు పగటియందు వివాహప్రవేశ హోమమును జేయ వచ్చును. వివాహప్రవేశహోమమునందు వధూవరులకు దీక్షాప్రారంభమై అరుంధతీదర్శనము వఱకు ఉండును. అంతపర్యంతము వధూవరులు బ్రహ్మచారులై యుండవలెను.

ఆగ్నేయస్థాలీపాకము

దృష్ట్వైనతాం గ్నేయంపూర్ణస్యాత్ త్రిస్థాలీపాకంకారయేత్సావరేణ|
అస్యాం నోగ్నిస్స్విష్టకృచ్చాగ్నేయమస్యోత్తదేవతే పార్వణీ ||౨౧౪

అరుంధతీ దర్శనానంతరము ఆగ్నేయ స్థాలీపాకాధికారిణి యగు వధువు వరునిచే నాగ్నేయస్థాలీపాకమును చేయించవలెను. అగ్నియు, స్విష్టకృత్తును, ఆగ్నేయస్థాలీపాకమునందు దేవతలని దెలియవలెను. ప్రతిపర్వస్థాలీపాకమునందు హవిస్సిద్ధ దేవతలుగా దెలియవలెను.

జుహ్వాముపస్తీర్య వరోప్యమధ్యాత్పూర్వార్ధతోంగుష్ఠపర్వసమానం
హవిస్త్రిరభ్యుక్ష్యచమవద్యతిస్మాభిఘార్యహావ్యం త్వభిఘార్యహావ్యం| ౨౧౫
తతోగ్నిమధ్యే జుహుయాత్తదగ్నయే హ్యథాంన సంయోగ ఇతీహ
మధ్యమః| మధ్యాచ్చపూర్వార్ధత ఏవ పశ్చిమాత్ మాదావద్యేజ్జ
మదగ్నిజోవరః ||౨౧౬| పూర్వావదానాద్వసలు చోత్తరార్ధతస్సకృద్ధి
శిష్టకృత్తే కపర్దినః| జుహోతి వత్సాదయ ఉత్తరార్ధత స్తత్పూర్వ
భాగాజ్జుహుయుః పృథక్పృథక్ ||౨౧౭|

స్రుక్కునందు అభిఘరించి చరుపూర్వార్ధమునుండియు, చరుమధ్యమునుండియు అంగుష్ఠపర్వ (బొటనవ్రేలికణుపు)మాత్రంబగు హవిస్సును రెండుమారులు (అష్టముగా) అవదానము జేసి స్రుక్కునందు, హవిశ్శేషమునందు అభిఘరించి అగ్నియొక్క సంయోగప్రదేశమునందు "అగ్నయేస్వాహా" యను హోమము జేయవలెను. జమదగ్నిగోత్రజుడగువరు

ను చరుపూర్వార్ధమునుండియు, చరుమధ్యమునుండియు, చరుపశ్చిమార్ధమునుండియు, హవిస్సు నవదానము చేసి, హోమము చేయవలెను. ప్రధానయాగము కంటే అధికముగా నుత్తరార్ధమువలన హవిస్సు అవదానము చేసి ఈశాన్యదిశయందు "అగ్నయే స్విష్టకృతే స్వాహా" అని స్విష్టకృద్ధోమము చేయవలెను. శ్రీపాంచరాత్రాగములు చరూత్తరార్ధము నుండియు, చరుపూర్వార్ధమునుండియు, హవిస్సు గ్రహించి స్విష్టకృద్ధోమము చేయవలెను.

చరుష్వశేషేష్వప్యేవ మేషోఽవదానధర్మో హి స్వసూత్రతాత్।
ప్రధానతస్స్విష్టకృతోఽప్రయత్నాత్సాంగోపాంగసంగ్రహం జుహుయాద్విధిజ్ఞః॥

సమస్తచరు ప్రధాన కర్మలయందిట్లు అవదానధర్మము స్వసూత్రమునందు చెప్పబడినది. ప్రధానహోమములకు, స్విష్టకృద్ధోమమునకు, సంసర్గానుకూలపటుల అప్రయత్నముగా విధిజ్ఞుడగువాడు హోమము చేయవలెను.

బహిస్సంజనము

సలేపయోః ప్రస్తరవత్సమాక్షిం తద్బహిః రజ్జ్వాం ప్రహృత్య ధాగ్నౌ
ఇత్యస్య సూత్రస్య తు చాముమర్థం సతేః దర్వ్యా ప్రక్షిపన్తి ॥౧౧౯॥ స
లేపయోస్స్రుక్స్రువయోః క్రియాసు పాత్రాఖిలాసాదినబర్హిషోఽగ్రం
సదక్షిణేనైవ కరేణ ధృత్వా హ్వామే సహ స్రేన చ మధ్యభాగం॥౧౨౦
దర్వ్యాగ్రమన్యత్ర న ధేతి సావ్య మధ్యం ప్రయుక్తం హవిషాన్విశ్వః।
మూలాంజనే దక్షిణహస్తమూర్ధ్వాంగుష్ఠం యథాస్యాత్తు తథైవ కు
ర్యాత్॥౧౨౧।

కేచిత్తు దర్వ్యాం చ తథాజ్యధాన్యాం సమంజనం బహిష ఆచరంతి।
కార్యం తయోరేకమిహ త్రిరజ్యాం ప్రాగ్వాహాదాయతతః కరాభ్యాం
దర్వ్యాం ప్రతిష్ఠాప్య తదిష్టదేవతాముద్దిశ్య చాగ్రం ప్రహరేత్ త్రివారం।
ఉద్ధృత్య దర్భం ప్రహరేత్ప్రదక్షిణోర్ధ్వం ప్రతిరాదిశ్య నిమంత్ర్య వహ్నౌ
భూమింపురోనామికయా హుత్వాపస్పృశ్య హుత్వా చాగ్నౌ పరిధిం
చ మధ్యమం। మూలమోత్యా తత్ప్రాక్ప్రహారం సఖోత్తరార్ధస్యాగ్రమం
గాంగణేషు తేష్వపి॥౧౨౨। ఉపోహతే తత్స్వధీష్మం త్ర్యజుహోత్వా స్రు
వంపూర్ణపాత్రంనిధాయ। జుహోతిప్రస్రావపదేనవిశ్వాన్ దేవాంశ్చ న
స్వాదిముఖాన్ సనాత్॥౧౨౩। హుత్వాహవ్యనాజ్యా ముఖావెసష్ఠోత్త

రంచసిద్ధం పరిషేచనం స్యాత్, పక్వాచ్ఛ హోమా మేష్వథ శేషుబహి-
స్స్పుంజనం కార్య మితీరయాంతి॥ ౩౨॥

“లేపయోః ప్రస్తరత్సాస్తిం బహిరుదక్షైర్గౌర్ఘ్నో ప్రస్తరాగి” అప.గృ-౭-౧౩- అనుసూత్రమున అర్థము చెప్పబడుచున్నది. హవిశ్శేషము తపుగా దర్వితో పరిధులనుండి చిహ్నాత్రాపాదివర్భాగ్రములను స్రుగాస్తముతోను, మూలము హస్తముతోను దర్భమధ్యభాగమును పట్టుకొని, ప్రమక్కుగా దర్భాగ్రముతోను స్రువమును మధ్యమూలములతోను తుడవవలెను. ఇట్లు మూడు పర్యాయములు గాని, రెండు పర్యాయములు గాని, చేయవలెను. దర్భమూలాంజనము వరుడు ఉత్తరాహస్తము ఊర్ధ్వాంగుష్ఠముగా నుండునట్లు చేయవలెను. కొందరు ఉత్తరమునకుంగను, ఆగ్నేయాదులకు, బహిస్స్వమంజనము చేయుచున్నారు. ఈ రెండు పక్షములలో ఒకపక్షమును అవలంబించవలెను. ఇట్లు మూడు పర్యాయములు బహిస్స్వమంజనము చేసి ఆ బహిస్సులందలి యొకస్కంధము కుడి హస్తములతో పరిగ్రహించి, దర్వియందుంచి, ఇష్టదేవతలను ధ్యానించి, దర్భాగ్రమును మూడు పర్యాయములు అగ్నియందు వేయవలెను. తర్వాత దర్భను కూడ అగ్నియందు వేసి, గర్భగతో మూడు సార్లు నిర్దేశించి, అగ్నినిమంత్రము చేసి, అనామికాగ్నిచే పురోహితుని స్పృశించి, మధ్యమ పరిధిని అగ్నియందు ప్రేల్చి, దక్షిణోత్తరపరిధులను ఒక్కసారిగా అగ్నియందు వేయుచూ, ఉత్తరపరిధిని అంగారములయందు గ్రుచ్చి, పరిధుల నిం[illegible]గ్రహించి, స్రుక్కునందు ఘృతపూర్ణంబగు స్రువము నుంచి [illegible]రుద్రాది విశ్వేదేవానుద్దేశించి సంస్రావహోమమును చేయవలెను. అనంతరము అనాజ్ఞాతాది ప్రాయశ్చిత్త హోమములు చేసి, ఉత్తరపరిషేచనము చేయవలెను. సమస్తచరు హోమములయందును బహిస్స్వమంజనము ఈ ప్రకారముగా చేయవలెనని చెప్పుచున్నారు.

ఔపాసనము.

స్థాలీపాకానంతరే పూర్వయామే కర్తవ్యశ్చౌపాసనాఖ్యశ్చ హోమః।
సాయంప్రాతర్దేవతే పచ్చేతే అగ్నిశ్చాగ్నిస్స్విష్టకృచ్చైవ నిత్యం॥ ౩౩
ఉక్త స్థాలీపాకవద్రే [illegible] స్థాలీపాకేవాపతే దేవతేద్వే।
స్యాత్తాసేకీ పూర్వాహుతిః ప్రాతరకే సూత్రాచార్యస్యైష పక్షోనజాతు
ఔపాసనాదావథ లేషు హోమేష్వాద్యంత యోస్స్యాత్పరిషేచనం హి,
అత్ర క్షితి ద్రేచ తండులైర్వాత్వా ఆహుతీద్వే జుహుయాత్పృథక్పృథక్॥
మధ్యేనలస్యాగ్నయ ఏవ శంభుది శ్యేవాగ్నయే స్విష్టకృతే ద్వికాలయోః।
అగ్నేత్వమిత్యగ్నిమిహోపతిష్ఠతే జపంత్యనాజ్ఞాతమితి ప్రయంబుధాః।

స్మృత్యుక్తమృఙ్మంత్రితభస్మధారణంకర్తవ్యమిత్యుక్తమిదంమనీషిభిః।
ప్రాతస్తుసర్వంహిసమానముచ్యతేనేష్టాత్రసౌర్యేత్రథమాహుతిః క్వచిత్

స్థాలీపాకానంతరము రాత్రి ప్రథమ యామమునందు ఔపాసనము ప్రారంభింపవలెను. సాయంప్రాతరౌపాసనములయందు అగ్నియు, అగ్నిస్స్విష్టకృత్తును దేవతలు "స్థాలీపాకవద్దైవతం" ఆప-గృ ౭-౨౦। అనుటవలన స్థాలీపాక దేవతలు ఆయుద్దేశ్యములు "సౌర్యపూర్వాహుతిః ప్రాతరిత్యేక" ఆప-గృ-౭-౨౧। అనుసూత్రానుసారము ప్రాతరౌపాసనమందు "సూర్యాయస్వాహా" యనికొందరు చెప్పుచున్నారు. అదిఆపస్తంబసమ్మతముకాదు. ఔపాసనాదికము స్థపనాద్యములయందు అద్యంతములయందు పరిషేచనము చేయవలెను. అగ్నిమధ్యమందు "అగ్నయేస్వాహా" యనియు, ఈశాన్యదిక్కునందు "అగ్నయేస్విష్టకృతేస్వాహా" అనియు, సాయంప్రాతః కాలములయందు తండులములతోగాని, యవలతోగాని, ఋషితీర్థముతో ఆహుతిద్వయము చేయవలెను. అనంతరము "అగ్నేత్వంనోఅంతమః" యనుమంత్రములతోఅగ్న్యుపస్థానము చేసి, అనాజ్ఞాతత్రయమంత్ర జపమును చేయవలెను. అంగారము స్మృతులయందు చెప్పబడినదియు ఋక్కులచే మంత్రితమైనదియు, అగుభస్మధారణమువలయునని విద్వాంసులు చెప్పుచున్నారు. సాయంప్రాతరౌపాసనములకు భేదములేదు. ప్రాతః కాలంబున సౌర్యాహుతి ఆపస్తంబ సమ్మతముగాదు.

ఔపాసనకాలము

ప్రాతః ప్రాతర్హోమకాలస్తుముఖ్యఃకాలోగౌణస్సంగవాంతోథసాయం॥
ముఖ్యఃకాలోద్వాముహూర్తౌతతదూర్ధ్వంగౌణః కాలః ప్రాహురే
వంమునీంద్రాః। ౨౩౨ ప్రదోషాంతోహోమకాలస్సంగవాంతః
ప్రాతరితి।అశ్వలాయనఆచార్యోభగవానుక్తవాన్కిల॥౨౩౩।

ప్రాతరౌపాసనమునకు ప్రాతఃకాలము(పంచధా భాగించబడిన దివసముయొక్క ప్రథమభాగము) ముఖ్యకాలము సంగవకాలము గౌణ పక్షము. సాయమౌపాసనమునకు సూర్యాస్తమయానంతరము రెండు ముహూర్తములు ముఖ్యములు అటు తర్వాత గౌణము అని మునీంద్రులుచెప్పుచున్నారు. సాయమౌపాసనమునకు ప్రదోషాంతము వరకు సమయమనియు, ప్రాతరౌపాసనమునకు సంగవాంతము వరకు కాలమనియు, ఆశ్వలాయనాచార్యుడు చెప్పియున్నాడు.

హోమావశిష్టంచరుమాజ్యసంప్లుతంతం బ్రాహ్మణం దక్షిణాదిశ్యవ
స్థితం।సంభోజయిత్వావృషభంవధూముపాధ్యాయమాయతస్యాపచితా

యాధీమతే॥౨౩౪॥

పితుః కులాదాహృతమత్ర దద్యాత్తద్దక్షిణార్థం భవతి క్రియాంగం।స్యా
ద్యత్రయత్రావచితాఖ్యశబ్దస్సత్రాప్యుపాధ్యాయ ఇతీరితోర్థాత్ ॥౨౩౫॥

హోమావశిష్టచరువును ఘృతప్లుతముజేసి దక్షిణదిక్కునందున్న బ్రాహ్మణుని భుజింపజేయవలెను. పితృగృహమునుండి తీసుకురాబడిన వృషభమును క్రియాంగముగు దక్షిణగా వరావచితుడగు ఉపాధ్యాయునికివ్వవలెను. ఎచ్చట వరావచిత శబ్దము చెప్పబడెనో ఆశబ్దమునకు ఉపాధ్యాయుడని అర్థము.

స్థాలీపాకప్రకరణమిహోక్తం౦తికాం౦తావద్యైనా మాగ్నేయేన ప్రభృతి
కథితంకార్యమాగ్నేయసంజ్ఞం। స్థాలీపాకాభిధమ్వృషభదానాంతిమ
త్రైవసాయం ప్రాతశ్చోపాసనవిధిమపి ప్రోక్తవానాత్మసూత్రే॥౨౩౬॥

"అగ్నైనామాగ్నేయేన స్థాలీపాకేనయాజయతి" ఆప-గృ-౭-౧॥ అనునది మొదలుకొనుసమాప్తివఱకు స్థాలీపాకప్రకరణమును వ్యాఖ్యానించ బడుచున్నది. వృషభ దక్షిణంబగు ఆగ్నేయ స్థాలీపాకమును, సాయం ప్రాతఃకాలముల యందౌపాసనమును, అగ్నిరక్షణ ధర్మమును చేయవలయునని ఈప్రకరణమునందే ఆపస్తంబ మహర్షి చెప్పియున్నారు.

తత్రైవంహ్యూర్ధ్వమాదిమనుస్మృత్యాదక్షిణేత్యేక ఇ
త్యంతంపార్వణపూర్వకాలవిహితాన్వారంభణీయేనహి।
* సాకంసాంగతయోపపాదితమిమంతద్దర్శపూర్ణాఖ్యమా
స్థాలీపాకవిధింప్రతిప్రతిపదంకర్తవ్యమాజీవితం ॥౨౩౭॥

ఆ స్థాలీపాకప్రకరణము నందే "ఏవమత ఊర్ధ్వమ్ దక్షిణావర్జము పార్వణాభ్యాంపర్వను కార్యః" ఆప-గృ-౭-౧౨॥ ఇత్యాది "పూర్ణపాత్రస్తు దక్షిణేత్యేకే" ఆప-గృ-౭-౧౮, ఇత్యంత గ్రంథముచే ప్రతిపత్స్థాలీపాక పూర్వకాల కర్తవ్యాన్వారంభణీయ స్థాలీపాక సహితముగాను సాంగముగాను ప్రతిపాదించబడినదియు, దర్శపూర్ణమాసనామముగలదియు, అగు ప్రతిపత్స్థాలీపాకమును ప్రతి ప్రతిపత్తు(పాడ్యమి)నందును యావజ్జీవము చేయవలెను.

ప్రతిపత్స్థాలీపాకారంభకాలము

అతఊర్ధ్వమిహాగ్నేయస్థాలీపాకాత్పరంహ్యాతః।
ఊర్ధ్వమన్వారంభణీయచరోరూర్ధ్వమితీరితం ॥౨౩౮॥

* సార్ధమితి పాఠాంతరం.

“అథోర్ధ్వం॥ ఆశ-గృ-౭-౧౭॥ ఇత్యాది సూత్రము నందు చెప్పబడిన “అతః” అను పదమునకు ఆగ్నేయస్థాలీపాకానంతరము అని గాను “ఊర్ధ్వం” అను పదమునకు అన్వారంభణీయస్థాలీపాకోర్ధ్వమని గాను అర్థము చెప్పబడినది.

శ్రౌతస్యానస్త్యాధ్యానైవ సూత్రస్యబుద్ధ్యాన్యాచార్యైస్త్రైవ సూత్రతః ఊర్ధ్వం
ఇత్యేతస్యైవసూత్రస్యాన్వాహార్యస్థాలీపాకానంతరం వ్యాఖ్యాం॥౨౩౯॥
స్థాలీపాకాదింధనాన్యాధికారోర్ధ్వకేనం తత్పాకమాస్యాచకుర్వ్యాత్

శ్రౌతవ్యాఖ్యానము నందు సూత్రబుద్ధిగల ఆచార్యునిచే చెప్పబడిన “అథ ఊర్ధ్వం” అను సూత్రమునందలి ఆగ్నేయస్థాలీపాకానంతరము ప్రతిపత్స్థాలీపాకాన్వారంభణీయకార్యసిద్ధికై అనుపద్మమునందు చెప్పబడిన అన్వారంభణీయస్థాలీపాకమునుచేయవలెను

అన్వారంభణీయశ్రుతేః స * స్యాదూర్ధ్వం ఊర్ధ్వమేవా
ఊర్ధ్వం॥ దక్షిణావ్యపాస్య దక్షిణా వపా మత్రైవ తస్యైవ నోవృషోనైతద స్థి
స్థాలీపాకో యశ్చైవ ఆహితస్యనవాగ్నేయశ్చావికారోత్రనిత్యః ॥౨౪౦॥

ఈ అన్వారంభణీయస్థాలీపాకానంతరమందు ప్రతిపత్తునందు ప్రత్యేక దక్షిణా రహితముగా ప్రతిపత్స్థాలీపాకము చేయవలెను. ఆగ్నేయస్థాలీపాకమునకును ప్రతిపత్స్థాలీపాకమునకును భేదము లేదు.

ప్రతిపత్స్థాలీపాకవ్రతము

ఉపోషితాభ్యామపరేకభుక్తవద్భ్యామమాంసాశితాశనాభ్యాం
కలేవాప్యపవేతిపరేహ్నియాగస్సంకల్పితాభ్యామిహ దంపతీభ్యాం॥
అక్షారాలవణం హ్యమాంసపిశితం దధ్యాజ్యమిశ్రం దివా
దర్శే కార్యమిహైకభోజనమితి స్యాత్పూర్ణమాసేపి చ॥
ఏతచ్చాగ్నిమతాం విధీయత ఉతాత్రోపోషితాభ్యామితి
స్మృత్యాపోమ్యృతాశ్చ జీవతిత యోస్త్వైక్యంస్యాః స్థాప్యతే॥ ౨౪౩

ఉపవసించినట్టియు, పగలు ఏకభుక్తము జేసినట్టియు, మాంసమాంసముల తిననట్టియు, ప్రతిపత్తునందు స్థాలీపాకము జేయ సంకల్పించుకొన్నట్టియు దంపతులు, క్షారలవణరహితమును, మాంసమాంసరహితమును, దధిఘృతసహితమగు భోజనమును దర్శమునందు పూర్ణిమయందును, పగటిపూట చేయవలెను. ఇట్టి భోజనవిధి నిత్యాగ్నిహోత్రులకు విధించబడుచున్నది. మరియు “ఉపోషితాభ్యాం” యను స్మృతిచే స్పష్టమ

* ఊర్ధ్వం చాస్యాదూర్ధ్వమేవాత ఊర్ధ్వం॥ ఇతి పాఠాంతరం

తెలియక తినవలెను. స్పష్టముగా వ్యవస్థ చెప్పబడుచున్నది.

సత్యాగ్నిస్తా ప్రభోః వాగ్వైశ్యస్థాలీపాక శ్రాద్ధయోః కస్మిన్నోక్ష్య
సత్యశ్చాభావాపి స్యాత్ ఋత్విక్ త్వాం ఋత్విక్ స్తః కస్మిన్ వేదదక్ష్య॥

వాగ్వైశ్యస్థాలీపాకము, దర్శశ్రాద్ధము, నిత్యముగా వండిన, ఆవశ్య [illegible] లగు టవంటను, ఋత్విజుడు తినవలెను [illegible] అశ్యముగా తినవలెను.

ప్రత్యబ్దామావాస్య మహాశ్రాద్ధే ఋత్విక్ స్యాత్ నా ప్రాశనావశ్యకత్వాత్।
నాశ్న గాచ్ఛేత్ స్త్రీ ప్రత్యభావః పిత్రాణాం తస్మాచ్ఛ్రాద్ధే మాంసభక్ష్యా
దిచాద్యాత్॥ ౨౪౫॥

ప్రత్యాబ్దిక దర్శశ్రాద్ధములయందు శ్రాద్ధశేషాన్నభోజనము వశ్యమగుటవలన, శాస్త్రోక్తముగ భుజింపవలెను. పితృదేవతాప్రీతి గలుగును. ప్రత్యాబ్దిక దర్శశ్రాద్ధ ములయందు మాంసభక్ష్య (గారె) దికములు అవశ్యముగా భుజింపవలెను.

స్వాధ్యాయే దుష్ఫలం చైవ భుక్త్వా పునః స్మృతిష్వపి ప్రసిద్ధః।
తౌరాదికే నైవ నిషిద్ధమేకభుక్త వ్రతం చైవ వసభుక్త్వా ధానాత్॥ ౨౪౬॥

శాస్త్రోక్తమైన శ్రాద్ధకర్మ ఏ భుక్తము జేయవలయునను స్మృతి శాస్త్ర పురాణములయందు ప్రసిద్ధము. జీవనోపాయమునకు ఒకవ భక్తమను విధివలన తౌరాదికము నిషిద్ధమైనది.

పాణిగ్రహణాత్ప్రభృతి మేధకో గృహే నిత్యం కాలద్వయాద్భోజనమాహావగ్నౌ॥
కాలాంతరే భోజనమేవ తృప్తిశ్చాన్నస్య జీవన్నిత్యం ప్రతిపదే॥ ౨౪౭॥

"పాణిగ్రహణాదధి గృహమేధినో వ్రతం కాలయోర్భోజనం। అతృప్తిశ్చాన్నస్య పర్వసు గోభగవానుపవాసః- ఔపవస్తమే. కాలాంతరే భోజనం తృప్తిశ్చాన్నస్య॥ ఆప-ధ-౧-౬॥ (పాణిగ్రహణాదూర్ధ్వము గృహమేధి వ్రతమును జేయవలెను. సాయం ప్రాతఃకాలములయందు భుజింపవలెను. తృప్తి అగునట్లు భుజింపకూడదు. పర్వముల యందు దంపతులుపవాసముజేయవలెను. ఉపవాసము అనగా పగటిపూట భుజించుట పర్వములయందుపవాస విధానమువలన తృప్తిగా భుజింపవలెను) ఇత్యాది ధర్మములు తెల్పినవియును చెప్పబడినవి.

ప్రత్యబ్దామావాస్యా శ్రాద్ధకర్మ కర్తవ్యత్వాభావమస్తీహాయస్య।
విప్రస్యైవోపోషితాభ్యామితిహ సూత్రస్యార్థోనిశ్చితోదా హృత
స్స్యాత్॥ ౨౪౮॥

ప్రస్తావేస్మిన్నతదుక్తం భవత్యాచారాపేక్షయాస్య తస్యాధికారః॥

ఎవ్వనికి ప్రత్యాబ్దిక దర్శశ్రాద్ధములను జేయవలసిన యావశ్యకత లేదో అట్టి ప్రవక్తే "ఉపోషితాభ్యాం" ఆప. గృ-౭-౧౭॥ అను సూత్రార్థము నిశ్చయముగ నుదాహరింపబడినది. పూర్వోక్త ప్రస్తావనయందు ఎవనికి ఆచారాపేక్షగలదో వానికే అధికారమని చెప్పబడినదగుచున్నది.

అన్వారంభణీయస్థాలీపాక కాలము

స్థాలీపాకానంతరం చేద్వివాహే సంపూర్ణే యాయాతి చేత్పౌర్ణమాసీ
తస్యామన్వారంభణీయాఖ్యహోమం కుర్యాత్ప్రాతః పౌర్ణమా
స్యాం ముఖ్యోక్తః॥౨౫౦

వివాహసమాప్తిగాగానే వెంటనే పూర్ణిమ వచ్చినచో ఆపూర్ణిమా ప్రాతఃకాలంబున అన్వారంభణీయస్థాలీపాకము జేయవలెను.

అన్వారంభణీయస్థాలీపాక దేవతానిర్ణయము

శ్రౌతేన్వారంభణీయాయామగ్నావిష్ణూ సరస్వతీ।
సరస్వాంశ్చాగ్నిభగినౌ స్మార్తే హ్యేతాశ్చ దేవతాః॥౨౫౧॥
అగ్నిస్స్విష్టకృతంచాంతరేణేత్యస్మాచ్చ సూత్రతః।
ఆద్యోగ్నిస్స్విష్టకృచ్చాంతేన జ్ఞేయశ్చరుకర్మసు॥ ౨౫౨॥
తస్మాదన్వారంభణీయచరౌషడ్దేవతా ఇతి।
కారికాకృద్భిరత్రోక్తం గృహ్యావిద్భిః పురాతనైః ॥౨౫౩॥

శ్రౌతాన్వారంభణీయస్థాలీపాకమునందు "అగ్నావిష్ణూ, సరస్వతీ, సరస్వాన్, అగ్నిభగినౌ" యని యే దేవతలుగలరో స్మార్తాన్వారంభణీయయందును ఆదేవతలే॥ "అగ్నిం స్విష్టకృతంచాంతరేణ" ఆప-గృ-౭-౨౫॥ అను సూత్రమువలన సమస్తములు ప్రధానకర్మములయందు ముందుగా అగ్నియు నంతమునందు అగ్నిస్విష్టకృత్తును సిద్ధించుచున్నారు. అందువలన అన్వారంభణీయస్థాలీపాకమునందు ఆఱుగురు దేవతలని ప్రాచీనులు గృహ్యావేత్తలు అగు కారికాకారులు చెప్పియున్నారు.

అనాహితాగ్నేః ప్రథమే చరౌ చ తస్యాపి కాలః కిల పౌర్ణమాస్యాం।

అనాహితాగ్నియగు వానికిని పూర్ణిమయందే ప్రాతఃకాలమున అన్వారంభణీయ స్థాలీపాకము విధింపబడినది అని కపర్దిశిష్యులు చెప్పుచున్నారు.

అన్వారంభణీయస్థాలీపాకము

ప్రాతర్వ్యదంత్యేవక పద్ధి శిష్యా అగ్ని స్తథాగ్నా పహితశ్చవిష్ణుః॥ ౫౪॥
సరస్వతీచైవతథా సరస్వాన్ అగ్నిర్భగీస్విష్టకృదగ్ని రేతాః।
క్రమేణ హుత్వా ఘృతతో జయాదీననంతరం బ్రహ్మవిసర్జనంచ॥ ౫౫॥

అగ్న్యాది స్విష్టకృదంతపదాహుతులను క్రమముగాహోమముజేసి అనంతరముజయాదిబ్రహ్మవిసర్జనము వఱకు చేయవలెను.

ఆజ్యే చరౌ దక్షిణతో వరో ప్తా వదానధర్మా జుహుయాత్తు ధీమాన్। క్రమేణ చాగ్న్యాది చతస్ర ఆహుతీ ర్హుత్వా గ్నయే పైత్ర భగినే వదాయ॥ ౫౬॥ శిష్టం హవిః ప్రత్యభిఘార్య ప శ్చాద్ధోమ స్తత స్విష్టకృతే వదాయ। సంస్థాప్య దర్వీంచ జయాదికాంతే యదస్యతు స్విష్టకృతం చహుత్వా॥ ౫౭॥ సమం జనం బర్హిష ఏవ శమ్యాః పరేహ్ని తత్ప్రతిహోమఉక్తః।

అన్వారంభణీయస్థాలీపాకమునందు దక్షిణోపరుడుగా నుండవలెను. హవిస్సును అవదానధర్మముగా గ్రహించి అగ్న్యాదిచతుర్హోమములను జేసి ఐదవ ఆహుతియగు అగ్నిభగినికి అవదానముజేసి “అంతేప్రత్యభిఘార” యనువచనమువలన చరుశేషమును ప్రత్యభిఘరించి తర్వాత హోమముజేయవలెను. అనంతరము స్విష్టకృత్తునకు అవదానము జేసిన దర్వినొకచోనుంచి జయాదిహోమాంతమునందు “యదస్యకర్మణః” యనుమంత్రముచే స్విష్టకృద్ధోమము జేయవలెను. ప్రాయశ్చిత్తహోమాది బ్రహ్మవిసర్జనాంతమందు బర్హిస్సంజనము జేయవలెను. అన్వారంభణీయయందు శమ్యలు వేయవలెను. పరదినము (పాడ్యమి) న ప్రతిపత్స్థాలీపాకము జేయవలెను.

సతీషు బర్హిష్వష్వ శనాహుతీషు ప్రాప్తాస్వ వత్తం త్వభిఘార్య చాంతం॥ ౫౮॥ శిష్టం హవి స్విష్టకృదర్థ మేవాభిఘారయేత్పర్వాసు చక్రియాసు।

అనేక చరుహోమములుగల కర్మలయందు ఆఖరు ఆహుతికి అవదానము జేసి అభిఘరించి శిష్టహవిస్సును స్విష్టకృదర్థమై అభిఘరించవలెను.

ఉక్త స్థాలీపాకధర్మ స్తుయావాం స్తావాం త్సర్వః పార్వణేతూపదిష్టః॥ ౫౯॥ భేద శ్చేత్తద్దక్షిణావర్జ మత్ర కేచిత్పక్షః పూర్ణపాత్రం త్వితిస్యాత్॥ ౬౦॥

ఆగ్నేయస్థాలీపాకధర్మములు ఆగ్నేయ ప్రతిపత్స్థాలీపాకమునందు గ్రాహ్యములు ఈ స్థాలీపాకములయందు దక్షిణ నిచ్చుట, దక్షిణ నివ్వకపోవుట, యను భేదము గాక మరేభేదమును లేదు. ప్రతిపత్స్థాలీపాకమునందు పూర్ణపాత్రమును దక్షిణగా నియ్య వలయునని కొందఱు చెప్పియున్నారు.

హిరణ్యకేశిప్రముఖాః పూర్ణపాత్రం తు దక్షిణా।
ఇత్యాహు ర్దర్శపూర్ణేతు స్థాలీపాకాఖ్యకర్మణి॥ ౧౬౧।

హిరణ్యకేశి మొదలగు వారు ప్రతిపత్స్థాలీపాకములయందు పూర్ణపాత్రమును దక్షిణగా నీయవలయునని చెప్పుచున్నారు.

తత్రాపి తదూర్ధ్వ మిత్యాద్యాపూర్ణపాత్రంతు దక్షిణా।
ఇత్యేకపక్ష ఇత్యేత త్సూత్రార్థ స్సము దాహృతః॥ ౧౬౨

"ఏవమత ఊర్ధ్వం" ఆప-గృ-౭-౧౮- ఇత్యాది పూర్ణపాత్రస్సుదక్షిణేత్యేకే" ఆప-గృ-౭-౧౮- ఇత్యంతమగు సూత్రార్థ మిట్లు స్పష్టముగా చెప్పబడినది.

నిత్యప్రాయశ్చిత్తనైమిత్తికాని కామ్యా న్యపేతాని నైపార్వ
ణేన।వ్యాఖ్యాతా న్యన్యాని కర్మాణి తాని సాధ్వాచారం ద్వా
నిగృహ్యాంతరఉక్తం॥ ౧౬౩।

ఏ కర్మములు సాధ్వాచారము వలన గ్రహింపబడుచున్నవో అట్టినిత్యనైమిత్తిక కామ్య ప్రాయశ్చిత్తాది సమస్తకర్మలయందు ఆగ్నేయస్థాలీపాకధర్మములు అతిదేశము చేయబడినవి.

హృదయసంసర్గాదికర్మలయందుదేవతానిర్ణయము.

హృత్సంసర్గాగ్రయణేశాన సర్ప మాసి శ్రాద్ధాష్టకాద్యేషు
షట్సు। కర్మస్వ చార్యేణ చైతేషు తత్ర తత్రాభీష్టా దేవతా
శ్చోపదిష్టాః। ౧౬౪।

హృదయసంసర్గము, ఆగ్రయణము, ఈశానబలి, సర్పబలి, మాసిశ్రాద్ధము, అష్టకాశ్రాద్ధము అను ఆఱుకర్మలయందు ఆచార్యునిచేతనే దేవతలు చెప్పబడిరి.

స్థాలీపాకే దేవతా వైశ్వదేవే విశ్వేదేవా ఇత్యనే నోపదిష్టాః।
మంత్రామ్నాయానుక్రమేణైవ చాగ్నా ర్యద్యాగ్రాదాంతాదే
వతాస్త్రింశదుక్తాః। ౧౬౫।

వైశ్వదేవస్థాలీపాకమునందు "వైశ్వదేవేవిశ్వేదేవాః" ఆప-గృ-౭-౨౭॥ అను

సూత్రముచే మంత్రప్రశ్నము నందలి ఆమ్నాయానుసారముగానే అగ్న్యాది రౌద్రాంతంబులకు ముప్పదిముగ్గురు దేవతలు చెప్పబడిరి.

సర్పోత్సర్గే దేవతా పౌర్ణమాసీ కర్మణ్యాస్త్వాశ్రావణే మార్గశీర్షే। తత్రాప్యన్వారంభణీయే చరౌ చ శ్రౌతోక్తా యా దేవతాస్తా ఇహాస్యుః॥ ౨౬౬।

శ్రావణ మార్గశిర మాసములయందు చేయబడు సర్పబల్యుత్సర్గములయందు తత్తన్మాసపూర్ణిమలే దేవతలు. స్మార్తాన్వారంభణీయస్థాలీపాకమునందు శ్రౌతాన్వారంభణీయ దేవతలనే గ్రహించవలెను.

ధర్మప్రశ్నోక్తే మహారాజసంజ్ఞే చరౌ చ స్థాలీపాకే దేవతాస్స్యాత్స ఏవ। ఉక్షోత్సర్గే క్షత్రహోమే గణాఖ్యే ప్రోక్తా మంత్రాస్తత్ర బోధాయనేన॥ ౨౬౭।

ధర్మప్రశ్నమునందు చెప్పబడిన మహారాజచరువునందును, స్థాలీపాకమునందును, మహారాజే దేవత వృషోత్సర్జనమునందు, గణహోమమునందు, బోధాయనునిచే మంత్రములు చెప్పబడినవి.

ప్రాయశ్చిత్తేషు వ్రతోద్యాపనేషు కామ్యేషూగ్రర్క్షప్రసూతౌ చ సత్యాం। శాంతిష్వాదిత్యాదియజ్ఞేషు మంత్రాస్తేనైవోక్తా దేవతాస్స్యుస్స్మృతౌ చ॥ ౨౬౮।

ప్రాయశ్చిత్తములయందు, కామ్యవ్రతోద్యాపనములయందు, ఉగ్రనక్షత్రజననాది శాంతులయందు, ఆదిత్యాది గ్రహయజ్ఞములయందు, మంత్రములు, దేవతలు, బోధాయనునిచే చెప్పబడిరి.

ముఖాహుతినిర్ణయము

స్థాలీపాకాస్సంతి యేతే చ సర్వే కార్యా ఏవం పార్వణేనోపదిష్టాః॥ యాయా స్థాలీపాకహోమేషు చోపదిష్టాస్తాసాం దేవతానాం పురస్తాత్॥ ౨౬౯। స్థాలీపాకాచ్చావదాయావదానధర్మేణాదాయాగ్నయే గ్రేచ హుయాత్। అత్రోక్తాభ్యో దేవతాభ్యశ్చ హుత్వా తాసామంతే స్విష్టకృద్ధోమ ఏవ॥ ౨౭౦॥ అగ్నిస్స్విష్టకృతం చాంతరేణేతి సూత్రస్యాభిప్రాయమేవం వదంతి।

సమస్తస్థాలీపాకములు పూర్వోక్త ప్రకారముగా జేయవలయునని వివాహస్థాలీపాకముచే వ్యాఖ్యానము చేయబడినది. (అనగా ఆగ్నేయస్థాలీపాక ధర్మములు ప్రతిపక్షస్థాలీపాకాదులయందు చెప్పబడినవి) స్థాలీపాకదేవతాహోమములకంటె ముందుగా నవదానధర్మముచే హవిస్సును గ్రహించి "అగ్నయేస్వాహా" యనిముఖాహుతి జేయవలెను. అనంతరము కర్మోక్త దేవతాహోమముల జేసి సర్వాహుత్యంతమందు స్విష్టకృద్ధోమముజేయవలెను. అనిఅగ్నిగ్ స్విష్టకృతంచాంతతేన'' యనుసూత్రాభిప్రాయము విద్వాంసులు చెప్పియున్నారు.

అగ్నిశ్చాగ్నిస్స్విష్టకృచ్చ ప్రధానౌ స్థాలీపాకే పార్వణేపి
ప్రధానౌ ।౨౭౧। ఏతావన్యోన్యాశ్రయౌ చానపాయావన్యే
షాం చాద్యన్తయోర్హి ప్రధానౌ । ఇత్థం సిద్ధప్రోక్తమగ్నిం
వికల్ప్య ముక్త్వా స్వాభిః క్వాపి సంపాదితో గ్నిః ।౨౭౨। ఇత్యే
వాహుః స్విష్టకృన్నప్రధానం నాంగం కింతద్ధోమశిష్టోపపత్తిః । ఏ
వం బ్రూయుశ్శుష్కమీమాంసకా యేతేషాం ప్రాయస్తే ప్రలా
పో హిపక్షః ।౨౭౩।

పార్వణస్థాలీపాకమునందును, అగ్నియు, అగ్నిస్విష్టకృత్తును, ప్రధానములు. ఈ రెండును అన్యోన్యాశ్రయముగలవి, ఒకదానిని విడచి మఱొకటి ఉండదు. ఇతరహోమముల యాద్యంతములయందు చేయబడుచున్నవి. ఇట్లు సిద్ధించిన అగ్నిని విడచి మనము అగ్ని ఎట్లువచ్చినదనియు, స్విష్టకృద్ధోమము ప్రధానము అంగముగూడ కాదనియు, అయ్యది హోమశేష ప్రయోజనమనియు, చెప్పుచున్న శుష్కమీమాంసక మతము ప్రత్యక్ష ప్రలాపము. (యథార్థము గాదిది)

శుష్కమీమాంసలక్షణము

శ్రౌత స్మార్త ప్రక్రియానీక్షమాణా శ్శాస్త్రాధీతా శుష్కమీ
మాంసకాస్తే।

శ్రౌతస్మార్త ప్రయోగ జ్ఞానములేని కేవలశాస్త్రవేత్తలు శుష్కమీమాంసకులని చెప్పబడుదురు.

ఆచార్యైస్తైః ప్రోదితం సూత్ర మేతత్కర్మానుష్ఠానక్రమం తద్వి
కల్ప్య।౨౭౪। కుర్వంతి వ్యాఖ్యానమత్రాన్యథాహి వ్యాఖ్యా
తారః కేచిదుచ్ఛృంఖలేన।

కర్మానుష్ఠానక్రమ బోధకంబును, ఆచార్య ప్రోక్తంబును, అగు నీసూత్రమును విశల్పించి కొందరు వ్యాఖ్యాతలు స్వేచ్ఛగా అన్యథా వ్యాఖ్యానము చేయుచున్నారు

అప్రాప్తితముక్తం భవతి క్రియా స్సదా హ్యానుష్ఠితా స్సంప్రతి గృహ్యావేదిభిః॥ ౨౭౬॥ ఏతావదా చార్యహృదాశయం మతం సూత్రార్థతాత్పర్యమితి స్ఫుటంత్విదమ్॥

• ఈవిషయమై ఇట్లు చెప్పబడుచున్నది ఇప్పుడు గృహ్యావేత్తలు సమస్తకర్మలు చేయుచున్నారు. ఆచార్యహృదయము ఇదియు. సూత్రార్థతాత్పర్యము ఇట్లు స్పష్టముగా చెప్పబడినది.

అగ్ని శ్చాగ్నిస్స్విష్టకృ ద్దేవతే చాగ్నేయస్థాలీపాకఏవాధతేద్వే॥ స్థాలీపాకే పార్వణే తు ప్రధానే సంగచ్ఛేతే దేవతే చాథతేద్వే। ఉచ్యేతే చాద్యన్తయోస్తు ప్రధానే స్థాలీపాకే ష్వేవ సర్వేషు తస్మాత్॥ ౨౭౭॥ ఆదా వగ్నిః పార్వణే నోపదిష్టస్థాలీపాకేషూదితా దేవతాయాః। తాసామంతేస్విష్టకృద్దేవతానాం స్థాలీపాకేషూచ్యతే హి క్రమోఽయం॥ ౨౭౮॥ ఏవం సిద్ధే సత్యపి ప్రాహు రాజ్యేనా చారాచ్చాగ్రే గ్నయే హోమ మేకే। తత్కర్తవ్యంత్వోపదేశాతిదేశాభావాదాజ్యేనైవ హోమోనయుక్తః ॥ ౨౭౯॥ తస్మాదేవాగ్నిప్రధానే ష్టకృద్భ్యస్థాలీపాకాన్నేన హోతవ్యమేవ॥ ౨౮౦॥

ఆగ్నేయస్థాలీపాకమునం దగ్నియు, అగ్నిస్విష్టకృత్తును ప్రధానదేవతలు. ఆయిద్దరే ప్రతిపత్థాలీపాకమునందు కూడ ప్రధానులు. ఆకారణమువలన సమస్తస్థాలీపాకముల యందు ఆద్యన్తములయందు ప్రధానదేవతలుగా చెప్పబడుచున్నారు పార్వణస్థాలీపాకమునందు చెప్పబడిన దేవతాహోమాత్పూర్వము అగ్నియు, తరువాత తత్తత్కర్మోక్త ప్రధాన దేవతా హోమములును, అంతము నందు స్విష్టకృద్ధోమమును చేయవలయును అని క్రమముండగా కొందఱు ముందుగా నాజ్యముచే "అగ్నయే స్వాహా" యని హోమము చేయవలయునని చెప్పుచున్నారు. అట్లు చేయవలయునని ఉపదేశాతిదేశములు లేకపోవుటవలన ఆజ్యహోమము చేయగూడదు. అందువలన అగ్నికి, ప్రధానదేవతలకు, స్విష్టకృత్తునకు, స్థాలీపాకచరువుచేతనే హోమము చేయవలెను.

ఏకం హావి శ్చాగ్నిముఖాహుతి ప్రధానాహుతి స్విష్టకృదాహు

తీనాం। త్రేధా ప్రధానీకృత దేవతానాం సాధారణత్వాద్ధవిషో
పృథ క్త్వం॥౨౮ా౧।

అగ్నిముఖాహుతి ప్రధానాహుతి స్విష్టకృదాహుతులకు హవిస్సు ఒక్కటే. అగ్ని, ప్రధాన దేవతలు, స్విష్టకృత్తు, సమానులగుటవలన హవిస్సు వేఱువేఱుగా చేయ నక్కఱలేదు.

కర్తవ్యే ష్వనుష్ఠాన యోగ్యాః పదార్థా గశ్చభూతా స్సంతి యే
యత్ర తత్ర। యత్రాస్మాకం జాయతే సంశయ స్తద్భూయో
భూయః ప్రాయశ స్సంస్మరామః॥ ౨౮ా౨।

కర్మలయం దనుష్ఠానయోగ్యములగు పదార్థములు గూఢముగా నెచ్చటెచ్చట నుండునో ఎచ్చటెచ్చట మాకుసందేహములు కలుగుచుండునో అచ్చటచ్చట ఆయా యీపదార్థములను తరుచుగా మేము స్మరించుచుందుము.

ముఖాహుతి స్స్యాచ్చరుణా త్వదాదౌ కార్యా ప్రధానాహుత
యోఽపి మధ్యే॥ తదంతి మే స్విష్టకృదేవహీం త్విపాహు దృథా
గృహ్యావిదో విధిజ్ఞాః॥౨౮ా౩॥

ముందుగాముఖాహుతియు, మధ్యను ప్రధానాహుతులును అంతిమమందు స్విష్టకృదాహుతిని, జేయవలెనని గృహ్యాదులగు పండితులు చెప్పుచున్నారు.

చరుప్రధానే ష్వఖిలేషు కర్మసు ప్రధానకత్వా చ్చరుణాముఖా
హుతిః॥ ఉత్సర్జనోపాకరణ వ్రతేషు ఘృతేన కార్యా గ్నిము ఖా
హుతి స్స్యాత్। ౨౮ా౪.

చరుప్రధానములగు సమస్తకర్మలయందు చరువుచేతను, ఉత్సర్జనములు, ఉపాకర్మ వేదవ్రతములు, మొదలగు ఆజ్యహవిష్కంబులగు కర్మలయందాజ్యము చేతనుముఖాహుతిని జేయవలెను.

అగ్నిప్రధానౌషధికర్మణిక్వచిన్ముఖాహుతిర్నా స్త్యథచాస్తి కేషుచిత్
।హవ్యేనచాగ్నివ్యతిరిక్తదేవతా ప్రధానకర్మణ్యుదితాముఖాహుతిః।

అగ్ని ప్రధానంబులగు ఓషధిహవిష్కకర్మలయందు ముఖాహుతి లేదు కొన్నికర్మలయందు ముఖాహుతిగలదు. అగ్నేతరదేవతాప్రధానంబులగు కర్మలయందు హవిస్సుచే ముఖాహుతి జేయవలెను.

అథా వికృత మాతిథ్యం మధుపర్కార్పణే విధౌ। తద్వ పా

హోమమాత్రం స్యాత్తంత్రే పూర్వోత్తరే న చ॥ ౨౯౬॥

మధుపర్క పూజయందు యథాసూత్రముగా సవిధి పూజ చేయవలెను. పశుహోమమునందు అగ్నింధనాది పూర్వతంత్రము, జయాద్యుత్తరతంత్రములు లేవు.

మధుపర్కమున గోరాలంభనిషేధము

కలౌ యుగే నిషిద్ధత్వాద్గోరాలంభనస్య కర్మణః॥
ఉత్సృష్టైవ గౌః స్రష్ట్రా సర్వశాఖానుమంస్మృతిః॥ ౨౮౭॥

కలియుగమునందు గోరాలంభము (మధుపర్కమునందు గోవును వధించుట) నిషేధింపబడుటవలన గోవును విడువవలయుననుట సమస్తశాఖలకు సమ్మతము॥

ఆగ్నేయచరు మారభ్య యావత్ఖండసమాప్తితః
స్థాలీపాక ప్రకరణ మితిగృహ్యవిదాం మతం॥ ౨౮౮॥

ఆగ్నేయస్థాలీపాక ప్రభృతి ఖండసమాప్తి పర్యంతముగల గ్రంథము స్థాలీపాక ప్రకరణము అని గృహ్యవిదుల సమ్మతము,

ఆరభ్య పార్వణేనాతో న్యాని కర్మాణి చేత్యతః।
ఖండాంత మేషాం సూత్రాణా మయ మర్థ ఉదాహృతః॥

"పార్వణేనాతోన్యాని" ఆప-గృ-౭-౨౩- ఇత్యాది ఖండసమాప్తి పర్యంతము గల సూత్రములకు అర్థము చెప్పబడినది.

ఉపాకర్మయందు దేవతానిర్ణయము

యః కోపి చోపాకరణే సమాపనే ప్రజ్ఞాయతే ప్రోక్త ఇహాప్రధానం। జాత్యేకవాక్యాదృషి రేవచర్షయో హ్యంగం ద్వితీయం సదసస్పతి స్స్యాత్ ॥ ౨౯౦

"ఉపాకరణే సమాపనే చ ఋషిర్యః ప్రజ్ఞాయతే" ఆప-గృ-౮-౧- ప్రజాపత్యాది కాండర్షులు ఉపాకర్మయందు ప్రధానదేవతలు అని తెలియవలెను. జాత్యేకవచనముగుటవలన ఋషియన ఋషులుఅని అర్థము. సదసస్పతి అంగదేవత.

సర్వేషు హోమేష్వపి చ ప్రధానం స్యాత్స్విష్టకృచ్చేత్యపి హోమసంజ్ఞే। ఇత్యుక్త మేవాగ్నిముఖే ప్రసంగాత్తాభ్యాం వినాక్వాపి న హోమ కర్మ, ౨౯౧

సమస్త హోమములయందు ప్రధానాహుతులనియు స్విష్టకృదాహుతియనియు రెండు హోమములుగావు. అని అగ్నిముఖమునందు ప్రసంగవమువలన చెప్పబడినది. ప్ర

ధాన స్విష్టకృదాదులు వినాగా హోమముండదు.

తస్మాత్ప్రధానం హినవర్షయో త్రాస్యాస్స్విష్టకృతాస్య త్స
దసస్పతిర్హి। వ్రతేషు చోపాకరణే సమాపనే ష్వేవంహి కర్త
వ్య మనుక్రమేణ।౭౨।

ఆ కారణమువలన నవర్షులు ప్రధానదేవతలు అనియు, సదసస్పతి స్విష్టకృత్ప్రధా
నీయమనియు, తెలియవలెను. వ్రతములయందు, ఉపాకర్మమునందు, ఉత్సర్జనములయం
దు, ఇట్లు క్రమముగా జేయవలెను.

కర్తవ్యేస్మిన్నేతదుక్తం భవత్యాచార్యాధీనో యో వటు
స్తం ప్రతీదం। గర్భాజ్జాతాద్వాష్టమాబ్దోపనీతంత్వచ్ఛ్రావణ్యాం
ప్రోష్ఠపద్యాం తువాపి।౭౩। అధ్యాయోపాకర్మ కృత్వా త
ఊర్ధ్వ మాగామిన్యాం ప్రావృషి ప్రారభేత॥ ప్రాజాపత్యా
ఖ్యవ్రతం హోమపూర్వం కార్యం వర్షం తద్వ్రతం చైక
మేవ।౭౪। పూర్ణేబ్దే స్యాత్సర్జనాఖ్యం చ హోమం కార్యం
వర్షం తద్వ్రతం వర్షపూర్ణే। ఏవం సౌమ్యాఖ్య వ్రతాగ్నే
య వైశ్వదేవాని స్యుస్తత్తదుత్సర్జనాని।౭౫।

ఏ బ్రహ్మచారి ఆచార్యాధీనుడై యుండునో గర్భాష్టమవత్సరంబునగాని జన్మా
ష్టమాబ్దంబునగాని ఉపనీతుడగు ఆ బ్రహ్మచారిని గురించి కర్తవ్యంబగు ఉపాకర్మ విష
యమై ఇట్లు చెప్పబడుచున్నది. శ్రావణమాసమునగాని, భాద్రపదమాసమునగాని, ఉపా
కర్మను చేసి, తదవ్యాహితోత్తర శ్రావణమాసమున ప్రాజాపత్యవ్రతము హోమపూర్వక
ముగా ప్రారంభించి, ఒకసంవత్సరము వఱకు ఆ వ్రతము నాచరించవలెను. వర్షపూర్తి
కాగానే ప్రాజాపత్య వ్రతోత్సర్జన హోమముచేసి, సంవత్సరపర్యంతము ఆ ఉత్సర్జన
ము నాచరించవలెను. ఇట్లు సౌమ్యవ్రతాగ్నేయ వ్రత వైశ్వదేవవ్రతములం తత్తదుత్సర్జ
నములు చేయవలెను.

ఏవం కర్తవ్యే సతి బ్రహ్మచర్య మష్టాబ్దం స్యాత్షోడశే జన్మ
నోధి। గోదానాఖ్యం కర్మ కార్యం హి సాంగే వేదే ధీతే స్యా
త్సమావర్తనాఖ్యం॥౭౬।

ఇట్లు నాలుగు వ్రతములు నాలుగు త్సర్జనములు చేసినట్లైతే ఎనిమిదివత్సర

ము లు బ్రహ్మచర్యము చేసినవాఁడగును. జన్మాదిపదునాఱువత్సరము లప్పటికి నిండును. అప్పుడు గోదానకర్మ చేయవలెను. వేదము సాంగముగా జదివి, స్నాతకము చేసికో వలెను.

ఉపాకర్మకాలము

అధ్యాయోపాకర్మకర్తవ్యయోగ్యౌ శ్రావణస్యాసౌ తౌ చదో
•షేణ యుక్తౌ। చేచ్చాషాఢే మాసి కుర్వంతి సంత స్స్వాధ్యా
యస్యాభావశీత్యా వటూనాం॥ ౨౮॥

అధ్యాయోపాకర్మ చేయుట కర్హములగు శ్రావణ భాద్రపదమాసములు మూఢా దిదోషదుష్టము లయినచో వటువులకు వేదాధ్యయనాభావమగు ననుభయముచే ఆషాఢ మాసమునందు ఉపాకర్మను విద్వాంసులు చేయుచున్నారు.

సింహార్కే శ్రావణే మాసి ముఖ్యస్సర్వేషాం [illegible]
బహ్వృచానాం। [illegible] కిం
స్యా [illegible] సామగానాం॥ [illegible]

సింహసంక్రమణముగల శ్రావణమాసము సర్వశాఖలవారికి ముఖ్యము. అట్టిశ్రా వణమాసమునందలి శ్రవణనక్షత్రమున ఋగ్వేదులు, ప్రతిపద్యుక్త పూర్ణిమయం దు యాజుషులు, హస్తనక్షత్రమున సామగులు, ఉపాకర్మను చేసికోవలెను.

గౌణో భాద్రే సచ ఆషాఢమాసే పూర్వాభావే పూర్వమేవ
ప్రశస్తం। నోచే త్తస్య త్సర్గనా [illegible] కాలే కర్తవ్యం వా
గామివర్షేవా పి వా స్యాత్॥ ౨౯॥

ఉపాకర్మకు భాద్రపదము గౌణకాలము. ఆషాఢమాసము అధమము. ముఖ్య మగు శ్రావణము మూఢాది దూషితము యినచో భాద్రపదమునందును శ్రావణభాద్రపదము లు దూషితములైనచో ఆషాఢమునందును ఉపాకర్మ జేయవలెను. మూడుమాసములు దూషితములైనచో ఉత్సర్జన పూర్వకాలమునగాని ఆగామి సంవత్సరమునగాని ఉపా కర్మ చేయవలెను.

చంద్ర గ్రాహ శ్శౌచ రోగా ధిమాస కర్కోత్థార్క సంక్రాంతి శుక్రే
జ్య మూఢాః। తత్కాలీనా దైవికా రాజకా స్స్యురేతే దో
షా వృష్ట మన్యత్ర శాస్త్రే॥ ౩౦॥ అనుష్టుప్ జే నృపతౌ వినష్టే
విప్రే మృతే రాష్ట్ర సమాకులే చ। ఉత్సర్జనోపాకరణే సకార్యే

గ్రస్తేశశాంకే గురుశుక్రమౌఢ్యే॥౩౦౧॥

చంద్రగ్రహణము, ఆశౌచము, రోగము, అతిసారము, కర్కాటక సంక్రమణము గురుశుక్రమౌఢ్యములు, మొదలగు దోషములు, దైవిక రాజకంబులు నాత్మాధికంబులగు యాపదలు, సంభవించినపుడు, అనావృష్టిచే దుర్భిక్షము సంభవించినపుడు, స్వదేశరాజు మరణించినపుడు, బ్రాహ్మణుడు మృతిబొందినను, గ్రామము ఉపప్లవముతోగూడినను, ఉత్సర్జనోపాకర్మలు చేయకూడదు.

దోషాభావే నూతనానాం వటూనాం అధ్యాయోపాకర్మకర్తవ్య మేవ। తత్రాధ్యాయోత్సర్జనే ప్యేవమేవ కర్తవ్యం చేతీ రితం యాజ్ఞికైర్విద్భి॥౩౦౨॥

పూర్వోక్త చంద్రగ్రహణాది దోషములులేనప్పుడు నూతనవటువులకు అధ్యాయోపాకర్మ చేయవలెను. పూర్వోక్తదోషములు లేనప్పుడే ఉత్సర్జనము చేయవలయునని యాజ్ఞికులు చెప్పుచున్నారు.

ఉపాకర్మ.

శిష్యైస్సహోపాకరణం చ కార్యం నసంతి శిష్యా యదిచే త్స్వయం హి। నదీతటాకాది శుచిప్రదేశే శిష్యైస్సహైవాత్ర వగాహ్య చాపః॥౩౦౩॥ ఉత్సర్జనోపాకరణాఖ్య కర్మణోః కృత్వా ఋషీ న్దర్భమయాన్ ప్రయత్నాత్। సర్వోపచారైశ్చ నవ ప్రజాపతిప్రభృత్యాన్ మహర్షీన్ సహైవ భక్తితో ర్చయేత్॥౩౦౪॥

శిష్యసహితుడై ఉపాకర్మచేయవలెను. శిష్యులు లేనిచో తానే చేయవలెను. శిష్యసహితుడై నదీతటాకాది శుచిప్రదేశములయందు స్నానముజేసి దర్భమయములు, ప్రజాపతి మొదలగు ఋషులను భక్తితో సర్వోపచారములతోను పూజింపవలెను.

క్రమేణ సంతర్ప్య నివీతినర్షీ న్ప్రజాపతిం కాండఋషీం స్త్వాహా॥ ప్రజాపతిః కాండఋషిశ్చ సోమో హ్యగ్నిశ్చ విశ్వా హ్యుపనిషద శ్చతస్రః॥౩౦౫॥ బ్రహ్మా స్వయంభూస్సదసస్పతి శ్చోపాకర్మ సూక్తా హి నవ షడాయస్సుః॥

అనంతరము నివీతిగానే క్రమముగా "ప్రజాపతిం కాండఋషిం తర్పయామి। సోమం కాండఋషిం—మి॥ అగ్నింకాండ—మి॥ విశ్వాన్దేవాన్ కాండఋషీన్ స్తర్పయామి। సాంహితీర్దేవతా ఉపనిషదస్తర్పయామి। యాజ్ఞికీర్దేవ—మి॥ వారుణీర్దేవతా—మి॥ బ్రహ్మాణగ్గ్

స్వాయంభువం తర్పయామి। సదసస్పతిం తర్పయామి" అని ఋషి తర్పణము జేయవలెను. ఉపాకర్మలయందు ఈ నవ హోమలు ప్రధానలుగా చెప్పబడిరి.

పారాయణస్య వ్రతకాండయోశ్చోపాకర్మణాం చాపి సమాపనానాం॥౩౦౬। హోమేషు చర్షీన్ సదితాన్ సరుద్రాన్ ప్రజాపతిం చ్చోత్థ్యాంతేన చోక్త్వా జుహుయాచ్చ సర్పిషా। ఏతేషు కర్మస్వపి తర్పణాంతే యజ్ఞోపవీత్యగ్నిముఖాది కృత్వా॥౩౦౭। ముఖాహుతే రూర్ధ్వ మృషీన్ ప్రధానా న్హుత్వా తత స్విష్టకృతం సదస్పతిం, ద్వితీయ మత్యుక్త మతః పరంచానాజ్ఞాత హోమాదికమేవ నాన్యత్॥౩౦౮। కిమ త్వథోపాకరణే సమాపనే ప్యుక్తో విధిర్హోమసపర్యయోశ్చ।

పారాయణోపాకర్మ, వ్రతోపాకర్మ, కాండోపాకర్మ, తత్తదుత్సర్జన హోమములయందు పూర్వోక్త నవహోమల నుద్దేశించి చతుర్గృహీతముచే "ప్రజాపతయే కాండఋషయే స్వాహా" అని నవాజ్యాహుతుల జేయవలెను. "ఉపాకర్మ తత్తదుత్సర్జనములయందు తర్పణాంతమునందు యజ్ఞోపవీతిగా అగ్నిం ధానాది ముఖ హోమాంతము చేయవలెను. "ప్రజాపతయే కాండఋషయే స్వాహా, సోమాయ కాండఋషయే స్వాహా, అగ్నయే కాండఋషయే స్వాహా, విశ్వేభ్యో దేవేభ్యః కాండఋషిభ్య స్స్వాహా, సాగ్‌హితీభ్యో దేవతాభ్య ఉపనిషద్భ్యస్స్వాహా, యాజ్ఞికీభ్యో దేవతాభ్య ఉపనిషద్భ్యస్స్వాహా, వారుణీభ్యో దేవతాభ్య ఉపనిషద్భ్యస్స్వాహా, బ్రహ్మణేస్వయంభువే స్వాహా, సదసస్పతయే స్వాహా, అని హోమము చేసి అనాజ్ఞాతాది ప్రాయశ్చిత్తహోమముల జేయవలెను. ఇంతకంటే మరియొక హోమములేదు. ఉపాకర్మోక్త హోమపూజా విధానము ఉత్సర్జనములయందును గ్రహించవలెను.

కాండవ్రతం వా యము పక్రమేత తత్కాండనామర్షి రథాత్ర సాహితీః॥౩౦౯। తా యాజ్ఞికీ ర్వారుణికీ స్స్వయంభూః ప్రధాన మూర్ధ్వం సదసస్పతిః స్విష్టకృత్। ఏతావదాచార్యగణం నతూపస్థానం న సూక్తం జయాదముక్తం॥౩౧౦। చతుర్విధోపాకరణేషు సర్వం సమాన మేవం హి సమాపనేషు। జయాద్యుపస్థానక సూక్త హోమాన్ కుర్వంతి కేచిత్త్వలు యాజ్ఞికాస్తు॥౩౧౧

కాండవ్రతములయందు తత్కాండఋషియు, సాగ్‌హితీదేవతా యాజ్ఞికీదేవ

ఋషి దేవతా క్రమము, స్వయంభువు, అనువాక ప్రధానదేవతలు, స్విష్టకృత్స్థానీయము పదసప్తతి ఇంతమాత్రమే ఆచార్యమునకు. ఉపస్థానము, సూక్తము, జయాదులు, హోమ. చతుర్విధోపాకర్మలు (అధ్యాయోపాకర్మ, పారాయణోపాకర్మ, కాండోపాకర్మ, వ్రతోపాకర్మ, అనిఉపాకర్మలు నాలుగు) యందు, తత్తదుత్సర్జనములయందు, పూర్వోక్త విధానముచే గ్రహింపవలెను. జయాదులు, ఉపస్థానము, సూక్తము, హోమములు. కొందరు ఐచ్ఛికముగా చేయుచున్నారు.

> సారస్వతాధ్యయన పారంపర్యం హి।
>
> లోకే లుప్తౌ ద్విజవర్గే రఘునాథాఖ్యకేనా।
>
> కాండక్రమాధ్యయనపాఠపరంపరా త్రి
>
> విచ్ఛిన్నతే స్వ నభవత్యపి సంప్రదాయః॥ [illegible]

ప్రస్తుత కాలమున సారస్వతాధ్యయన సాంప్రదాయానుసారముగా వేదములు చదువబడుచున్నవి. కాండక్రమాధ్యయనపాఠపరంపర విచ్ఛిన్నమైపోయినది. ఆ సాంప్రదాయము ఇప్పుడెవ్వరికిని లేదు.

> యథా నాభ్యస్యంతి శిష్యోపనాయా
>
> ధృతా కాండాః స్తంత్ర చనాధ్యయనమ
>
> ప్రాజాపత్యస్సౌమ్య ఆగ్నేయస్తథా
>
> దేవాః కాండాః కాండమానం విబుధ్యతాం॥ [illegible]।

ప్రాజాపత్యకాండము, సౌమ్యకాండము, ఆగ్నేయకాండము, వైశ్వదేవకాండము, అని యజుర్వేదము నందు నాలుగు కాండములుగలవు. కాండక్రమాధ్యయనము మాత్రము ఇప్పుడు తెలియుటలేదు.

ఉపాకర్మోత్సర్జన నిరూపణము

> అధ్యాయపారాయణకాండకానాం
>
> వ్రతస్య చోపాకరణాని యాని
>
> సోత్సర్జనానీహ పృథక్చ వక్ష్యే
>
> చత్వారి తానీహ సమాసతోత్ర॥ [illegible]।

అధ్యాయ, పారాయణ, కాండ, వ్రతోపాకర్మలను తత్తదుత్సర్జనములను సంక్షేపముగా చెప్పుచున్నాను.

> యచ్ఛిష్యేభ్యో వేదమధ్యాపయమానో

భ్యాసం కుర్వన్నాన్వహం వేదమేవ।
నశ్రావణ్యాం పౌర్ణమాస్యాం సశిష్యో
హోమం కృత్వోపక్రమే ద్వేదమూలం॥ ౩౧౫ ॥

ఇషేత్వేత్యాది చతురో నుహాకాన్ సవ నేకరాన్,
శిష్యాన్ సధ్యాపయేద్యత్ర ధృతయజ్ఞోపవీతినః॥ ౩౧౬।

మాసాన్ పంచాధ్యాపనం పౌర్ణమాస్యాం రోహిణ్యాం
వోత్సర్జనాంతే భ్యసేత్తు। వేదం శుక్లే కృష్ణపక్షేంగపాఠో
హ్యధ్యాయోపాకర్మ నామా హరేతత్॥ ౩౧౭,

శిష్యులకు వేదము చెప్పదలచినట్టియు, లేక ప్రతిదివసంబున వేదాభ్యాసము జేయదల చుకొన్నట్టియు, అతనాతడు శ్రావణపూర్ణిమ నాడు సశిష్యుఁడై హోమము జేసి వేద మూలమును ప్రారంభింపవలెను. ఈ యుపాకర్మయందు "ఇషేత్వా" ఇత్యాది చతురనువాకములను శిష్యులకు జెప్పవలెను. గాని అంతకంటె అధికముగా జెప్పగూడదు. అనంతర ము ఐదుమాసములవరకు వేదము చెప్పవలెను. ఉత్సర్జనాంతమందైనను అభ్యసింపవలెను శుక్లపక్షమునందు వేదమును కృష్ణపక్షమునందు వేదాంగములను జదువవలయును. దీని కి అధ్యాయోపాకర్మ యని పేరు.

యో బ్రహ్మయజ్ఞం క్రియమాణవిప్రః
పారాయణం వా సతతం కరిష్యన్।
హోమం చ కృత్వా గృహ్ణతే యథార్థం।
పారాయణోపాకరణం తదేతత్॥ ౩౧౮।

బ్రహ్మయజ్ఞమునుగాని, నిత్యపారాయణమునుగాని, జేయదలచిన యాతడు హో మముజేసి, వేదమును బ్రారంభిన నది పారాయణోపాకర్మయని చెప్పబడుచున్నది.

హోమం కృత్వా కాండమధ్యాపయేద్యః
ప్రాజాపత్యం సౌమ్యమిత్యాదికాండాన్
కాండర్షిస్తైః పఠ్యతే ప్రాయశస్త
త్కాండోపాకర్మేతి వృద్ధాః పఠంతి॥ ౩౧౯

— ప్రతికాండమునకు హోమముజేసి ప్రాజాపత్యాది కాండము లెచ్చట చెప్పబడు చున్నదో ఎచ్చట కాండఋషులు తరచుగా చెప్పబడుచున్నదో దానికి కాండోపా

ర్మయని పేరు.

యస్య వ్రతస్య వ్రతదేవతాయా
నామ్నా తత శ్చోపనిషత్ప్రభృత్యాః
బ్రహ్మ స్వయంభూ స్సదసస్పతిశ్చ
పూజ్యా వ్రతోత్సర్జనయో శ్చహోమే॥ ౩౨౦।

పంచైతా వ్రతనామ్న్యాదిదేవతా స్సదసస్పతిం,
సూక్తం జయాద్యాః ప్రాధాన్యం యస్యవై స్విష్టకృద్భవేత్॥

వ్రతదేవత, ఉపనిషత్తోయము, (యాజ్ఞికీరిత్యాది) స్వయంభువు, సదసస్పతి, అను దేవతలు వ్రతోత్సర్జనములయందు, హోమమునందు, బూజ్యులు పూర్వోక్తదేవతా పంచకము ప్రధానము సదసస్పతిని స్విష్టకృత్థానమునందు జేయవలెను. దీనికి వ్రతోపా కర్మయని పేరు.

ఉత్సర్జనోపాకరణేషు కుర్యు రేవం మనీషిణః,
యజుర్వేదేతుచత్వారః కాండాః కాండవతీనృషీన్। ౩౨౨।
తర్పయంత్య ర్చయంత్యే తానుపచారైస్తు సూరయః,
వ్రతేషూత్సర్జనేష్వేవంహోమంకుర్వంతిసంప్రతి॥ ౩౨౩॥

పూర్వావిదులు ఉపాకరోత్సర్జనములయందు పూర్వోక్తప్రకారము గా జేయుచు న్నారు. యజుర్వేదమునందు నాలుగు కాండములుగలవు. కాండపతులగు ఋషులను షోడశోపచారములచే బూజించి తర్పణము జేయవలెను. వేదవ్రతములయందు, ఉత్సర్జ నములయందు, ఇప్పటివారు హోమమును చేయుచున్నారు.

వేదవ్రతములు

ప్రజాపతేః కాండఋషేః పురస్తా
త్ప్రజాపతేస్త్వదితీహ సూక్తం
ఆగ్నేయకే గ్నేనయసూక్త మానో
విశ్వేతి సూక్తం త్విహ వైశ్వదేవే ॥ ౩౨౪॥

సాంహితీభ్యో దేవతాభ్య ఉపనిషద్భ్యఏవచ।
యాజ్ఞికీభ్యో వారుణీభ్యో బ్రహ్మణే చస్వయంభువే ॥ ౩౨౫॥
సదసస్పతిమంత్రోక్త దేవతాయై తతః పరం।

జయాదయో ధస్విష్టకృ త్త్రో పస్థాన ముచ్యతే ॥౩౨౬॥
ఆగ్నేవ్రతపతే త్యాదిచతస్రో దేవతాః ప్రతి
తత్ర కాండఋషిభ్యః ప్రాజాపత్యవ్రతే మాచరేత్ ॥౩౨౭॥
ఏవం సౌమ్యాగ్నేయవైశ్వదేవేష్వ నవజేదిహ।
ఏతచ్ఛాఖాంతరాయాతం మాభూ దాచార్యసంమతం ॥౩౨౮॥

ప్రాజాపత్యవ్రతమునందు పూర్వోక్తప్రకారముగా స్నానముజేసి, ఋషులకు పూజాతర్పణములజేసి, అగ్నింధనాద్యగ్నిముఖాహుత్యంతమందు, "ప్రజాపతయే కాండ ఋషయేస్వాహా" యని ముందుగా హోమముజేసి, "ప్రజాపతేనత్వదేతాన్" యను సూక్తముచే నాలు ప్రధానాహుతులజేసి, "సాంహితీభ్యోదేవతాభ్య ఉపనిషద్భ్యస్స్వాహా, యాజ్ఞికీభ్యోదేవతాభ్య ఉపనిషద్భ్యస్స్వాహా, వారుణీభ్యోదేవతాభ్య ఉపనిషద్భ్యస్స్వాహా, బ్రహ్మణేస్వయంభువేస్వాహా" అని ఉపహోమములను సదసస్పతి మంత్రముచే "సదసస్పతిహోమమును జేయవలెను. ఆగ్నేయవ్రతమునందు అగ్నిముఖాహుత్యంతమందు "అగ్నయే కాండఋషయేస్వాహా" యని ముందుగ హోమముజేసి

జయాద్యనంతరము స్విష్టకృద్ధోమమైన పిమ్మట "అగ్నేవ్రతపతే కాండఋషిభ్యః ప్రాజాపత్యవ్రతంచరిష్యామి తచ్ఛకేయంతన్మేరాధ్యతాం। వాయోవ్రతపతే, ఆదిత్యవ్రతపతే వ్రతానాంవ్రతపతే, అను మంత్రములచే అగ్న్యాదిదేవతాచతుష్టయోపస్థానము జేయవలెను. ఆగ్నేయవ్రతమునందు, అగ్నిముఖాహుత్యంతమునందు "అగ్నయేకాండఋషయేస్వాహా" యనిహోమముజేసి "అగ్నేనయ" యను సూక్తముచే నాలు ప్రధాన హోమములజేయవలెను. వైశ్వదేవవ్రతమునందు "ఆనోభద్రాః క్రతవోయంతు" అను సూక్తముచే ప్రధానాహుతుల జేయవలెను. తక్కినదంతయు ప్రాజాపత్యవ్రతమునందు వలెనే చేయవలెను. ఉపస్థానమునందు "ఆగ్నేవ్రతపతే—ఆగ్నేయవ్రతంచరిష్యామి" యని ఆగ్నేయవ్రతము నందును, "ఆగ్నేవ్రతపతే—వైశ్వదేవవ్రతం చరిష్యామి. యని వైశ్వదేవవ్రతమునందును, చెప్పవలెను. ఉపహోమములు, దేవతోపస్థానము, సూక్తము, జయాదులు, ఆపస్తంబ సమ్మతములుగావు. శాఖాంతరమునుండి వచ్చినవి. గావున శాఖాంతరులు జేయవలెను.

సౌమ్యవ్రతేతు సోమాయ కాండఋషయ ఇతీరితం।
సోమేధేనుమిదంసూక్తం సాంహితీభ్యః ప్రభృతయః ॥౩౨౯॥
ఉదంతిస్థా అపస్పృశ్య సమానాచేత శాంతికం।
జప్త్వా చతస్ర స్సమిధ స్సాజ్యా బ్రాహ్మౌదుంబరీ ర్వటుః ॥౩౩౦॥

పృథివీసమిదిత్యేతై రుత్తిష్ఠన్నాదధాతిహి।
యుంజతే కృష్ణ ఇత్యాద్యా దశ ద్వాదశ చోత్తరే ॥౩౩౧॥
వా గ్రా బ్రాహ్మణపాఠానుపాకాదిపద వాచనం।
యుంజతేసవితేత్యేతౌ ద్వౌ వా వాచయతి స్ఫుటం ॥౩౩౨॥
అగ్నే వ్రతపతే కాండే త్యాద్యుపస్థాన మాచరేత్।
శంనో వాత శ్శాంతిజపస్సమ్మీల్యాహతవాససా ॥౩౩౩॥
శిర స్సంవేష్ట్య స్తమితే త్వగారం హి ప్రవేశయేత్।
పరేద్యు ర్బ్రాహ్మణానాం చ భోజనం కారయేదితి ॥౩౩౪॥

స్నానము జేసి, నవర్షిపూజా తర్పణాదులజేసి, అగ్నింధనాద్యగ్నిముఖాహుత్యంతమందు ‹‹సోమాయ కాండర్షయే స్వాహా›› యని మంత్రముగా హోమముజేసి ‹‹సోమా ధేనుం›› అను అనువాకముచే ఆజ్యాహుతుల జేసి, సాంహితీత్యాద్యుప హోమమును సదసస్పతి హోమమును జేసి, మందంతి (నీళ్లకాగు) యందున్న ఉదకమును ఉపస్పర్శనము జేసి, ‹‹నమో వాచే›› అను శాంతినిజపించి, ఆజ్యాక్తంబులగు నాలుగు ఔదుంబరీ (మేడి) సమిధలను ‹‹పృథివీ సమిత్. అంతరిక్షసమిత్, ద్యౌస్సమిత్, ప్రాజాపత్యామే సమిదసి, అను నాలుగు మంత్రములచే వటుడు నిలిచి అగ్నియందు వేల్చవలెను. తర్వాత ‹‹యుంజతే కృష్ణః›› ఇత్యాది పది మంత్రములను గాని పన్నెండు మంత్రములను గాని చెప్పించవలెను. అథవా ‹‹యుంజతేసవితా›› ఇత్యాది మంత్రద్వయమును వటునిచే చెప్పించిన పిమ్మట ‹‹అగ్నేవ్రతపతే కాండర్షిభ్యః సౌమ్య వ్రతం చరిష్యామి›› ఇత్యాది మంత్రములచే దేవతోపస్థానము జేసి, ‹‹శంనోవాతః›› యనుశాంతిని పఠించవలెను. అనంతరము సంమీలనముజేసి నూతనవస్త్రమును శిరస్సునకుజుట్టి, సూర్యాస్తమయానంతరము గృహమునకు రావలెను. మరుదినంబున బ్రాహ్మణులకు భోజనము పెట్టవలెను.

వేదవ్రతోత్సర్జనములు

* ఉత్సర్జనం కార్య మథ ద్యౌరాద్యైస్సమిధః క్షిపేత్।
వటోశ్చ కేశవపనం వ్రతేషూత్సర్జనేషు చ ॥ ౩౩౫॥
వదంతి కేచి త్సౌమ్యాఖ్యవ్రతవపే తథేషు న ॥౩౩౬॥

ఇట్లు వేదవ్రతములను జేసి, తదుత్సర్జనములను చేయవలెను. ‹‹ద్యౌ›› రాదివాక్యములచే సమిధలనగ్నియందు వేల్చవలెను. వేదవ్రతములయందు, తదుత్సర్జనములయందు, వటునకు

---

* ఉత్సర్జనం త్వేవమేవేతి పాఠాంతరం

కేశవపనము చేయించవలెను. సౌమ్యవ్రతమునందు కేశవపనముచేయవలయుననియు, ప్రాజాపత్యాది వ్రతములయందు కేశవపనముచేయనక్కరలేదనియు, గొందఱు చెప్పుచున్నారు.

అధ్యాయోపాకర్మ చారభ్య తూపా
కర్మాణ్యుత్సర్గాణి చత్వారి తాని,
ప్రాజాపత్యాదీని కాండవ్రతాని
సంక్షేపేణ తాని చోదాహృతాని॥ ౩౩౭॥

అధ్యాయోపాకర్మాద్యుపాకర్మ చతుష్టయము, తదుత్సర్జనములు, ప్రాజాపత్యాది వేదవ్రతములు, తదుత్సర్జనములు. ఇట్లు సంగ్రహముగా చెప్పబడినవి.

అనుపనీతుడు స్త్రీయు హోమము చేయగూడదు

స్త్రియా నుపేతేనచ స్మార్తవాక్యా
ద్భ్రమప్రమాదాతురసంకటేషు
స్మార్తేఽపి కర్మణ్య
హోమో నకర్తవ్య ఇహైవ వాక్యాం॥ ౩౩౮॥

భ్రమ ప్రమాద రోగాద్యాపదలయందు స్త్రీయును, అనుపేతుడును, "స్త్రియా నుపేతేన" అప-గృ-ర-౩॥ అను సూత్రవాక్యమువలన స్మార్తకర్మలయందు, లౌకికకర్మలయందుహోమము చేయగూడదు.

అనుపనీతునకు శ్రాద్ధాధికారము

ప్రాప్తాబ్దపంచమ ఉపేతసమోనుపేత
స్సోస్యౌర్ధ్వదైహికవిధిం తుసపిండనాంతం।
కుర్వీత కర్మ సకలం హీనమంత్రమేవ।
పిత్రోర్గ్స్మృతే గ్రజమృతేపిత్వనూన్యపిత్రోః॥ ౩౩౯॥

ఐదుసంవత్సరములు ఈడువచ్చినవాడు అనుపనీతుడైనను ఉపనీతునితో సమానుడు అట్టి అనుపనీతుడుతల్లిదండ్రులు, అన్న, పితామహ ప్రపితామహులు, మాతామహప్రమాతామహులు, మరణించినయెడల వారికి సపిండీకరణాంతము అను ఔర్ధ్వదైహికము సమంత్రకముగా చేయవచ్చును.

ఏషాం సాంపింద్యక్రియాస్వ త్రహోమం।
కుర్వీతా గ్నౌ లౌకికే సోనుపేతః।

భర్తుశ్శ్రాద్ధం హ్యనాహవర్జం మృతాహేఽపి ।
కుర్యాత్తత్స్త్రీ స్వస్త్రాగ్నౌ లౌకికాగ్నౌ మృతాహే । ౩౮౦॥

మాతాపిత్రాది సపిండీకరణమున అనుపనీతులు లౌకికాగ్నియందు చేయవలెను. శ్రాద్ధకర్త్రియగు స్త్రీ భర్తృమృతాహమునందును, ఇతరసంబంధుల మృతాహమునందును అగ్నౌకరణరహితముగా శ్రాద్ధము నాచరించవలెను.

హోమే కామ్యే హ్యనాహవో లవణేన మిశ్రితా
యత్రోదితా సైత్ర నగార్హ్యాగ్నిషు
క్షారాదిసూపాదియుతం ప్రశస్తం
స్యాద్వైశ్వదేవే బలికర్మణోఽతం । ౩౮౧॥
యథోపదేశం కామ్యాని బలయశ్చాస్య హి ।
సూత్రస్యోదాహృతశ్చార్థ ఏతావానేవ యథామతి ॥

గృహ్యాగ్నికర్మేతరము లగు కామ్యకర్మలయందును, వైశ్వదేవ బలికర్మలయందును, లవణ క్షార సూపాది మిశ్రితహోమమును చేయవచ్చును. ఇట్లు "యథోపదేశం కామ్యాని బలయశ్చ" ఆప-గృ-౮-౧౮॥ అను సూత్రమునకు యథామతిగా అర్థము చెప్పబడినది.

అగ్నౌ స్వయంప్రజ్వలితే హోమకర్తవ్యత్వము

సతి స్వయం ప్రజ్వలితే సతేఽస్మిం జ్యోతిష్యపి చ స్యాదనుహోత్ర
ప్రమాణాత్। సమిద్ద్వయం త్వస్యాపి చ ప్రక్షేప్య యథా
దథాత్యేవహి కేవలాభ్యాం ౩౮౩॥

(శ్రౌతస్మార్తకర్మలందు అగ్ని అపరాహ్ణముగా స్వయముగా ప్రజ్వలించిన (మండిన) యెడల "ఉద్దీప్యస్వ జాతవేద" ఇత్యాది మంత్రద్వయముచే గాని, "అపహ్నాశ్శీరాత్మగా" ఇత్యాది మంత్రద్వయముచే గాని, రెండు సమిధలను అగ్నియందు వేల్చవలెను.

యస్మిన్మాసే యద్దినక్షేఽపి వివాహస్తస్మిన్మాసే చైవ
మాసోఽన్యస్మిన్నియం స్యాత్ భుజీమాతాం తావథశ్చ
యినో చ స్యాత్ పర్జ్యం వైధుం తత్పరేష్యః । ౩౮౪॥
స్థాలీపాకః పార్వణేనైవ తుల్యః కిలేత్యస్య సాన్య దత్త్రి కేచి

ద్వదంతి, యస్మిన్నాభగ్నాగ్నిస్స్వాగోగార మేతి ధర్మాత్త
స్మిన్ సప్తపదేద్యన్న శ్శ్రమాగిః ॥ ౩౮౫॥

ఏమాసమునందును ఏ పక్షమున ఏ నక్షత్రమునందు వివాహమైనదో అగ్రిమసంవత్సర మున ఆమాసమున ఆ పక్షమున ఆ నక్షత్రమునందు ఇష్టమగుపదార్థముల భుజించి, ఆ రాత్రియందు బ్రహ్మచర్యమును చేయవలెను. మఱునాడు పార్వణస్థాలీపాకమునలెనే స్థాలీపాకమును చేయవలెను. వివాహానంతరము భార్యతోను, అగ్నితోను ఏదినమున ఇంటికి వచ్చెనో ఆరోజున ఇష్టవస్తువుల భుజించి, బ్రహ్మచర్యముచేసి, పరదినమున స్థాలీపాకము చేయవలెనని కొందఱు చెప్పుచున్నారు.

గంధర్వస్థాపనము

స్థాలీపాకాదూర్ధ్వ మత్రా త్రిరాత్రి
మేకత్రా థ శ్శాయినౌ దంపతీ చేత్,
స్థాప్యో గంధర్వ స్తయో ర్మధ్య ఏవ
స్థానా త్తస్మా న్నో చ్యవేద్యా త్రిరాత్రాత్ ॥ ౩౮౬॥

స్థాలీపాకానంతరము దంపతులు మూడురాత్రులు ఒకే శయ్యమీద పరుండేయెడల ఆయిద్దఱి మధ్యను గంధర్వుని ఉంచవలెను. మూడురాత్రులవఱకు గంధర్వుని ఆస్థానమునుండి కదల్పరాదు.

దంపత్యో ర్యత్ర నో భవో త్రేకశయ్యా
భావే గంధర్వస్యాస్య స్థాపనా ప్రసిద్ధిః
సూత్రోక్తం పక్ష మేనా వలంబ్య,
తత్ శ్లోకః కారికాకృద్భి రుక్తః ॥ ౩౮౭॥

త్రిరాత్రపర్యంతమును దంపతులు ఏకశయ్య పైకపోయినయెడల గంధర్వస్థాపనము చేయనక్కఱలేదు. అపక్షమును సూత్రమందు చెప్పబడినదేమును అవలంబించి కారికాకారులు గంధర్వస్థాపనము చేయవలెనను శ్లోకమును చెప్పుచున్నారు.

శేషహోమము

ఉత్థాప్య దండం వసనం ద్విజాతయో,
దద్యా చ్చతుర్థ్యాం నిశి పూర్వయామే,
గతే వివాహం గృహం పాస్య వధ్వా,
నాకం విదధ్యా దథ హోమశేషం ॥ ౩౮౮॥

పాలుగవరోజు రాత్రి ప్రథమయామము గతించగా గంధర్వోపాసనము చేసి, దండమునకు చుట్టిన వస్త్రమును బ్రాహ్మణునకు ఇచ్చి, వధూసహితుడై అగ్నిని ఉపాసించి, శేషహోమమును చేయవలెను.

హస్తేనా దాయా త్ర హిహూమా వశిష్టం
స్థాలీ స్థా జ్యం శీర్ష్ణి వధ్వా నయేయుః।
ఆసీన స్స న్సంత్ర తతో థా హు రేకే
సంపాతా జ్యం తద్గళాహే న్యథా స। ౩౮॥

వరుడు ఆజ్యస్థాలియందు హోమము చేయగా మిగిలిన ఆజ్యమును హస్తముచే గ్రహించి, ఆసీనుడై వధువు శిరస్సునందు సమంత్రకముగా ఉంచవలెను. సంపాతాజ్యమును దశాహమునందు ఉంచవలెనుగాని, మరొకప్పుడు ఉంచకూడదని కొంద రాచార్యులు చెప్పుచున్నారు.

ఆజ్య శేషేణ హృదయదేశౌ యుగప దున్మృజేత్।
ఋచాం గుష్ఠానామికాభ్యాం తత స్త్రిస్రఋచో జపేత్॥ ౩౯॥

వరుడు హుతావశిష్టఘృతమును అంగుష్ఠానామికలతో గ్రహించి, "సమంజంతు విశ్వేదేవాః" అను ఋక్కుచే తనయొక్కయు, వధువుయొక్కయు, హృదయములను ఒక్కమారు స్పృజించి, "హ్రీజాపతే" ఇత్యాది మూడుఋక్కులను జపించవలెను.

తత స్స్థాలీకాగమనం సఖీనాం।
నిష్కృతనం స్యా ద్ధరిరాణి కార్చనం।
స్రక్కంచుకాంతహేణాతకూర్పయుగ్మా।
స్తస్యా స్సజాతీయసువాసినీభ్యః। ౩౧॥

అనంతరము అలికాగమనము, (దొంగవేలిమి) గోళ్లనుతీసుకొనుట, లక్ష్మీపూజనుచేసి, పుష్పమాలికలు, కంచుకములు (రవికెలు) గలిగినకూర్ప (చేట) యుగ్మము లను సజాతీయ సువాసినీస్త్రీలకు ఇయ్యవలెను.

సమావేశము

తత్రో ద్వాహో క్త్రత్రిరాత్రాంతదీక్షా
సంపూర్తౌ వాంఛావతో దారవత్యోః।
ప్రాదుర్భావే యావనే సత్యయం స్యా

త్కాల స్త్రియా మైథునస్యోక్త ఏవ। 35.2॥

వివాహాత్త్రిరాత్రిదీక్ష సమాప్తి అయినపిమ్మట మైథునచేష్ట కలిగినట్టి వధూవరులకు యౌవనము అంకురించినయెడల ఈసమయము మైథునమునకు యుక్తము అని చెప్పబడినది.

ఆరోహోరుం చానువాకం జపిత్వా।
కుర్యాత్పత్నీసంగమం శుద్ధరాత్రౌ।

పంచాంగశుద్ధికలిగిన రాత్రియందు "ఆరోహోరుం" అను అనువాకమును జపించి పత్నితో సంభోగించవలెను.

రజస్వలాశాంతి

శస్తే నక్షత్రే రజో భూత్తదూర్ధ్వం।
దుష్టర్క్షే చేచ్ఛాంతికర్మోత్తరత్ర। 35.3॥

మంచినక్షత్రములయందు రజస్వల అయినయెడల స్నానానంతరమందును, దుష్టనక్షత్రములయందు రజస్వల అయినయెడల శాంతిజేసినతర్వాతను గర్భాధానము చేయవలెను.

దృష్టే రజసి దుష్టర్క్షే సతి శాంతిక్రియావిధిః।
జ్యోతిర్వసిష్ఠ జ్యోతిష్ప్రోక్తగర్గ్యసాభ్యాం విధీయతే।

దుష్టనక్షత్రములయందు రజస్వల ఐనయెడల శాంతివిధి జ్యోతిర్వసిష్ఠ, జ్యోతిః కశ్యపులచే చెప్పబడినది.

చండాలీ పతితాసమా ద్వ రజకీ శూద్రా దినాదిక్రమా।
శుద్ధా పుష్పవతీ చ పంచమదినే హవ్యేషు కవ్యేషు చ।
చేద్దుష్టేహ్ని నవోదకుంభసలిలైర్న్యగ్రోధత్రితై రౌషధైః।
స్నానం పాపనుదం సపంచకినసైః కార్యం సమృద్ధిర్జలైః॥

రజస్వలయైన స్త్రీ మొదటిదినమున చండాలస్త్రీ సమానురాలనియు, ద్వితీయదినమున పతితస్త్రీసమానురాలు అనియు, తృతీయదినమున రజకీ (చాకలిది) సమానురాలు అనియు, చతుర్థదినము శూద్రస్త్రీసమానురాలు అనియు తెలిసికొనవలెను. హవ్యకవ్యములకు ఐదవదినమున అర్హురాలు. గర్హితదినములయందు ప్రథమరజస్వల యగు స్త్రీకి, నవోదకుంభసలిలములతోడను, సర్వమంత్రాంగములగు ఓషధులతోడను, పంచగవ్యపల్లవములు గలిగినట్టియు, పవిత్రవ్యాప్తి కలిగినట్టి ఉదకములతోడను, సప్తసాగరములను

హోమోక్త స్థానమును చేయించవలెను.

గోమయేనోపలిప్తే చ

పరిస్తృతే గ్నౌ జుహుయాచ్చ దూర్వాం।
యుగ్మాం ఘృతాక్తాం చ సముత్థమాత్రాం।
గాయత్రిమంత్రా చాష్టసహస్రసంఖ్యాం। ౩౫౬॥
శతం ద్విమాత్రా మథవా జుహోతే।
శుభాయ వై వ్యాహృతిభి స్తిలాంశ్చ।
తత స్సురా న్భూమిసురా న్పితౄంశ్చ।
సంతర్పయే దన్నసువర్ణవస్త్రైః। ౩౫౭॥

గృహమున నీశాన్యభాగమున గోమయలిప్తప్రదేశమునందు అగ్నిప్రతిష్ఠ చేసి, అగ్నిముఖాది ముఖాహుత్యంతము వరకు చేసి, అజ్యముచే నభిఘరించబడినదియు, సమిత్ప్రమాణముగ నున్నదియు అగు ఎనిమిదివేల దూర్వాయుగ్మములను గాయత్రిచే హోమము జేయవలెను. అథవా నూట దూర్వాయుగ్మములనైనను హోమము జేయవలెను. అనంతరము దోషాపనుత్తికొరకును, శ్రేయస్సుకొరకును, వ్యాహృతులచే తిలహోమమును జేయవలెను. తర్వాత అన్నము, సువర్ణము, వస్త్రము మొదలగువానిచే దేవతలను, బ్రాహ్మణులను పూజించి, సంతోషపెట్టవలెను,

తిథివారనక్షత్రేషు పుష్పం నింద్యేషు దృశ్యతే।
గమనం వర్జనే త్తత్ర పున శ్శస్తే తు దర్శనాత్॥ ౩౫౮॥

దుష్టతిథివారనక్షత్రములయందు ప్రథమరజస్వల ఐనచో తిరిగి మంచిదినము వచ్చువరకు దోషమున్నందున దానితో భోగించరాదు.

దోషానుత్తమే హోమం కృత్వా దూర్వాతిలాక్షతైః।
కుర్యా దష్టోత్తరశతం గాయత్ర్యా చ పృథక్పృథక్॥ ౩౫౯॥
స్వర్ణగోభూతిలా న్దద్యా ద్విప్రేభ్య శ్చ స్వశక్తితః।
అనేన విధినా చైవ తస్మా ద్దోషా ద్విముచ్యతే॥ ౩౬౦॥

దుష్టతిథివారనక్షత్రాదులయందు ప్రథమరజోదర్శనమగునెడల దోషనివృత్తికొరకు ఆజ్యము, దూర్వలు, తిలలు, అక్షతలు అనువానిచే గాయత్రితో నూటయెనిమిది ఆహుతులు వేరువేరుగా చేసి, బ్రాహ్మణులకు సువర్ణము, భూమి, గోవు, తిలలు మొదలగు దానములు యథాశక్తిగా ఇవ్వవలెను. పూర్వోక్తప్రకార

ముగా శాంతిని జేసినయెడల దుష్టతిథివారాదులయందు అయిన రజోదర్శనదోషము పోవును.

గర్భాధానము

ఋత్వాంతే నాన్యపర్వర్క్షైః యుక్తం హేతుస్మృతు క్తైహ్ని జ్యోతి షోక్తేషు కాలే గర్భాధానం కార్య మాద్యర్తవాంతే। సంతాం స్నాతా మాం స్త్రీ గాం ధర్మపత్న్యా॥ ౩౬౧॥

ఆద్య రజోదర్శనానంతరము ఋతుస్నానయగు భార్యకు స్మృత్యుక్తదినమువందు జ్యోతిశ్శాస్త్రోక్తశుభనక్షత్రమున పునర్విహిత్తిక పే తుభూతమగు గర్భాధానమును చేయవలెను.

పుత్రేచ్ఛు స్స్నాస్వ ప్రథమా న్యహ్ని రాత్రౌ।
విప్రా [illegible] [illegible]।
[illegible]
[illegible]
[illegible] మంత్రా [illegible]।
మన్యో [illegible] సుభి [illegible] మే।
నాందీశ్రాద్ధం తత్పరేద్యు [illegible]।
౩౬౩॥

పుత్ర కాముకుడగువాడు రజోదర్శనా [illegible] (జేసి) దినము [illegible] బ్రాహ్మణులను పిలిచి, [illegible] భార్య [illegible] దక్షిణభాగమున కూర్చుండబెట్టుకొని, "[illegible]" ఇత్యాది [illegible] అభిమంత్రించవలెను [illegible] మంత్ర [illegible]. [illegible] గర్భాధానము చేయవలెను. [illegible] దినమున నాందీశ్రాద్ధము చేయవలెను.

కుర్యాత తద్రాత్రి [illegible] శుభాగే।
సత్పుత్ర మి [illegible] సుసమాహితస్సః।
ఖట్వోపరిష్టా [illegible]।
[illegible] పేహ్రాంత్। ౩౬౪॥

సత్పుత్రుని కోరునతడు స్వస్థచిత్తముగలవాడై మంచముమీద శయనించియున్న

భార్యతో రాత్రి తృతీయభాగమునందు భోగించవలెను.

రజోదర్శనాదులయందు ప్రథమదివసనిర్ణయము

తృతీయభాగాది పరేహ్ని రాత్రి

ద్విభాగపర్యంత మహః పరేద్యుః।

రజస్వలాయా మృతుసంగమేపి

మృతౌ ప్రసూతావపి చాపరాహ్ణే॥ ౩౬॥

ఉక్తప్రకారా దృతుసంగమం యదా।

యుగ్మాసు పుత్రాః ప్రభవంతి రాత్రిషు।

స్త్రియో హ్యయుగ్మాస్వితి ధర్మవేదినో॥

వదంతి తస్మా దృతుశోధనం స్మరేత్॥ ౩౭॥

పూర్వదినరాత్రి తృతీయభాగము లగాయతు పరదినరాత్రి రెండుభాగముల పర్యంతము పరదినమని వ్యవహరింపబడుచున్నది. రజోదర్శనమందును, ఋతుసంగమమునందును, మృతియందును, జననమందును పైరీతిగా దినసంగణనము చేయవలెనని ఆర్యులు చెప్పుచున్నారు. పూర్వోక్తప్రకారముగా యుగ్మరాత్రులయందు ఋతుమతియగు భార్యతో సంభోగించినయెడల పుత్రులును, బేసిరాత్రులయందు కుమార్తెలును కలుగుదురు అని ధర్మవేదులు చెప్పుచున్నారు. ఆకారణమువలన ఋతుశోధనము జ్ఞాపకముంచుకోవలెను.

చతుర్థీప్రభృతీత్యాది యావత్షోడశసమాప్తితత్

నిస్సంశయత్వాత్సూత్రాణాం స్పష్టత్వా ననుపేక్షితం॥

(చతుర్థీ ప్రభృతి) ఆప. [illegible] ఇత్యాది షోడశసమాప్తి అను గల సూత్రములు సంశయము లేనివగుటవలనను స్పష్టములగుటవలనను ఉపేక్షింపబడినది.

వైశ్వదేవకాలము.

వైశ్వదేవస్య సంస్థాత్వా న్నిత్యత్వా దాత్మశుద్ధయే।

వైశ్వదేవస్తు కర్తవ్య స్స్థాలీపాక పూర్వకః॥ ౩౮॥

వైశ్వదేవము సంస్థ అగుటవలనను, నిత్యము అగుటవలనను ఆత్మశుద్ధికొరకు వైశ్వదేవస్థాలీపాకపూర్వకముగా చేయవలెను. —

నోత్తద్యేతే యావదాగ్నేయవైశ్వ

దేవస్థాలీపాక హోమౌ చరేత్తావత్॥
నోత్పత్తి శ్చౌపాసనస్యాథ వైశ్వ
దేవస్యాప్యుత్పత్తి రేవాత్ర నోక్తా॥ ౩౭౦॥

ఎప్పటివఱకు ఆగ్నేయ స్థాలీపాక, వైశ్వదేవస్థాలీపాకములు చేయఁబడవో అంతవఱకు ఔపాసనము వైశ్వదేవము చేయఁగూడదు.

కర్తవ్యా త్రౌపాసనారంభ ...
గ్నేయస్థాలీపాక హోమే కృతేసతి॥
ప్రారంభ స్స్యాద్వైశ్వదేవస్య వైశ్వ
దేవ స్థాలీపాక హోమే సమాప్తే॥ ౩౭౧॥

ఆగ్నేయస్థాలీపాకము సమాప్తి అగుటతోడనే ఔపాసనము ప్రారంభింపవలెను. అట్లనే వైశ్వదేవస్థాలీపాకము సమాప్తియైనవెంటనే వైశ్వదేవము ప్రారంభింపవలయును.

వైశ్వదేవమునందు దేవతానిర్ణయము

యే దేవతే విహితే యేతే స్థాలీపాకే స్యాగ్నేయ దైవతే।
ఔపాసనేపి తే ఏవ సాయం ప్రాతస్తు దేవతే॥ ౩౭౨॥

ఆగ్నేయస్థాలీపాక దేవతలగు అగ్నియు, అగ్నిస్విష్టకృత్తును, ఔపాసనమునకు గూడ దేవతలనుగా తెలిసికొనవలెను.

యాః ప్రోక్తా స్స్యుర్వైశ్వదేవస్థాలీపాకేపి దేవతాః।
సాయం ప్రాత ర్వైశ్వదేవే ష్వక్తా స్తా ఏవ దేవతాః॥

వైశ్వదేవస్థాలీపాక దేవతలనే వైశ్వదేవ దేవతలనుగా తెలిసికొనవలెను.

స్థాలీపాకే వైశ్వదేవే ప్రధానా
స్తత్రాగ్న్యాద్యా రౌద్రపర్యంతమంత్రాః।
వేదోక్తా స్తా దేవతా వైశ్వదేవే
విశ్వేదేవాహీతి సూత్రాదితార్థాత్॥ ౩౭౩॥

వైశ్వదేవస్థాలీపాకమునందు ప్రధానములగు అగ్న్యాది రౌద్రిపర్యంత మంత్రములు వేదమందు చెప్పబడినవి. "వైశ్వదేవే విశ్వేదేవాః" ఆప-గృ-౭ ౨౨॥ అను సూత్రమువలన దేవతలు చెప్పబడెను.

ఆగ్నేయాదయ షడ్ఢోమా బలిహరణాని చానగ్ని దేశ్యాన్యపి।

సర్వాణ్యాని ప్రధానాని నహి కించదపి శేషాచరణ మంగమితి
సూత్రార్థః॥ ౩౭౪।

అగ్న్యాదీని ఆజ్యహోమములు అగ్నియందు శ్రేష్ఠములని బలులు అన్నియు ప్రధానములు. శేషాచరణములుగల అంగము కించిత్తును లేదు. అని “వైశ్వదేవః శ్వ దేవాః” ఆప-గృ-౭-౨౭॥ అను సూత్రవివరణము.

సుదర్శనేనేత్థముదీరితార్థా త్సర్వేప్రధానా ఇతి నిశ్చితాస్సుః
ఏవంచ గార్గ్యో వరదోపి గృహ్యప్రదీపకాకృద్గురు రుక్తవాన్హి।

సుదర్శనునిచే ఈప్రకారముగా చెప్పబడిన అర్థమువలన అందరు ప్రధానులు అని నిశ్చయింపబడుచున్నారు. గర్గవంశీకుడును, గృహ్యప్రదీపికాకారుడును, గురువును, అగు వరదరాజుకూడ ఈప్రకారముగానే చెప్పియున్నాడు.

కర్తవ్యత్వాత్తత్కర్మణో వైశ్వదేవ
కర్మప్రారంభాధికారార్థసిద్ధ్యై।
పత్నీయుక్తః కర్మణో వైశ్వదేవ
స్థాలీపాకం కర్మ కుర్వీత విప్రః॥ ౩౭౬।

కర్మచేయతగినదగుటవలన వైశ్వదేవారంభాధికారము కొరకు పత్నీయుక్తుడై విప్రుడు వైశ్వదేవస్థాలీపాకమును చేయవలెను.

వైశ్వదేవప్రకరణము.

వివాహార్థం వైశ్వదేవ మంత్రాణా ముపయోగకే।
ద్వాదశాహ మధశ్శయ్యాది చరేచ్చ సభార్యకః॥ ౩౭౭।
ఇత్యుక్త్వాథ ప్రశస్తేహన్యారభ్యేతి సుదర్శనః
ప్రాహారభ్యేతి వాక్యేన స్థాలీపాకో వగమ్యతే॥ ౩౭౮।

వివాహానంతరము వైశ్వదేవ మంత్రములను చెప్పుకొనుటకై పత్నీయుక్తుడై పన్నెండుదినములు అధశ్శయ్యాది బ్రహ్మచర్యమును చేయవలెనని చెప్పి ప్రశస్త దినంబున ఆరంభించి అని సుదర్శనాచార్యులు తద్భాష్యమున వ్రాసియున్నారు. “ఆరభ్య” యను వాక్యమువలన స్థాలీపాకము చేయవలెనని తోచుచున్నది.

అథార్యాః ప్రయతా వైశ్వదేవే న్నేత్యాపస్త్యుదీరితం।
సూత్రమేతత్తాయం ప్రాత ర్వైశ్వదేవక్రియాపరం।

“ఆర్యాః ప్రయతా వైశ్వదేవేన్నసంస్కర్తారస్స్యుః” ఆప-ధ-౨-౩-౧। అను

సూత్రము సాయంప్రాతః కాలములయందు వైశ్వదేవమును జేయవలెనని చెప్పుచున్నది

వైశ్వదేవస్థాలీపాకము.

అత్రైవ తదుక్తం భవతి ప్రసంగా
ద్వ్యాఖ్యాత్సమావేశన కృత్స్నపాఠాత్।
సాంగే వివాహే సతి వైశ్వదేవ
ప్రయోగ మంత్రాధ్యయనం చతుర్వన్॥ ౩౦॥
సద్వాదశాహవ్రత మాత్రచాథ
శ్శయ్యాది పత్నీసహితశ్చరిత్వా।
త్రయోదశే హ్న్యుపవాస కృత్వాస్య
చ్చతుర్దశే హ్న్యేవహి పౌర్ణమాస్యాం॥ ౩౧॥
పత్న్యా స్థాలీపాక మహానసాగ్నా
వుద్వాస్య దర్భ స్త్వపి స్థాప్య వహ్నేః
జ్వాలాం కార్య ద్యాజ్యభాగావసానే
స్థాలీపాకా చ్చావదాయావదాయ॥ ౩౨॥
హోతవ్యస్స్యాన్మంత్రపాఠక్రమేణ
హ్యగ్న్యాద్యాన్తా స్త్రింశదగ్న్యాదయశ్చ
సర్వేష్వత్రాపి త్రిత్యాహుతి స్స్యా
న్నేశమ్యాసన్యు స్స్విష్టకృద్ధోమ వాత్ర॥ ౩౩॥
హుత్వా బర్హిష్యాం జనం హోమశేషం।

* "సమావేశనజపాంతే వివాహే సమాప్తే" అను సుదర్శన వాక్యమువలన సమావేశన జపాంతమగు వివాహము సమాప్తమైన తర్వాత వైశ్వ హోమప్రయోగమంత్రములను చదువుచూ, పన్నెండు రోజులు బ్రహ్మచర్యము అధశ్శయనము మొదలగు ధర్మములు గల వైశ్వదేవ వ్రతమును చేసి, పదమూడవ రోజున ఉపవాసము చేసి, పదునాలుగవ రోజు అగు పూర్ణిమనాడు (శుక్లప్రతిపదు నాడు వైశ్వదేవవ్రతము ప్రారంభించినయెడల పదమూడవ రోజు చతుర్దశి గాను, పదునాలుగవ రోజు పూర్ణిమయును, అగును.) ఔపాసనాగ్నియందు స్థాలీపాకము చేసి, ఉత్తరముగా దించి, బర్హిస్సునందు ఉంచి, అగ్నింధ

* సుదర్శన భాష్యము ౮౦ పేజీ

నాద్యాభ్యాభాగాంతమునందు స్థాలీపాకమునుండి గ్రహించి, మంత్రపాఠక్రమముగా అగ్న్యాది రుద్రాంతములగు ఇరువది హోమములు చేయవలెను. వైశ్వదేవ స్థాలీపాకమునందు పిత్ర్యాహుతి సవ్యముగా చేయవలెను. పరిధులు వేయవలెను. స్విష్టకృద్ధోమానంతరము బర్హిస్సంజనము చేసి; హోమశేషమును సమాప్తి పొందించవలెను.

వైశ్వదేవము.

కృత్వా గారాదన్న మాదాయ సిద్ధం।
పాత్రేష్వస్థం పంచధా కల్పనీయం
తత్పార్థక్యా ద్వైకపాత్రేపి వాంశాన్॥ ౩౮౪।
హోమార్థ మేకత్ర హవిష్య మన్నం
పాత్రే ప్రకల్ప్య స్వహవిష్యజాతం।
క్షారాది ముద్గాది యుతం ద్వితీయే
దేవాధ్వరార్థం చహవి స్తృతీయే॥ ౩౮౫।
అగ్రార్థ మన్నా దఖిలా చ్చతుర్థే
తద్వ న్నృయజ్ఞాయ చపంచ మేహి।
సుదర్శనేనైవ ముదీరితం స్యా
త్పిత్ర్యః క్రతో ర్భూతమఖస్య కల్ప్యం॥ ౩౮౬।
హోమో గ్రభాగా ద్బలయో ద్వితీయా
ద్భూతా గ్రదేవక్రతవ స్తృతీయాత్,
పిత్రధ్వరాయైవ చతుర్థభాగో
మనుష్యయజ్ఞాయ హి పంచమాంశః॥ ౩౮౭।
ఇత్థం విభాగం ప్రవదంతి శిష్టాః
పక్షద్వయే ప్యేక మిహా వలంబ్య।
క్షీరాజ్యదధ్యాదిభి ర క్త మన్నం
హస్తేన చాదాయ తదగ్రభాగాత్॥ ౩౮౮।
ఔపాసనాగ్నౌ జుహుయా త్షడాహుతీ
రగ్న్యాదికా స్స్విష్టకృ దస్తిహాతాత్।

తస్మాన్నసోమో స్త్యత్ర సప్తమాష్టమో
భ్యా మాంగిరాచార్య మతే క్వచిస్న ॥౩౮౯।
తస్మాదభూ త్స్విష్టకృతం హిమష్టకం
హోమా త్పరం చోత్తరతో ష్టభస్మని।
ఔపాసనాద్య సకామ్యం జుహుయాచ్ఛ్రావణయోః

• గృహమునుండి అన్నమును తీసుకుని వచ్చి, ఆఅన్నమును ఐదుభాగములనుగా జేసి, ప్రత్యేకప్రత్యేకముగాఐదుపాత్రలయందుగాని,ఒకపాత్రమునందుగాని, ఉంచవలెను. ప్రథమపాత్రమునందు హోమార్థమగు అన్నమును, ద్వితీయపాత్రమునందు క్షారముద్గ సహితము అగు ఆహవిష్యాన్నమును, తృతీయపాత్రమునందు దేవయజ్ఞార్థమగుఅన్నమును చతుర్థపాత్రమునందు అగ్రదానార్థమగు అన్నమును, పంచమపాత్రమునందు మనుష్య యజ్ఞార్థమగు అన్నమును ఉంచవలెనని నృసింహాచార్యులు తనభాష్యమందు వ్రాసి యున్నాడు. మరికొందరు ప్రథమభాగమునుండి హోమమును, ద్వితీయభాగమునుండి బలులను, తృతీయభాగమునుండి భూతయజ్ఞ దేవయజ్ఞాగ్రదానములను, నాలుగవభాగ మునుండి పితృయజ్ఞమును, ఐదవభాగమునుండి మనుష్యయజ్ఞమును, చేయవలయునని చెప్పుచున్నారు. పూర్వోక్త పక్షద్వయమునందు ఒకపక్షము నవలంబించి, పాలు, నెయ్యి, పెరుగు మొదలగువానిచే నభిఘరించబడిన అన్నమును ప్రథమభాగమునుండి గ్రహించి, ఔపాసనాగ్నియందు అగ్న్యాది స్విష్టకృదంతములగు (అగ్నయేస్వాహా విశ్వేభ్యోదేవేభ్యస్స్వాహా, ధ్రువాయభూమాయస్వాహా, ధ్రువక్షితయేస్వాహా, అచ్యుతక్షితయేస్వాహా, అగ్నయే స్విష్టకృతేస్వాహా'' అని) ఆరుహోమములనుచేయవలెను. స్విష్టకృత్తుకలదు అనిపఠించుటవలన సోమాహుతిలేదు. ఆంగీరసమతమునందు ఎనిమిది హోమములుగలవు. ఎనిమిది హోమములు చేయవలెనని ఎచ్చటను చెప్పక పోవుటవలన స్విష్టకృద్ధోమము ఆఱవది అని ఎఱుంగవలెను. హోమానంతరము అగ్నికి ఉత్తరదిక్కున ఉన్నభస్మయందు క్షారముద్గ సహితమగు ఆహవిష్యమును హోమమును చేయవలెను. ''హోమాంతే'' అనుపదముపైనుండు శ్లోకముతో నన్వయము.

బలిహరణ ప్రకారము.

శేషంతు సంసృజ్య బలిం త్సమాచరేత్॥ ౩౯౦।
దేశేదేశే స్యా ద్బలీనాం ప్రమృజ్యా
ప్రోక్ష్య న్యస్యా సేచనం చాత్రనానా।
అంగుళ్యగ్రాణి స్పృశంతీ హాయద్వా

ద్యాయిం తద్వ ద్వాదశీమాత్రమానం॥ 3-౧।

నానాప్రదేశార్హా బలీం త్సమాస్య

వహ్నేః ప్రతీచ్యాం తుసమాచరంతి।

అగ్నేః ప్రతీచ్యా ముత సప్తమాష్టమా

భాగం దద్యా ద్బలీ ధర్మబలేః పురస్తాత్॥ 3-౨।

అద్భ్య స్తతి స్తత్పురత స్తదూర్ధ్వం

ద్వాభ్యా మధర్మాఖ్యబలే రుద క్కః।

గృహ్యాభ్య ఇత్యాది పురోపవగేణాం

ప్రాక్పఙ్క్తి మేతాం త్సతుకో ప్ర దద్యాత్॥ 3-౩।

బలే రధర్మా త్పురత స్తు కామబలి స్తతః ప్రాగ్దిశి చాంతరిక్షం తత్ప్రాగ్య వేజగ్య ధ దక్షిణే తు దద్యా త్పృథివ్యై ప్రభృతిభ్య ఇత్థం॥ 3-౪। ప్రాక్పఙ్క్తి రేవం హ్యపరాప్యతిస్యా త్తద్దక్షిణస్యాం దిశి నైరృత్య రౌద్రయోః, ప్రసవ్య సవ్యేన బలీ ప్రదద్యా త్తత్రైవ కుర్యా త్పరిషేచనంచ॥ 3-౫॥

హోమావశిష్ట ప్రథమ ద్వితీయ భాగములను కలిపి బలులను వేయవలెను. బలులు వేయు ప్రదేశముల యందు మార్జనము, అవోక్షణము, నిర్వపణము చేసి, వేఱు వేఱుగా పరిషేచనము చేయవలెను. బలులు ఉంచునపుడు అంగుళ్యగ్రములు భూమిని స్పృశించవలెను. బలిప్రమాణము రేగుపండు అంతయుండవలెను. అనేక ప్రదేశములయందు వేయబడు బలులను అగ్నికి పశ్చిమదిక్కున నిప్పటివారు వేయుచున్నారు. అగ్నికి పశ్చిమభాగమున ఏడు, ఏనిమిది మంత్రములచే "ధర్మాయస్వాహా, అధర్మాయ స్వాహా, యను బలులను ఉంచవలెను. ధర్మబలికి తూర్పుగా" అద్భ్యస్స్వాహా, ఓషధి వనస్పతిభ్యస్స్వాహా, రక్షో దేవజనేభ్యస్స్వాహా, అను బలులను వేయవలెను. అనంతరము అధర్మబలికి ఉత్తరభాగమున "గృహ్యాభ్యస్స్వాహా, అవసానేభ్యస్స్వాహా, అవసానపతిభ్యస్స్వాహా, సర్వభూతేభ్యస్స్వాహా, అను నాలుగుబలులను ప్రాక్సమాప్తిగా ఉంచవలెను. అధర్మబలికి దూరభాగమున కామబలిని, దానికితూర్పున అంతరిక్షబలిని దానికి తూర్పుభాగమున "యదేజతిజగతి" యనుమంత్రముచే బలిని, ఉంచి ధర్మబలికి దక్షిణపు దిక్కున పృథివ్యాది పదిబలులను ప్రాక్సమాప్తిగాంచిన [illegible] ను. పృథివ్యాది బలుల దక్షిణమున అపసవ్యముగా పితృబలిని, సవ్యముగా రౌద్ర

బలిని ఉంచి అపసవ్యముగా పితృబలికిని, సవ్యముగా రౌద్రబలికిని పరిషేచనము చేయవలెను.

పంచయజ్ఞములు.

తతో౽గ్రదానం త్వథదేవయజ్ఞో మహాన్ ప్రసవ్యేనచదక్షిణస్యాం।
అగ్నేశ్చ భూమ్యాం పితృయజ్ఞ ఉక్తస్సవ్యేనచోదగ్దిశిభూతయజ్ఞః॥
మనుష్యయజ్ఞస్సునివీతినైవ బ్రాహ్మ * ణానాం సనకాదయస్స్యుః
సవ్యేన కార్యస్త్వతిదానతుల్యాద్వ్యాఖ్యాతృభిః కైశ్చిదుదీరితం హి

అనంతరము అగ్రదానముచేసి, దేవయజ్ఞమును చేసిన తర్వాత అగ్నికి దక్షిణదిక్కున అపసవ్యముగా పితృయజ్ఞమును చేసి, అగ్నికి ఉత్తరభాగమున సవ్యముగా భూతయజ్ఞమును చేసి నివీతియై మనుష్యయజ్ఞమును చేయవలెను. సనకాదులు ఈ మనుష్యయజ్ఞమునకు దేవతలు అని తెలిసికొనవలెను. మనుష్యయజ్ఞము, దానతుల్యము అగుటవలన సవ్యముగా చేయవలెనని వ్యాఖ్యాతలు అగు కొందరు చెప్పుచున్నారు.

ఆదౌ విన్యస్య పంచయజ్ఞేష్వథాంతే
వృష్టిః ప్రోక్తాన్యేషు కార్యేషు సవ్యః।
స్థాలీపాకే వైశ్వదేవే జపాదౌ
పిత్ర్యో హోమస్సవ్యతో నాపసవ్యాత్॥౩౮॥

పంచయజ్ఞముల ఆద్యంతములయందు ద్వ్యావృత్తులు చెప్పబడెను. ఇతరకర్మలయందు చెప్పబడలేదు. స్థాలీపాక వైశ్వదేవ జపాదులయందు చేయబడు పిత్రాహుతి సవ్యముగా చేయవలెను గాని అపసవ్యముగా చేయకూడదు.

ఏవం సాయం చాపి రాత్రాంతమేవే
త్యుక్త్వా నోచేద్ధోమమైవాహ సోపా॥
అగ్రదానం పంచయజ్ఞాంశ్చ కుర్యా
న్నక్తం చేదప్యేకకాలోద్భవో వా॥౩౯॥

సాయంకాలవైశ్వదేవము అగ్రబల్యంతము మాత్రము చేయవలెనని కొందరు చెప్పుచున్నారు. మరికొందరు హోమమును, వైహాయసబలిని, చేయవలెనని చెప్పుచున్నారు. అగ్రదానము, పంచమహాయజ్ఞములు రాత్రియందు కూడ చేయవచ్చును. సాయంప్రాత ర్వైశ్వదేవములు అపకర్షచేసి ఒకకాలమునందు చేయకూడదు

* బ్రాహ్మణా సనకాద్యాస్స్యు రితి పాఠాంతరం

పాకాద్యా తిథ్యంత కృద్వైశ్వదేవ
స్సాయం ప్రాతి ర్భార్య ఔపాసనాగ్నౌ
కర్తర్య స్సాన్నిధ్యే గృహాం ప్రోషితోపి
తద్వా చాన్యైః కారయే న్నందిరేతు॥ ౮౦౦।

పాకాదియు, ఆతిథ్యంతము అగు వైశ్వదేవమును ప్రతిదినమునందు సాయంప్రాతః కాలములయందు ఔపాసనాగ్నియందు చేయవలెను. యజమానుడు ప్రవాసమునందు న్నపుడు పత్ని అన్యులచే గృహమునందు చేయించవచ్చును.

ఆచార్యైశ్చె వ్రా క్తధర్మాఖ్య సూత్రా
దుక్తం "చార్యాః ప్రయుతా వైశ్వదేవే"
ఇత్యారభ్య హ్యతిథ నేవ చాగ్రే
భోజయే దిత్యంతకం వైశ్వదేవం॥౮౦౧।

"ఆర్యాః ప్రయతా వైశ్వదేవే" ఆప-ధ-౨-౩ ౧॥ అనునది మొదలు "అతిథీ నేవ చాగ్రే భోజయేత్" ఆప-ధ-౨-౪-౧౦॥ అనునంతవరకు ఆచార్యునిచే వైశ్వదేవము చెప్పబడినది.

ప్రవాసమందు వైశ్వదేవము.

లౌకాగ్నౌ చానాహితాగ్నివి ప్రవాసీ
కుర్వీతా గ్రం పంచయజ్ఞా నహోమ్యం।
ఉష్ణే భస్మ న్యాహితాగ్ని స్త్వ నగ్నిః
కుర్వీతా గ్నౌ లౌకికే వైశ్వదేవం॥ ౮౦౨॥

అనాహితాగ్నియు, ప్రవాసియు, వైశ్వదేవమును, పంచమహాయజ్ఞములను, అగ్రదానమును లౌకికాగ్నిలో చేయవలెను. హోమార్హముకానిది ఉష్ణభస్మహోమము చేయవలెను. విచ్ఛిన్నాగ్నియగు ఆహితాగ్ని వైశ్వదేవము లౌకికాగ్నిలో చేయవలెను.

రోగో పవాసాది పరాన్న భోజనా
ద్యాపత్సు సత్స్వప్యశనం ప్రయత్నతః॥
కర్తవ్య మేవాహని సాయ మన్వహం
స్యా ద్వైశ్వదేవం త్వథ పంచచాధ్వరాః॥ ౮౦౩॥

కుర్వీతనోచేద్య దిపక్వమన్నం ఫలానిమూలా న్యథ తం
దులాది। యథాధికారంజుహుయాచ్ఛ్రపహ్నౌ జలంచతే
వ స్త్వపిచాగ్న్యభావే, ౪౦౪॥

తా॥ ఉ-పవాసము.పరాన్న భోజనము మొదలగు ఆపదలయందు ప్రయత్నపూర్వకముగా అన్నమునుండి సాయంప్రాతఃకాలములయందు వైశ్వదేవమును పంచమహాయజ్ఞములను చేయవలెను. పక్వాన్నము సంభవము కాకపోతే ఫలమూలు దుంపలు తండులాదికము మొదలగు వస్తువులను యథాధికారముగా అగ్నియందు హోమము చేయవలెను అగ్నిలేకపోయిన యెడల ఉదకమును గాని ఫలాది పదార్థములను గాని ఉదకమందు హోమము చేయవలెను.

ఇమమేవార్థమన్యత్రస్పష్టం శిష్టా రుదాహృతం
"పక్వాభావే ప్రవాసేచ తండులా నోషధీస్తువా। ౪౦౫॥
పయోదధి ఘృతంవాపి కందమూల ఫలానివా।
యోజయేద్దేవయజ్ఞాదౌ జలంవా సక్తువాజలే। ౪౦౬॥

పూర్వోక్తప్రకారముగా గ్రంథాంతరములయందు శిష్టులు స్పష్టముగా చెప్పియున్నారు. పక్వాన్నము సంభవము కాకపోయినపుడును, ప్రవాసమునందును, బియ్యము ఓషధులు, పాలు, పెరుగు, నెయ్యి, కంద, దుంపలు, ఉదకము, సక్తు, పిండి మొదలగు పదార్థములు వైశ్వదేవమునందు ఉపయోగించవచ్చును. అగ్నిలేకపోయినయెడల ఉదకమునందు హోమము చేయవచ్చును.

వైశ్వదేవావశ్యకత

వైశ్వదేవావశ్యకత్వమాహ శాతాతపోమునిః।

శాతాతపముని వైశ్వదేవము అవశ్యముగా చేయవలెనని చెప్పియున్నాడు.

"వైశ్వదేవ విహీనాయే అతిథ్యేన వివర్జితాః।
సర్వేతేవృషలాజ్ఞేయాః ప్రాప్తవేదా అపిద్విజాః। ౪౦౭॥

వైశ్వదేవహీనులు, అతిథ్యవర్జితులు అగు ద్విజులు సాంగవేదసంపన్నులయినను శూద్రులు అగుచున్నారు. అని ఎఱుంగవలెను.

ఉక్తంచ భగవద్గీతాస్విమమేవార్థముత్తమం ॥౪౦౮॥

"ఇష్టాన్భోగాన్హివోదేవా యజ్ఞభావితాః

తైర్దత్తానప్రదాయైభ్యో యో భుఙ్క్తే స్తేన ఏవ సః। ౪౦౯॥
యజ్ఞశిష్టాశినస్సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః।
భుంజతే తేత్వఘం పాపా యే పచంత్యాత్మకారణాత్। ౪౧౦॥

యజ్ఞభావితులగు దేవతలు మీకు ఇష్టములగు సమస్తభోగములను ఇచ్చుచున్నారు. దేవతలచే నివ్వబడిన ఆభోగములను దేవతలకు పెట్టక ఎవ్వడు భుజించునో అతడు దొంగయగును. యజ్ఞశేషమును భుజించువారలు సర్వపాపములవలన విముక్తిని పొందుదురు. ఎవరు తమకై వండుకొనుచున్నారో వారలు పాపమును భుజించుదురు. అని స్పష్టముగా భగవద్గీతలయందు శ్రీకృష్ణభగవానుడు చెప్పియున్నాడు. అందువలన వైశ్వదేవము అవశ్యముగా చేయవలెను.

యజ్ఞోపవీతీ జుహుయాత్స్వదేవ తీర్థేన చోత్తానకరేణ చా
న్నం। తద్వైశ్వదేవాదిషు హస్తసాధ్య హోమేషు స
ర్వేష్వపి తండులాదీన్। ౪౧౧॥

హస్తసాధ్యహోమములగు వైశ్వదేవాది సమస్తకర్మలయందు అన్నమునుగాని, తండులాదికమునుగాని, యజ్ఞోపవీతియై ఉత్తానహస్తుడై దేవతీర్థముతో హోమమును చేయవలెను.

బలులను స్వయముగా తీసివేయకూడదు

వైశ్వదేవబలీనాం తు న దోషో దర్శనే క్వచిత్।
స్వయముద్ధరణే దోష స్తస్మాదన్యైస్తు కారయేత్। ౪౧౨॥

వైశ్వదేవబలులను చూచిన దోషములేదు. బలులను స్వయముగా తీయగూడదు. ఇతరులచే తీసివేయించవలెను.

అనుద్ధృత్య బలీనశ్నన్ ప్రాణాయామాంష్షడాచరేత్॥
స్వయముద్ధరణే చేత్తు ప్రాజాపత్యం సమాచరేత్। ౪౧౩॥

బలులను ఎత్తకుండా భుజించినయెడల ఆరు ప్రాణాయామములను చేయవలెను. స్వయముగా బలులను ఎత్తినచో ప్రాజాపత్యమును చేయవలెను.

నిత్యశ్రాద్ధం బలీన్ దద్యాన్నైవ పాత్రాంతరే క్వచిత్।
ఉద్ధృత్యాగ్నౌ విప్రాన్నం క్షిపేద్వా పరిసద్మనాం। ౪౧౪॥

[illegible] భూమిమీదనే బలులను ఉంచవలెను. పాత్రాంతరమునందు

ఉంచకూడదు. బలిని ఎత్తి ఆవులకుగాని బ్రాహ్మణులకుగాని ఉదకములయందుగాని ఉంచవచ్చును. లేదా ఇంటిమీదను వైనను వేయవచ్చును.

బ్రహ్మయజ్ఞ కాలము

ప్రాతస్స్నాత్వా కర్మసంధ్యాదికృత్వా।
శ్రౌతంస్మార్తం చాగ్నికృత్యం సమాప్య।
స్వాధ్యాయస్యాధ్యాపనాద్యంత్రిగేహా।
యోగక్షేమం శిష్యసర్వం తదూర్ధ్వం॥ ౮౧౬॥

యోబ్రహ్మయజ్ఞె నచ యక్ష్యమాణః ప్రాచ్యామురీ
చ్యామపరాజితాయాం। గ్రామాద్దిశిస్థ హ్రదకూపవా
పీనదీ తటాకాదయుపనయంత్రి। ౮౧౭॥ సంత్యంత్రగత్వా
విధినాద్వితీయ స్నానంచ మాధ్యాహ్నిక మత్రకృత్వా
గృహ్యాంతరోక్త స్మృతిషూది తత్వా తత్స్నానాత్పరం
బ్రహ్మముఖంచ కుర్యాత్। ౮౧౮॥

ప్రాతస్స్నానానంతరము సంధ్యావందనమును చేసికొని, శ్రౌతస్మార్తాగ్నిహోత్రములను చేసి, శిష్యులకు వేదమును చెప్పి, గృహమునందు యోగక్షేమములను కనుగొనినపిమ్మట బ్రహ్మయజ్ఞమును చేయువాడై, గ్రామమునకు తూర్పుదిక్కునగాని, ఉత్తరదిక్కునగాని ఉన్నకూపము, దిగుడుబావి, చెఱువు, నది మొదలగువానియందు యథావిధిగా మధ్యాహ్నిక స్నానమును చేసి, మాధ్యాహ్నిక సంధ్యావందనానంతరము బ్రహ్మయజ్ఞమును చేయవలెను. గృహ్యాంతరములయందును, ధర్మశాస్త్రములయందును, మాధ్యాహ్నికస్నానానంతరము బ్రహ్మయజ్ఞము చేయవలెనని చెప్పబడి యున్నది.

బ్రహ్మయజ్ఞవిధి

అప్సుస్నాత్వాగమ్య యజ్ఞోపవీత
భూత్వావిప్రోధౌతశుద్ధాంబరస్సన్।
ప్రాగాసీనో బ్రహ్మయజ్ఞేనయక్ష్య
ఇత్యాచార్యా త్రోదకం స్పృశ్యదోర్భ్యాం। ౮౧౯॥
విద్యున్మంత్రేణాథ శుద్ధోదకైస్త్రి

రాచామేదితిత్యాది వ్యాహృత్యపర్శనాంతం।
కృత్వా కృత్యాక్త్వాచమనంచ సవ్యే
పాదేపాదం దక్షిణం స్థాప్యతస్మిన్। ౪౮॥
జానున్యుత్తానం కరం స్థాప్యతస్మి
న్నాప్రాగగ్రే ద్వేతే పవిత్రేనిధాయ।
ప్రాంచంసవ్యంచం దక్షిణం స్థాప్యహస్త
మోమిత్యుక్త్వా వ్యాహృతీ స్త్రిరుక్త్వా॥ ౪౯॥
దేవ్యాఃపాదం పాదముక్త్వార్ధమర్ధం
తూక్త్వా సర్వాంచా విరామంజపిత్వా।
ప్రాగగ్రా నాస్తీర్య దర్భాన్ బహూంశ్చ
తేషూపస్థాఖ్యాసనంత ద్వివేశమం। ౫౦॥
సవ్యేపాదే దక్షిణం స్థాప్యచోరుం
సవ్యేహ్యూరౌ దక్షిణం స్థాప్యపాదం।
ఏవంరూపోపస్థ సంజ్ఞాననేస్మి
న్నాప్రాగాస్య స్స్వాధ్యాయ మత్రారభేత। ౫౧॥

యజ్ఞోపవీతియై దర్భాదులయందు స్నానముచేసి, ఆచమనముచేసి, ఆరవేసిన ధౌతవస్త్రమును ధరించి, ప్రాఙ్ముఖముగా నాసీనుడై "బ్రహ్మయజ్ఞేనయక్ష్యే" అని సంకల్పించి, "విద్యుదసి విద్యమేపాప్మాన మృతాత్సత్యముపైమి" అనుమంత్రముచే ఉద కోపస్పర్శనముచేసి, కృత్వాచమనమును చేసి, వామపాదమునందు కుడిపాదమును ఉంచి, కుడిమోకాలిమీద వెల్లకిలగానుంచిన వామహస్తమునందు రెండుపవిత్రములను ఉంచి దానిమీద కుడిచేతిని ప్రాఙ్ముఖముగా బోర్లించి, "ఓంభూర్భువస్సువః" అనివలికి గాయత్రిని ముందుగా ప్రతిపాదమునందును ఆపిచెప్పి, రెండవమారు అర్ధర్చగాచెప్పి, మూడవపర్యాయము అవిరామముగా గాయత్రీమంత్రమును అంతయుచెప్పి, ప్రాగగ్రములుగా వేయబడిన దర్భలయందు ఉపస్థాసనముచేసి కూర్చొని, స్వాధ్యాయమును ప్రారంభింపవలెను. ఉపస్థాసనము ఎట్లుచేయవలెనగా వామపాదముమీద కుడితొడ నుంచి ఎడమతొడమీద కుడిపాదము నుంచిన అది ఉపస్థాసనము అనబడును.
(అనగా స్వస్తికముచేసి కూర్చొనుట)

స్వాధ్యాయస్వరూపము

అధ్యేతృభిః పితృ పితామహతత్పితామ
హాద్యైః క్రమాధ్యయన పాఠపరంపరాయత్।
స్వాధ్యాయ ఇత్యభిహితం హితమస్తకర్మా
నుష్ఠాన కారణవిధావుపయోగితత్వాత్। ౨౨౩॥

పితృపితామహ ప్రపితామహాదుల అధ్యయన పాఠపరంపరను స్వాధ్యాయమని పేరు. అదియే సమస్తకర్మానుష్ఠానమునకు ఉపయోగించును.

అధ్యేతవ్యం ప్రత్యహం బ్రహ్మయజ్ఞే
స్వాధ్యాయం వై తద్యథాశక్తి కృత్స్నం
తత్రేషేత్వోర్జ ప్రభృత్యేవ కాండం
ప్రశ్నం సూక్తం చానువాకం యజుర్వా। ౨౨౪॥
అర్ధం వాధీయీత స్మృతిజ్ఞాపకేవి
సమ్యాన్వా హ త్రిర్నమో బ్రహ్మణేతి।
వృష్టిస్సంత్రే ణోదకం స్పృశ్యదోర్భ్యాం।
మాచమ్యాథో తర్పణం స్యాద్యతాసుః। ౨౨౫॥

ప్రతిదినమున బ్రహ్మయజ్ఞమునందు ఆస్వాధ్యాయమునంతను యథాశక్తిగా అధ్యయనము చేయవలెను. అందు ముందుగా "ఇషేత్వోర్జేత్వా" అనునది మొదలు ప్రతిరోజున ఒకకాండమునుగాని, ఒకప్రశ్నమునుగాని, ఒకసూక్తమునుగాని, ఒకఅనువాకమునుగాని, ఒకయజస్సునుగాని, ఒకయజురర్ధమునుగాని, జ్ఞాపకమున్నంతవఱకు ఆగకుండా చెప్పవలెను. అంతమునందు "ఓంనమో బ్రహ్మణే నమో అస్త్వగ్నయే" యను మంత్రమును ముమ్మారు ఉచ్చరించి, "వృష్టిరసి వృశ్చ మే పాప్మాన మృతాత్సత్యముపైమి" యనుమంత్రముచే ఉదకమును స్పృశించి ఆచమనము చేసినపిమ్మట ప్రాణాయామము చేసి, తర్పణమును చేయవలెను.

ఏవం కర్తుం నో సమర్థో యది స్యా
ద్గాయత్రీమేస్వాధ్యాయం త్వధీయీత విప్రః।
అంతర్గేహే మానసే నైవ వాహ
ర్నక్తం తిష్ఠన్వాశయానో వ్రజన్వా। ౨౨౬॥

పూర్వోక్త ప్రకారముగా చేయుటకు సమర్థులుకాని బ్రాహ్మణులు గ్రామము నందు తనగృహమునందే ఔపాసికముగా స్వాధ్యాయము పఠించవలెను. రాత్రిం బగళ్లయందు నిలచియైనను, శయనించియైనను, నడుచుచున్నవాడైనను స్వాధ్యాయ మును పఠింపవచ్చును.

దేశాన్వాస్థ్య శౌచభావం వినాప్సి
న్నానధ్యాయో బ్రహ్మయజ్ఞే కదాచిత్।
నిత్యాయస్తు బ్రహ్మయజ్ఞం త్వధీతే
పుణ్యా స్తేజస్వీ యశస్వీ ద్విజస్స్యాత్। ౮౨౮॥

దేశశోధము కలిగినప్పుడును, అశౌచములేనప్పుడును, గాక ఇతరసమయముల యందు బ్రహ్మయజ్ఞమునకు అనధ్యాయము లేదు. ప్రతిదినము బ్రహ్మయజ్ఞము చేయు ద్విజుడు పుణ్యాత్ముడు, తేజస్వి, కీర్తిమంతుడు అగును.

దేవర్షి పితృతర్పణము

బ్రహ్మాదయో త్రయేదేవాస్తా దేవాంస్తర్పయామిహి
సర్వాన్ దేవగణాంశ్చైవ దేవపత్నీశ్చసర్వశః। ౮౨౯॥
దేవపుత్రా దేవపౌత్రా న్భూర్దేవాంశ్చ భువస్సువః।
భూర్భువస్సువరిత్యేతాన్దేవాం స్సంతర్ప చేత్క్రమాత్॥
దేవతీర్థేనాంజలినా బహిర్వాప్యే వనితీర్థః॥

ఆదిమునందు చేసి "బ్రహ్మయజ్ఞాంగ దేవర్షి పితృతర్పణంకరిష్యే" యని సంక ల్పించి, బ్రహ్మాదయోయే దేవాస్తాన్దేవాన్ స్తర్పయామి, సర్వాన్ దేవగణాన్-మి, సర్వా దేవపత్నీస్త-మి, సర్వాన్ దేవపుత్రాన్-మి, సర్వాన్ దేవపౌత్రాన్-మి, భూర్దేవాన్-మి, భువర్దేవాన్-మి, సువర్దేవాన్-మి, భూర్భువస్సువర్దేవాన్-మి అని దేవ తీర్థముతో దేవతర్పణము చేయవలెను.

ద్వావంజలీనివీతీతు కృష్ణద్వైపాయనాదయః। ౮౩౦॥
యపవఋషయస్తాస్తాన్ఋషీం స్తర్పయామిహి। సర్వా
న్ఋషీన్ఋషిగణా న్ఋషిపత్నీంశ్చ సర్వశః। ౮౩౧॥ ఋషి
పుత్రా న్ఋషిపౌత్రా న్భూఋషీంశ్చ భువస్సువః, భూ
ర్భువస్సువ రిత్యేతా న్ఋషీం త్సంతర్పయే త్క్రమాత్॥

ప్రజాపతిం కాండఋషిం తర్పయామి స్వధప్రణామాత్।
సోమమగ్నించ తస్మై విశ్వాన్ దేవాన్ కాండఋషీన్ తథా॥
సాంహితీ ర్దేవతాశ్చోపనిషద స్తర్పయామిచ। యాజ్ఞికీ
ర్వారుణీ ర్దేవంస్యా ద్బ్రహ్మాణం స్వయంభువం। ౨౩౦॥
సదసస్పతి మిత్యేతాం స్తర్పయామీతి తర్పయేత్। ఇత్యే
వం యాజ్ఞికాః కేచిత్ప్రాహుః కుర్యుర్మనీషిణః। ౨౩౧॥

“కృష్ణద్వైపాయనాదయో యే ఋషయస్తాన్ ఋషీన్ స్తర్పయామి తర్పయామి స
ర్వాన్ ఋషీన్-మి తర్పయామి॥ సర్వాన్ ఋషిగణాన్-మి। ౨॥ సర్వా ఋషిపత్నీః-మి। ౨॥
స ర్వాన్ ఋషిపుత్రాన్-మి। ౨॥ సర్వాన్ ఋషిపౌత్రాన్-మి। ౨॥ భూఋషీన్-మి। ౨॥
భువఋషీన్-మి। ౨॥ సువఋషీన్-మి। ౨॥ భూర్భువస్సువఋషీన్-మి। ౨॥ ప్రజాప
తిం కాండఋషిం-మి। ౨॥ సోమం కాండఋషిం-మి। ౨॥ అగ్నిం కాండఋషిం-మి। ౨॥
విశ్వాన్ దేవాన్ కాండఋషీన్-మి। ౨॥ సాంహితీర్దేవతా ఉపనిషద-మి। ౨॥ యా
జ్ఞికీర్దేవతా ఉపనిషద-మి। ౨॥ వారుణీర్దేవతా ఉపనిషదః-మి। ౨॥ బ్రహ్మాణగ్గ్ స్వ
యంభువం-మి। ౨॥ సదసస్పతిం-మి। ౨॥ అని ఋషితీర్థముతో ఋషితర్పణము నిం రెండేసి
సార్లు చేయవలెను కొందఱు విద్వాంసులు కాండఋషితర్పణమును చేయవలె
నని చెప్పుచున్నారు. కొందఱు చేయుచున్నారు.

ప్రాచీనావీత్యంజలీం స్త్రీం స్త్రీం తోయైః సోమః పితృమాన్య
మః అంగిరస్వాన్ అగ్నిష్వాత్తా అథాగ్నిః కవ్యవాహనః॥
ఇత్యాదయో యేపి పరస్తాన్పిత్రాంశ్చ స్వధానమః।
సర్వాన్పితౄన్ పితృగణాన్ పితృపత్నీశ్చ సర్వశః। ౨౩౨॥
పితృపుత్రాన్ పితృపౌత్రాన్ స్యాః పిత్రాంశ్చ భువస్సువః।
భూర్భువస్సువరిత్యేతాం సర్వాన్ పిత్రాం స్స్వధానమః॥
తర్పయామీతిచోక్త్వాతు పితృతీర్థేన తర్పయేత్। ఇత్యం
యంజీవతాతోపి కుర్యాద్దైవ తర్పణ త్రికం। ౨౩౩॥

“సోమః పితృమాన్ యమోంగిరస్వాన్ అగ్నిష్వాత్తా అగ్నిః కవ్యవాహన ఇత్యాదయో
యే పితరస్తాన్ పిత్రౄన్ స్వధానమస్తర్పయామి। ౩॥ సర్వాన్ పితౄన్ స్వధానమస్త-మి। ౩॥ స
ర్వాన్ పితృగణాన్ స్వధానమస్త-మి। ౩॥ సర్వాః పితృపత్నీః స్వధా-మి। ౩॥ సర్వాన్ పితృ

పుత్రా-మి। ౩॥ సర్వాన్పితౄన్ పౌత్రాగ్-మి। ౪॥ భూఃపితౄగ్ స్త-మి। ౫॥ భువఃపితౄగ్ స్త-మి। ౬॥ సువఃపితౄగ్ స్త-మి। ౭॥ భూర్భువస్సువఃపితౄగ్ స్త-మి। ౮॥ అని ప్రాచీనావీతియై పిత్రుతీర్థముతో పితృతర్పణము చేయవలెను. దేవతర్పణమునందు ఒక అంజలిని, ఋషితర్పణమునందు రెండు అంజలులను, పితృతర్పణమునందు మూడు అంజలులను ఇవ్వవలెను. బ్రహ్మయజ్ఞాంగ దేవర్షిపితృ తర్పణములను జీవపితృడు సంయుతము చేయవలెను

నిత్యపితృతర్పణము

ప్రమీతతాతః పితరం పితామహం
  పితౄంశ్చ మాతౄః ప్రభృతీశ్చతిస్రః।
మాతామహం స్త్రీం స్తుతదేవమాతా
  మహ్యాదితిస్తోత్రచ తర్పయేత్పితౄన్। ౭౭౦॥
పత్నీసుత భ్రాతృపితృవ్య మాతులాం
  స్తద్భార్యకాం స్త్రీః దుహితౄస్స్వసౄరపి।
తథైవ దౌహిత్రక భాగినేయకౌ
  పితృష్వసౄర్మాతృసహోదరీశ్చతాః। ౭౭౧॥
సభర్తృకాస్స్వశ్వశురం గురుం తథా
  ౧ పత్న్యాదియుక్తం విధివచ్చ తర్పయేత్।
నిష్పీడ్య వస్త్రం ధృతిమద్విభూతికో
  వ్రాతాపి మాధ్యాహ్నిక ౨ కృత్యగ్రహం విశేత్। ౭౭౨॥

తండ్రి, పితామహుడు, ప్రపితామహుడు, తల్లి, పితామహి, ప్రపితామహి, మాతామహుడు, మాతుఃపితామహుడు, మాతుఃప్రపితామహుడు, మాతామహి, మాతుఃపితామహి, మాతుఃప్రపితామహి, ఆత్మపత్ని, సపత్నీకులగు సుతులు, భ్రాతలు, పినతండ్రి పెదతండ్రులు, మేనమామలును, కూతురు, తోబుట్టువులు, దౌహిత్రుడు, మేనల్లుడు, సభర్తృకలు అగు తండ్రితోబుట్టువుల్లకును, తల్లితోబుట్టువులకును పత్నీయుతుడు అగు మామకును, గురువునకును, మృతపితరుడు యథావిధిగా తర్పణము చేసి, వస్త్రమునుపిండి, ధృతికను విభూతిని ధరించి, గృహమునకు వెళ్లవలెను. తర్పణానంతరము మాధ్యాహ్నికసంధ్యావందనాదికమును చేసికొనవచ్చునని కొందఱిమతము.

---

౧ పత్నీయుతం (ద్విత) పుత్ర అన్నదేడి ఇతి పాఠాంతరం ౨ కృత్యమథచ రతితిపాఠాంత

స్నాత్వా వైశ్వదేవం గృహదేవతార్చనం
హ్యాభ్యాగతానా మతిథేశ్చపూజనం
అభ్యాగతా జ్ఞాత చరామనోహరా
అజ్ఞాతగోత్రో తిథిరాగతోహఠాత్, ౮౮౩॥

* ఇంటికివచ్చి, వైశ్వదేవమును చేసినతర్వాత దేవతార్చనముచేసి, అభ్యాగతులను అతిథులను పూజించవలెను. అజ్ఞాతులగువారు అభ్యాగతులనియు, భోజనసమయమున హఠాత్తుగా వచ్చిన అజ్ఞాతగోత్రుడగు వతడు అతిథి అనియు చెప్పబడుదురు.

ఉపనయన కాలము

గర్భాష్టమేష్వితిప్రోక్తమాచార్యైస్తైవతత్రతు।
జన్మతఃపంచమేషష్ఠే సప్తమేవ్యోపనాయనం ॥౮౮౮॥
కర్తవ్యంబ్రాహ్మణస్యేతి సూత్రార్థస్సముదాహృతః ।
రాజ్ఞస్తునవమాదూర్ధ్వందశమాద్వాత్పరంవిశః ॥౮౮౯॥
ఆచార్యస్యమతంచేదం తతోనుమతంస్మృతం ।
"బ్రహ్మవర్చసకామస్య కార్యంవిప్రస్యపంచమే ।
రాజ్ఞోబలార్థినష్షష్ఠే వైశ్యస్యేహార్థినోష్టమే" ౮౮౬
"వటుఃపటుతరప్రజ్ఞాశాలీచేద్బ్రహ్మవర్చసం
అపేక్ష్యపంచమేవర్షేషష్ఠేవాసప్తమేపివా" ॥౮౮౭॥
ఇతిగృహ్యాంతరంబ్రహ్మవర్చసంనవమేస్మృతం ॥౮౮౮॥
కశ్యపేనాథదశమాదూర్ధ్వంకామ్యంచమధ్యమం।
నీచంత్రయోదశాదూర్ధ్వంపతత్యూర్ధ్వంతుషోడశాత్ ॥౮౮౯॥
నప్రాయశ్చిత్తమేతావత్పర్యంతంతూర్ధ్వమేవహి,
ఉద్దాలకోదితప్రాయశ్చిత్తంకృత్వోపనాయయేత్ ॥౮౯౦॥
ప్రాయశ్చిత్తమకృత్వైవనకుర్యాదుపనాయనం ॥౮౯౧॥

* జన్మాది ఏదవ సంవత్సరము నందుగాని, ఆరవ సంవత్సరము నందుగానిఏడవసంవత్సరమున గాని, బ్రాహ్మణునకు ఉపనయనము చేయవలెనని "గర్భాష్టమేషుబ్రాహ్మణము

నయీత" ఆప-గృ-౧౦-౨॥ యను సూత్రమున కర్థము చెప్పబడినది. క్షత్రియునకు ఏకాదశ వర్షమాదూర్ధ్వము ఉపనయనము చేయవలెననియు, వైశ్యునకు దశమాదూర్ధ్వము చేయవలెనని యు, ఆపస్తంబమతము. వేదాధ్యయనజన్య జ్ఞానాది ప్రకర్షకృత తేజఃకాముడగు బ్రాహ్మణునకు ఐదవ సంవత్సరమునందును వాస్త్యశ్వాదిరాజ్యబలార్థియగు క్షత్రియునకు ఆరవ సంవత్సరమునను బహుకృష్యాదిచేష్టార్థియగు వైశ్యునకు ఎనిమిదవ సంవత్సరమునను ఉపనయనము చేయవలెనని మనువు మతము. పటుతర గొప్ప మేధాశాలి అయినచో బ్రహ్మవర్చస కామునకు లేకపోయిన ఐదవ సంవత్సరమున గాని, ఆరవసంవత్సరమున గాని, ఏడవసంవత్సరమున గాని, ఉపనయనము చేయవలెనని గృహ్యాంతరములయందు చెప్పబడియున్నది. బ్రహ్మవర్చసకాముడగు వానికి తొమ్మిదవ సంవత్సరమున ఉపనయనము చేయవలెననియు, దశమ సంవత్సరాదూర్ధ్వము చేయబడు కామ్యోపనయనము మధ్యమము అనియు, పదమూడవయేడు దాటిన పిదప చేయబడు ఉపనయనము అధమమనియు, పదునారవ యేడు దాటిన పిదప ఉపనయనము చేసినయెడల పతితుడగుననియు, కాశ్యపుడు వ్రాసియున్నాడు. పదునారవ సంవత్సరము దాటునంతవరకు అనుపనీతప్రాయశ్చిత్తము చేయనక్కరలేదు. షోడశవర్షములు నిండిన తర్వాత ఉద్దాలకునిచే చెప్పబడిన అనుపనీత ప్రాయశ్చిత్తమును చేసి ఉపనయనమును చేయవలెను గాని, ప్రాయశ్చిత్తము చేయక ఉపనయనము చేయకూడదు.

ఉపనయనప్రాయశ్చిత్తము

మాసౌ ద్వౌ సహ యావకేనపయసా మాసం తు
పక్షం నయేత్ క్షౌద్రేణాష్టదినం ఘృతేన షడహం చ్ఛాయా
స్థితేనాంభసా త్రీంశ్చాపి తిష్ఠేదహాన్నరశనం బాహ్యే
తదుద్దాలకప్రోక్తం, చేత్యుపనాయనప్రకరణే గృ
హ్యాంతరేషూదితం ॥౮౫॥

రెండు మాసములు యావక భక్షణమును, అనంతరము ఒకమాసము పయోభక్షణమును, తర్వాత ఒకపక్షము మధుభక్షణమును, అనంతరము ఎనిమిది దినములు ఘృతభక్షణమును, పిదప ఆరుదినములు నీడయందున్న చల్లని ఉదకము భక్షించుటయు, పిమ్మట మూడుదినములు రాత్రిభోజనము చేసి బాహ్యప్రదేశమునందు ఉండుటయు, ఉద్దాలకప్రోక్తప్రాయశ్చిత్తమని గృహ్యాంతరమందు చెప్పబడియున్నది.

ఉపనయనమాసములు

వసంతో గ్రీష్మశరదౌ వర్ణత్రయాణాం క్రమశ స్స్మృతాః

ముఖ్యా మాఘాదిమాః పంచ మాసంతో ఇతి కేచన॥౧౫౦॥

బ్రాహ్మణునకు సంవత్సరము వసంతఋతువు ఉపనయనమునకు యోగ్యమనియు, క్షత్రియునకు గ్రీష్మఋతువు అర్హమనియు, వైశ్యునకు శరదృతువు శుభమనియు, చెప్పియున్నది. మాఘాది పంచకము ముఖ్యమని కొందఱు చెప్పుచున్నారు.

అనుపనీతప్రాయశ్చిత్తము

పూర్వేద్యు రాచార్య ఉపాత్తశిష్య స్స్నాత స్సభార్య

స్సమలంకృతాంగః। పుణ్యాహ నాందీముఖ కృత్స్వయం

హి కృచ్ఛ్రైస్త్రిభి శ్శిష్య సువర్ణ ధాన్యైః।౧౫౧।

నిర్వాపయిత్వోపనేతృ యోగ్యతా సిద్ధ్యై పవిత్రీ

కృత గాత్రవాం స్తతః। కృచ్ఛ్రైస్త్రిభి శ్శిష్య శరీర

శోధనం బ్రాహ్మ్యం గ్రాహయితుం చ కారయేత్॥

ఉపనయన పూర్వదినమున మంగళస్నాతుడును, అలంకృతుడును, పత్నీసహితుడును, అగు ఆచార్యుడు శిష్య సహితుడై పుణ్యాహవాచనము నాందీశ్రాద్ధమును చేసి, ఉపనేతృయోగ్యతాసిద్ధికొఱకు కృచ్ఛ్రత్రయముచే పవిత్రుడై గాయత్ర్యుపదేశార్హతకొఱకు శిష్యునకు గూడ కృచ్ఛ్రత్రయము చే శరీరశుద్ధిని చేయవలెను.

అచ్ఛిన్న కౌపీన ధృతస్య తద్వటోః

కర్తవ్య ముక్తం నవ తంతు ధారణం।

పరంపరా ప్రాప్త కులాధిదేవతా

సంస్థాపనం కార్య మథాపరేహ్న్యపి।౧౫౨॥

చౌలం కృతం నో యది పూర్వకాలే,

చౌలం చ కృత్వోపనయేత నో చేత్

జాతా వ్యతీతా న్యఖిలాని యాని

క్రమేణ కార్యాణ్యఖిలాని తాని॥౧౫౩।

నూతన కౌపీన ధారియగు వటువునకు నవతంతువును వేసి వంశాచార ప్రాప్తకులదే

వహ్నిప్రతిష్ఠ చేసి, పరదినమునందు ఉక్తకాలమునందు చౌలము చేయబడనిచో చౌలమును చేసి, ఉపనయనము చేయవలెను. జాతకర్మాదిచౌలాంతములగు కర్మలు తత్తదుక్తకాలములయందు చేయనిచో అజాతకర్మాదికర్మలను చేసి ఉపనయనము చేయవలెను.

పాహిత్రయోదశహోమము

పూర్వోక్త కర్మకరణే హ్యధికారసిద్ధ్యై
పాహిత్రయోదశ ఘృతాహుతి హోమమత్ర
కృత్వా వ్యతీత జననాద్యఖిల క్రియాశ్చ
కృత్వోపనయన ముశంతి విధింవిధిజ్ఞాః ॥౭౮॥

పూర్వోక్తజాతకర్మాదికర్మలను చేయుటకు అధికారము కలుగుటకై పాహిత్రయోదశహోమమును చేసి, అతీతములగు జాతకర్మాదికర్మలను చేసి, ఉపనయనము చేయవలెనని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు.

ఉపనయనము

పరేద్యు రాచార్య వటూ సుమంగళ
స్నాతౌ చ భూత్వా సమలంకృతౌ తతః।
కటే కుమారం హ్యుపవేశ్య దక్షిణే
హ్యాసీన ఇత్యుత్తరత స్స్వయం తతః ॥౭౯॥
ఇమం వటుం కాశ్యప మాని గోత్రం
యజ్ఞేశ శర్మాణ మిహోపనేష్యే।
సంకల్ప్య చౌలం కృత వేదికాయా
మగ్ని ప్రతిష్ఠాపన మత్రకుర్యాత్ ॥౮౦॥

ఉపనయన దినమున ఆచార్యుడు మంగళస్నానము చేసి అలంకరించుకొనిన వాడై మంగళస్నాతుడు అలంకరించుకొనినవాడు అగు వటువును తనకుదక్షిణభాగమున కూర్చుండబెట్టి "ఇమంకాశ్యపసగోత్రంయజ్ఞేశశర్మాణముపనేష్యే" అని సంకల్పించి అలంకృత వేదికయందు అగ్నిప్రతిష్ఠాపనము చేయవలెను.

బధ్వా కుమారస్య చ కంకణం త
త్కర్మాంగ తద్బ్రాహ్మణ భోజనం స్యాత్ ।

తై ర్బ్రాహ్మణై ర్బహుభి శ్శుచిమంత్రవద్భి
శ్చైవా శిషాం వాచన మాచరంతి ॥౨౬౧॥

అనంతరము వటువునకు కంకణమును కట్టి కర్మాంగమగు అభ్యుదయ శ్రాద్ధమునం దు భుజించినట్టియు, శుచులు, వేదవేత్తలు అగు బ్రాహ్మణులవలన ఆశీర్వాదమును పొం దవలెను.

అభ్యుదయశ్రాద్ధము

బ్రాహ్మణా న్భోజయిత్వేతి యత్ర యత్రో పదిశ్యతే ।
తత్ర తత్రా భ్యుదయిక శ్రాద్ధ మిత్యవగమ్యతే ॥౨౬౨॥
సర్వార్థ కర్మ కర్మభ్యః పూర్వేద్యు స్సద్య ఏవవా। బ్రా
హ్మణా న్భోజయే దష్టౌ హిరణ్యేనా దనేనవా ।౨౬౩।
ఇత్యయం గౌణపక్ష స్స్యా న్ముఖ్యో ద్వావింశతి ర్ద్విజాః
తదా భ్యుదయిక శ్రాద్ధం వక్ష్యామ స్తూ త్తరత్రహి॥
ఆశిషోవాచయిత్వేతి పుణ్యాహం కర్మణస్స్మృతం। తత్క
ర్మ సర్వే జానంతి గృహ్యజ్ఞా యాజ్ఞికా ద్విజాః ॥౨౬౪॥
శుచీ న్మంత్ర వత స్సర్వ కృత్యేషు భోజయే దితి,
ప్రాహా చార్యః కేషు చిదా దా వంతేషు కేషుచిత్ ।౨౬౫।
చౌలో పనయనా న్నాది ష్వాదా బ్రాహ్మణ భోజనం।
ఉదీరితం కుమారాణాం శేష భోజన సిద్ధయే ।౨౬౬॥

ఎచ్చటెచ్చట "బ్రాహ్మణాన్భోజయిత్వా" అని చెప్పబడునో అచ్చటచ్చట అ భ్యుదయిక శ్రాద్ధము చేయవలెనని తోచుచున్నది. సమస్త శుభకర్మలయందు పూర్వదిన మున గాని, తత్కాలమునగాని, ఎనమండుగురు బ్రాహ్మణులను నిమంత్రించి, అన్నముతో గాని, హిరణ్యముతోగాని, అభ్యుదయిక శ్రాద్ధమును చేయవలెను. అభ్యుదయిక శ్రాద్ధము నందు ఇరువది ఇద్దరు బ్రాహ్మణులకు పెట్టుట ముఖ్యపక్షము. ఎనమండుగురు బ్రాహ్మ ణులకు పెట్టుట గౌణపక్షము. అభ్యుదయిక శ్రాద్ధము ముందు సవిస్తరముగా చెప్ప బడును. "ఆశిషోవాచయిత్వా" అనుటవలన చెప్పబడుకర్మణఃపుణ్యాహ వాచనమును, గృహ్యవిదులగు యాజ్ఞికులందరు ఎఱుగుదురు."శుచీన్మంత్రవతస్సర్వకృత్యేషుభోజయేత్"

అని కొన్ని కర్మల ఆదియందును, కొన్నికర్మలఅంతమందును, ఆపస్తంబాచార్యులు చెప్పి యున్నారు. చౌలము, ఉపనయనము, అన్నప్రాశనము, మొదలగు కర్మలయందు కుమార వటువులకు శేషభోజనము, బ్రాహ్మణభోజనము చెప్పబడినది.

యజ్ఞోపవీతధారణకాలము

యజ్ఞోపవీతం త్విత వాచయే ద్వటుం
యజ్ఞోపవీతం ఖలు ధారయేదిహ।
కేచి చ్ఛివస్వామి మతానుసారిణః
కుర్యుః పురస్తా చ్ఛమి న్నిధానతః॥౪౬॥

"యజ్ఞోపవీతం" అను మంత్రమును వటువుచే చెప్పించి యజ్ఞోపవీతమును ధరింప చేయవలెను. శివస్వామి మతానుసారులగు కొందఱు సమిదాధానమునకు పూర్వ యజ్ఞోపవీతధారణమును చేయించుచున్నారు.

భోజనా చమనే స్వాధ్యాయే చ యజ్ఞోపవీ త్యభూత్
ఇత్యా చార్యః ప్రాహ తస్మా ద్యజ్ఞోపవీత ధారణం॥౪౭॥
ప్రాగ్భోజనా ద్భోజ ఏవ సదాచారాచ్చ నిశ్చితం।
యజ్ఞోపవీతినం చైకం కుమారంభోజయే త్పృథక్। ౪౮॥

"భోజనఆచమనేస్వాధ్యాయేచ యజ్ఞోపవీతీస్యాత్" ఆప-ధ-౧-౧౫-౧॥ అని ఆపస్తంబుడు చెప్పుట వలన భోజనాత్పూర్వమందు యజ్ఞోపవీతమును ధరించుట మంచిది అగుటయేగాక శిష్టాచారము వలన కూడ నిశ్చయింపబడినది. యజ్ఞోపవీతి ధారియగుకుమారుని వేఱుగా భుజింపచేయవలెను.

కుమారభోజనము

అన్నా ద్యశేషో చిత భోజ్య పూరితం
పాత్రం చ గాయ త్ర్యభిమంత్రితా శనం।
ఆపోశనే నాహుతి పంచకై ర్యుతం
తం భోజయేచ్చోదర పూరణం యథా ॥౪౯॥
తత్రా శిషో వాచయిత్వా కుమారం భోజయేదితి।
మదా చా ర్యేణ చోక్తత్వా న్మ మాత్రా సహభోజనం॥

మాత్రా సహైవాశనమత్ర నాస్త్యతా
చార్యేణనోక్తం నతు సర్వ సమ్మతం!
శాస్త్రార్థ మస్తీతి వదంతి యే ద్విజా
స్తే చానభిజ్ఞాం ధ పరంపరాహి ॥౪౭ ॥
వటోశ్చ మాత్రా సహభోజనం మదా
ప స్తంబ సూత్రే తు తథా శ్వలాయనే,
సూత్రేష్వనుక్తం హి తతో నమ్మతం
శిష్టై శ్చ వృద్ధై రపి సూత్ర వేదిభిః ॥౪౮॥
సమాన పంక్తా వపి వా సహాశనం
యేషాం చ గృహ్యేతు విధీయతే,
తచ్ఛాఖినామేవ తదుక్త సత్క్రియా
విరుద్ధ గృహ్యస్య దితి నాన్య శాఖినాం ॥౪౯॥

ఆ శేషభోజ్యాప శార్థపూరితమగు భోజనపాత్రను గాయత్రిచే అభిమంత్రించి,ఆపోశనానంతరము ప్రాణాహుతిపంచకము చేసిన కుమారుని ఉదరపూరణము అగునట్లు భుజింప చేయవలెను. "ఆశిషో వాచయిత్వా కుమారం భోజయిత్వా" ఆప-గృ-౧౦-౫॥ అని ఆపస్తంబాచార్యుడు చెప్పుటవలన తల్లితో కూడ కుమారుని భుజింప చేయకూడదు తల్లితో కలిసి భుజించవలెనని ఆపస్తంబుడు చెప్పకపోవుటయేగాక, ఆశ్వలాయనాది సంమతముగూడ కాదు ఈవిషయము శాస్త్రార్థము గలదనువారలు అంధపరంపరలోనివారు. తల్లితో కలిసి భుజించవలెనని ఆశ్వలాయనాపస్తంబసూత్రములయందు అనుక్తమగుటవలన సూత్రవేదులు, వృద్ధులు అగుశిష్టులు తల్లితో కలిసి కుమారుని భుజింప చేయుటలేదు ఏసూత్రమునందు మాతృపంక్తియందు కుమారునకు భోజనము పెట్టవలెనని విధించబడియున్నదో తత్సూత్రానుసారులే అట్లు చేయవలెను గాని అన్యసూత్రానుసారులు అట్లు చేయకూడదు.

క్షౌరకర్మయందు కుమారునామోచ్చారణ ప్రకారము

అంతో దాత్రే నత్యసౌ శబ్ద ఏవ
నామ బ్రూయా ద్విప్రశర్మా సుశర్మా

దేవస్యో దాత్తేపి చైవానుదాత్తే
శర్మన్నిత్యేవా వృథం చాత్ర వర్జం ॥౪౭౬॥

షా రాదిమంత్రములయందు అసౌశబ్దము అంతోదాత్తమగునపుడు "విష్ణుశర్మాను శర్మా" యని ప్రథమావిభక్తి చెప్పవలెను. "అవృధమసౌసోమ్య" అనుమంత్రము గాక "దేవస్య" ఇత్యాదిమంత్రములయందు ఉదాత్తమైనను అనుదాత్తమైనను "కేశవశర్మన్, నారాయణశర్మన్" అని సంబుద్ధివిభక్తి చెప్పవలెను.

పాత్రాసాదనము

కుశాం బు కూర్చా జిన వస్త్ర మేఖలా
దండా శ్మన శ్చేతి సకృ త్ప్రయోజయేత్,

కుశలు, ఉదకము, కూర్చము, అజినము, వస్త్రము, మేఖల, దండము, అశ్మ అను పాత్రలను ఒక్కమారే ప్రయోగించవలెను.

ఆచార్యవటువులు చెప్పతగినమంత్రములు

స్యా త్సానిమిథేసి మిమ మగ్న ఆయుషే
హ్యగ్నిష్ట ఆయు స్త్వ్రచ ముచ్చరే ద్గురుః ॥౪౭౭।
ప్రాహోవయే న్మాణవకం తు వాచయన్
యోగాది మంత్రా న్నవ హోవయేదితి,
ఇయం దురుక్తా దజినస్య మంత్ర
మాగంత్రాసమ గన్మి తి చాప్యుదాయుషా ।౪౭౮।
సమంత్ర మేతా న్యపి మేఖలా దీ
న్యథో పున ర్మాణ వకం తు వాచయేత్।

"ఆయుర్దాదేవ, ఇమమగ్న ఆయుషే, అగ్నిష్టఆయుః" అనుమంత్రములను ఆచార్యుడు చెప్పవలెను. యోగాదిపదునొకండు మంత్రములలో ద్వితీయచతుర్థమంత్రములు గాక శేషించిన తొమ్మిది మంత్రములను మాణవకునిచే చెప్పించుచు, హోమము చేయించవలెను. అని ఆపస్తంబుడు చెప్పియున్నాడు. ఇయందురుక్తాత్, మిత్రస్యచక్షుః, ఆగంత్రాసమగన్మహి, ఉదాయుషా, అనుమంత్రములను ఆచార్యుడు చెప్పుచూ, మేఖలాదులను ధరింప చేయుచూ, కుమారునిచే చెప్పించవలెను.

ఉపనయన సుముహూర్తము

అగ్నే స్సమీపే సతి మంగళా ష్టకా
స్పఠంతి తద్బ్రాహ్మణికే వాచనా త్పరం॥౮౭౯

ప్రాప్తే ముహూర్తే సతి తూ పవేశ్య చో
పస్థే వటుం కర్ణ జపే చ్చ సుప్రజాః॥

తత్రా శిషో వాచన మాచరంతి
విప్రా మహాంతో బహు మంత్ర వంతః ॥౮౮౦॥

ఋగ్భి ర్యజుర్భి ర్బహుభిః ప్రశస్తై
స్తై స్సామభి శ్చోత్తమ వేదవాక్యైః॥

అగ్నిసమీపమునందు మంగళాష్టకములను బ్రాహ్మణులు పఠించి, అనంతరము సుముహూర్తమందు [illegible] వటువును [illegible], "సుప్రజాః" అను మంత్రమును వటువు చెవిలో జపింపవలెను. అనంతరము వేదికులు అగు బ్రాహ్మణులవలన ఋగ్యజుస్సామ మంత్రముల తో వటువు ఆశీర్వాదమును పొందవలెను.

గాయత్ర్యుపదేశము

ఓం భూ స్తత్సవితు ర్వరేణ్యం
భువ స్తు భర్గ శ్చ సువర్ధియో యః॥౮౮౧

తత స్తు భూ స్తత్సవితు స్సభర్గో
భువర్ధియో యస్సవ రేత్ప్ర చక్రాః॥

గురో వరం తే ప్రదదామి చోక్త్వా
వరం కుమారో గురవే ప్రదద్యాత్॥౮౮౨

తతో గురు స్స ద్దశైవ చాసూ
నాయమ్య గృహ్ణాతి వరం హి మంత్రాత్।

శ్రౌతేతు దేవస్య తు మంత్ర త స్తు
గృహ్ణాతి తస్మా స్సవరో ప్ర గాన్స్యాత్ ॥౮౮౩॥

"ఓం భూః తత్సవితుర్వరేణ్యం ఓం భువః భర్గో దేవస్య ధీమహి। ఓగ్ సువః ధియో [illegible]

ధియోనః ప్రచోదయాత్॥ ఓం భూః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ఓం భువః ధియోయోనః ప్రచోదయాత్॥ ఓగ్ సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥ అని ఆచార్యుడు వటువునకు గాయత్రిని ఉపదేశము చేయవలెను. అనంతరము కుమారుడు "గురోవరం తేదదామి" అని పలికి వరమును ఇవ్వవలెను. ఆచార్యుడు పదు నేదు ప్రాణాయామములను చేసి, "దేవస్యత్వా" యను మంత్రముతో ఆవరము గ్రహింపవలెను. శ్రౌతమునందు గ్రహణము సమంత్రకము చేయబడుచున్నది. ఉపనయనము శ్రుతిసంస్కారమగుటవలన దీనియందును సమంత్రకముగానే వరమును గ్రహింపవలెను. వరమనగా గోవు అని ఎఱుంగవలెను.

అగ్నికార్యము

అగ్నయే సమిధ మాది యుచ్చాంచషి
ద్వాదశైవ సమిదాహుతీ ర్వటుః।
కాలయో శ్చ జుహుయా ద్వయో రిహా
చార్య ఆహ న తదన్య ఇష్యతే॥౨౮౭॥
ఏకా సమి ద్వ్యాహృతిభి శ్చ కేచి
ద్వ్యస్తా స్సమస్తా స్సమిధ శ్చతస్రః।
ఇత్యాహు రేకే తు తదూర్ధ్వ మేకా
సమి త్పునస్త్వే తివదంతి కేచిత్॥౨౮౮॥
యత్తే అగ్నే మయి మేధామిత్యుపస్థాయపావకం।
మానస్తోకబుచాభస్మధార్యస్యాత్త్ర్యాయుష్కరణం శుచేః॥౨౮౯॥

"అగ్నయేసమిధం" ఇత్యాది పన్నెండు మంత్రములతో పన్నెండు సదాహుతులను సాయంప్రాతః కాలములయందు చేయవలెను. అని ఆచార్యుడు చెప్పియున్నాడు. ఆపస్తంబసూత్రమునకు భిన్నమైనది అంగీకరించబడదు. వ్యాహృతులతో ఒక సమిదాహుతిని చేయవలెనని కొందఱును, వ్యస్తసమస్తములగు వ్యాహృతులతో నాలుగు సమిదాహుతులు చేయవలెనని మఱికొందఱును, తదూర్ధ్వము "పునస్త్వా" అను మంత్రముతో ఒక సమిదాహుతిని చేయవలెననికొందఱును చెప్పుచున్నారు. "యత్తేవర్చః నాహం" ఇత్యాది మంత్రములచే అగ్న్యుపస్థానము చేసి, "మానస్తోక" అను మంత్రముతో భస్మమునధరించి

భిక్షాచరణాదికము

వృద్ధా న్నమస్కృత్య హి మాతృ పూర్వకం
 పలాశ పూజార్థ మిహా మభిక్షాం।
సంయాచయే త్తా మథ బాఢ మస్మి
 స్యా ద్బ్రూథ మశ్నామి కరోమి బాఢం॥౧౮౭।
బాఢం దివా నస్వపిమీ తి బాఢం
 బాఢం చరామి ప్రథవామి చేతి।
తచ్చక్షు రేతేన కృతార్థతా స్యా
 న్మాధ్యాహ్నికీ చాత్ర పున ర్నకార్యా ॥౧౮౮।
సంధ్యాం చ భిక్షాటన మగ్నికార్యం
 కుర్వీత కాలద్వయ మన్వహంహి।
కర్తవ్య మాపాకరణా దుపైత్తై
 గాయత్రియా బ్రహ్మమఖం చ నిత్యం॥౧౮౯।

మాతృపూర్వకముగా వృద్ధులకు నమస్కారము చేసి పలాశపూజనిమిత్తమై అమ్మ(భిక్షాం) భిక్షను ఎత్తవలెను. అనంతరము వటునిచే బాఢములను చెప్పించి, సూర్యోపస్థానము చేయించవలెను మధ్యాహ్న సంధ్యావందనము చేయనక్కరలేదు. సంధ్యావందనము, భిక్షాటనము,అగ్నికార్యము, సాయంప్రాతః కాలములయందు ప్రతిదినమును చేయవలెను. నూతన వటువులు ఉపాకర్మవరకు గాయత్రితో ప్రతిదినమును బ్రహ్మయజ్ఞము ను చేయవలెను.

పాలాశకర్మ

పాలాశార్చా స్యాచ్చతుర్థేహ్ని కార్యా
 గ్రామాత్ప్రాచీం ప్రాగుదీముదీచీం।
తాంప్రాప్యాథస్తా త్పలాశస్య కృత్వా
 ప్రాక్సంస్థాని స్థండిలాని త్రీణ్యుదగ్వా॥౧౯౦॥
ఆవాహ్య తేషు ప్రణవం తథాదౌ

శ్రద్ధాంచ మేధాంచ యథాక్రమేణ|
కుర్వీత పూజామిహ భక్ష్యభోజ్య
పక్వాదనాపూప సుమోదకాద్యైః||౪౯౧||
యశ్ఛందసాం త్రైర్నవభిశ్చ వాక్యై
రుపస్థితి స్స్యాచ్ఛ్రవణస్య కార్యా|
స్యాచ్ఛ్రద్ధయాగ్నిస్త్వితి సూక్తకేన
శ్రద్ధా ముపస్థాయ తథైవ మేధా||౪౯౨||
మేధాదేవీత్యాది సూక్తై శ్చతుర్భి
ర్మేధాంచోపస్థాయ వృక్షే పలాశే|
"ఉద్ధ్రియతామగ్నౌచక్రియతాం" అను మంత్రముతో కర్త అడుగగా "కామముద్ధ్రియతాంకామమగ్నౌచక్రియతాం" అనుమంత్రముతో భోక్తలు ప్రత్యుత్తరము చెప్పవలెను. ఇట్లు బ్రాహ్మణానుజ్ఞను పొందిఅపూపములు అన్నము, పెరుగు, ఒకపాత్రయందుంచి మఱియొకపాత్రయందు మాషక్షారాద్యహవ్యమును ఉంచి అవదానధర్మముగా హోమము చేయవలెను.

కేచిచ్ఛంసంత్యత్ర చోద్ధృత్య హవ్యా
మన్నం సంస్థాప్యాగ్నిమిధ్మాది కృత్వా।
హోమం కుర్వీతేత్యథైతన్న సాధు
భోక్తౄణాం తద్బాధకత్వాద్విలంబాత్॥౬౫౫॥

అన్నమును అగ్నిమీదను ఉంచి, క్రిందకుదింపి ఒకచోటనుంచి, "అగ్నింధనాద్యాజ్యభాగాంతము వఱకు చేసిన పిమ్మట, దేవపిత్రర్చనములను చేసి, హోమము చేయవలెనని కొందఱు చెప్పుచున్నారుగాని బ్రాహ్మణబాధకమగుటవలనను ఆలస్యమగుటవలనను ఆ పక్షము మంచిదికాదు.

ప్రాహాచార్యోఽత్రాతిసృష్ట ఉద్ధరే జ్జుహుయాచ్చ తత్।
నాత్రాదద్యవధానేన కార్యమిత్యేవ గమ్యతే॥౬౫౬॥

"అతిసృష్టఉద్ధరేజ్జుహుయాత్" ఆప-ధ-౨-౧౦-౪౬॥ అనుసూత్రమును ఆపస్తం బుడు చెప్పుటవలన అన్నోద్ధరణ హోమములకు వ్యవధానములేకుండునట్లుచేయవలెనని తో చుచున్నది.

తస్మా దాదా వగ్నిమిధ్వా ద్యథాజ్య
భాగాంతే త్రా హుతె విప్రా ర్చనాది।
వాసో గానాంతే ధ విప్రా జ్ఞయా న్న
ముద్ధృత్యా థో హోమ కర్మారభేత॥౬౫౭॥

ఆకారణమువలన ముందుగా "అగ్నింధనాద్యాజ్యభాగాంతము పఱకు చేసి, భో క్తలను రావించి విప్రార్చనము అయిన తర్వాత బ్రాహ్మణానుజ్ఞను పొంది అన్నమును అగ్నిమీదకూంచి, క్రిందికిదింపిఅనంతరము హోమమును ప్రారంభించవలెను.

యజ్ఞోపవీతీ దధి పాయసాదిభి
స్సంమిశ్రితా న్నా దవదాన ధర్మతః।
గృహీత వా న్పార్వణవ త్త దగ్నయే
స్వాహే తి హుత్వా గ్నిముఖాహుతిం తతః॥౬౫౮॥
ప్రాచీనావీ త్యేవ కుర్వీత హోమం
యస్మై మాతే త్యాది తత్రో పవీతీ।
భూత్వా కుర్యా త్స్విష్టకృ ద్ధోమ ముష్ణే
భస్మస్యేవా హత్యా మన్త్రా వసవ్యాత్॥౬౫౯॥
సవ్యా త్ప్రాయశ్చిత్త హోమాం శ్చహుత్వా
ప్రాచీనావీ త్యత్ర శేషం సమాప్య।
మంత్రై స్సర్వా న్నా భిసంమర్శనం స్యా
త్సంస్థా మాసి శ్రాద్ధ మిత్యేత దంతం॥౬౬౦॥

యజ్ఞోపవీతియైదధిపాయసాదిమిశ్రిత మగుఅన్నమును అవదాన ధర్మముగా గ్రహించి, ప్రతిపత్స్థాలీపాకమునందువలె "అగ్నయేస్వాహా" అని ముఖాహుతిచేసి, ప్రాచీనావీతియై యస్మైమాతేత్యాదిపదుమూడు హోమములను చేసి, ఉపవీతియైస్విష్టకృద్ధోమమునుచేసి, ప్రాచీనావీతియైఉష్ణభస్మయందు హారాదిక మునుహోమమునుచేసి, ఉపవీ

తిదై ప్రాయశ్చిత్తహోమములను చేసి, ప్రాచీనావీతిరై హోమ శేషమును సమాప్తి పొందించవలెను. అనంతరము "ఏవతేతత" ఇత్యాది మూడు మంత్రములచే పిత్రాది పాత్రలయందలి అన్నమును ప్రాచీనావీతియై అభిమర్శనము చేయవలెను. ఇంతవఱకే సంస్థామాసి శ్రాద్ధము అని చెప్పబడుచున్నది.

మాసిశ్రాద్ధమునందు అగ్ని తంత్ర నిర్ణయము

మాసిశ్రాద్ధే నుక్త్వా నగ్ని తంత్రం
తంత్రా పేక్షాయాం చ సత్యాం కిమర్థం।
తంత్రే నుక్తే సత్య వశ్య క్రియాయాం
తంత్ర ప్రాప్తి స్స్యా త్కథం బ్రూత సత్యం॥౬౬౧॥

అగ్నితంత్రాపేక్షకలిగియున్నను మాసిశ్రాద్ధమునందు అగ్నితంత్రమును ఆపస్తంబుడు ఎందులకు చెప్పలేదు? అవశ్యముగా చేయవలసిన కర్మయందు అగ్నితంత్రమును చెప్పనిచో తంత్రము ఎట్లు సిద్ధించునో నిజమును చెప్పుడు?

* దర్శాదికాదిష్వఖిలేషు కర్మసు
శ్రాద్ధేషు చాగ్నౌకరణ ప్రవృత్తయో।
అనుక్త్వా నగ్నిముఖాది చాఖిలం
హ్యాచార్య ఇత్యత్ర చ సుష్ఠు గమ్యతే॥

దర్శాదిసమస్తశ్రాద్ధకర్మలయందు అగ్నౌకరణము చేయుటకును, అగ్నితంత్రము చేయకుండా ఉండుటకును మాసిశ్రాద్ధమునందు అగ్నితంత్రము ఆపస్తంబుడు చెప్పియుండలేదని స్పష్టముగా తోచుచున్నది.

పాక యజ్ఞ ఇతి వై కరోతి య
శ్రాద్ధ కర్మ యది మాసి మాస్యపి।
సర్వథా గ్నిముఖ కర్మ చాఖిలం
తేన కార్య మితి శాస్త్ర నిశ్చితం॥ ౬౬౩ ॥

ప్రతిమాసమునందును చేయబడుపాకయజ్ఞమగు సంస్థామాసిశ్రాద్ధమునందే అగ్నితంత్రమంతయు చేయవలయునని శాస్త్రమునందునిశ్చయింపబడినది.

---

* దర్శాద్యష్టకాదిషు ఇతి పాఠాంతరం

స్విష్టకృత్ప్రభృతి నైసమాన మి
త్యుత్తరత్ర విధి వాక్య దర్శనాత్।
పాక యజ్ఞ కరణ ప్రసంగతో
స్మాక మగ్నిముఖ మత్ర లభ్యతే॥

"స్విష్టకృత్ప్రభృతి సమానమా పిండనిధానాత్" అప-గృ- ౨.౯-౧౦॥అని ముం దు విధివాక్యము ఉండుటవలనను పాకయజ్ఞప్రశంసవలనను సంస్థామాసిశ్రాద్ధమునందు అగ్నితంత్రము సిద్ధించుచున్నది.

వివాహాదిషు సర్వేషు కర్మసు స్మ పునః పునః।
అగ్నే రుప సమాధానా దీ త్యుక్త్వా హోమ ముక్తవాన్॥

వివాహాదిసమస్తశుభకర్మలయందు మాటిమాటికి "అగ్నేరుపసమాధానాది" అని చెప్పి హోమమును చెప్పియున్నాడు. అట్లుచెప్పనిచో ఆకర్మలయందు అగ్నితంత్రము సిద్ధించకపోవును.

ప్రత్యాబ్దికాదులయందు అగ్నితంత్రము లేదు

ప్రత్యాబ్దికాదిషు శ్రాద్ధే ష్వగ్ని కరణ సిద్ధయే,
మాసి శ్రాద్ధే గ్న్యుప సమాధానా దీతి వ్యాచు క్తవాన్॥౬౬౬॥

ప్రత్యాబ్దికాదిశ్రాద్ధములయందు అగ్నితంత్రాభావము ఇష్టాపత్తియగుటవలన ఆప స్తంబుడు మాసిశ్రాద్ధమునందు 'అగ్నేరుపసమాధానాది' అని అగ్నితంత్రమును చెప్పలేదు

తస్మాత్ప్రత్యబ్దాదిషు శ్రాద్ధ కృత్యే
ష్వగ్నౌ కుర్యా దగ్నిమిధ్వా ద్యభావః।
పూర్వేద్యు ర్వా పరేద్యు శ్చ విప్రా
నామంత్ర్యా థ స్నాన సంప్రేషణాంతే॥౬౬౭॥

స్నాత్వా నిత్యంకర్మ నిర్వర్త్య వైశ్వ
దేవం యజ్ఞా న్పంచ దేవార్చనంచ।
కృత్వా తత్రా హూత విప్రా ర్చనాది
వాసో దానాంతే థ విప్రా జ్ఞయా స్నం॥౬౬౮॥

హవిష్యాం పాత్రే కల్పయిత్వా ప్యహవిష్యాం

ప్రాచీనావీత్యేవ చౌపాసనాగ్నిం।
తూష్ణీం పర్యుక్ష్య స్రుచా వా కరేణ
యన్మేమాతా ద్యాస్త్రయోదశ్య ప తౌ॥౬౯॥
హోమాంతేవాశ్చ ఉష్ణభస్మ న్యహోమ్యం
హుత్వా పర్యుక్ష్య స్వం సంస్పృశ్యానాది।
కర్మ గ్రాస ప్రాశనాంతం సమానం
సర్వం కర్తవ్యం మృతాహాదిషు స్యాత్ ॥౭౦॥

అందువలన ప్రత్యాబ్దికాది సమస్త శ్రాద్ధములయందు అగ్నితంత్రమును చేయకూడదు. అగ్నౌకరణము చేయవలెను శ్రాద్ధపూర్వదినమునగాని, శ్రాద్ధదినమునగాని, బ్రాహ్మణులను నిమంత్రించి మధ్యాహ్నసమయమున వారిని స్నానమునకుపంపి, కర్తయును స్నానముచేసి, నిత్యకర్మలను చేసుకొని, వైశ్వదేవమును, పంచమహాయజ్ఞములను, దేవతార్చనమునుచేసి, బ్రాహ్మణులు వచ్చినతర్వాత విప్రార్చనాంతమునందు బ్రాహ్మణానుజ్ఞనుపొంది అన్నము, దధి, పాయసము ఒకపాత్రయందుంచి, క్షీరాదికమును మఱియొక పాత్రయందుంచుకొని, ప్రాచీనావీతియై ఔపాసనాగ్నికి మంత్రరహితముగా పర్యుక్షణముచేసి స్రుక్కుతోగాని, హస్తముతోగాని, "యన్మేమాతా" ఇత్యాది త్రయోదశాహుతులను, చేసి, ఉష్ణభస్మయందు క్షీరాదికమును హోమముచేసి, అగ్నికి మఱల పర్యుక్షణము చేసి, "ఏషతేతత" అను మూడుమంత్రములచే అన్నాభిమర్శనమును చేసి, శేషగ్రాసప్రాశనాంతమువఱకు చేయవలెను ప్రత్యాబ్దికాదులయందును, మాసిశ్రాద్ధమునందును, అగ్నితంత్రముగాక మిగిలినది అంతయు సమానముగా చేయవలెను.

అగ్నౌకరణ మంత్రములయందుఊహ లేదు

మాతా పిత్రో ర్మాతృ పిత్రోః పితృవ్య
జ్యేష్ఠ భ్రాత్రో శ్శ్రాద్ధ కృత్యేషు పత్న్యాః।
కర్తుః పిత్రాద్యాస్త్రయో దేవతా స్స్యు
రగ్నౌ హోమే హోమమంత్రేషునోహః॥౭౧॥

తల్లిదండ్రులు, మాతామహీమాతామహులు, పినతండ్రి పెదతండ్రులు, జ్యేష్ఠభ్రాత, పత్ని వీరలప్రత్యాబ్దికాదిశ్రాద్ధకర్మలయందు కర్తృపిత్రాదులే దేవతలు అగుటవలన అగ్నౌకరణమంత్రములయందు ఊహచేయకూడదు.

పితుశ్చ పిత్రో ర్యది మాతృపిత్రో
స్సపిండ సంబంధ వయో ధికానాం।
పత్న్యాః పితృవ్యా గ్రజయో ర్మృతాహే
తూష్ణేన చా గ్నౌకరణం చ కుర్యాత్॥ ౬౭౨ ॥
ఇత్యాహు రేకే తదసాధు యుక్తిః
పితృ త్రయాణా మిహ దేవతాత్వాత్।

తల్లిదండ్రులు, పితామహీపితామహులు, మాతామహీమాతామహులు, సపిండులు సంబంధులు, వయోవృద్ధులు, పత్ని, పితృవ్యులు, అగ్రజుడు, వీరల ప్రత్యాబ్దికాగులయందు అగ్నౌకరణమంత్రములనూహించి చెప్పవలెనని కొందరు చెప్పుచున్నారు. పిత్రాదులు ముగ్గురు మాత్రాది ప్రత్యాబ్దికములయందు దేవతలగుటచే ఏకేపక్షము యుక్తియుక్తమైనది కాదు.

మహాలయా మా దిషు హైక పాకా
చ్ఛ్రాద్ధేషు చాగ్నౌ కరణం తథైకం॥ ౬౭౩ ॥
ప్రత్యాబ్దికం చే త్త్వపి భిన్న పాకా
త్కుర్యా త్పృథ గ్జ్యస్య పితృ స్వపిత్రోః।

మహాలయామావాస్యాది శ్రాద్ధములయందు ఏకపాకముగుటవలన ఒక అగ్నౌకరణమునే చేయవలెను. మాతామహీమాతామహులయొక్కయు, తల్లిదండ్రులయొక్కయు ప్రత్యాబ్దికములయందు భిన్నపాకము అగుటవలన వేరుగానే అగ్నౌకరణమును చేయవలెను.

మాతామహానా మిహ విప్ర భోజనం
పిండార్ఘ్య దానే చ పృథక్త్వ దర్శనాత్॥ ౬౭౪ ॥
కేచి త్తథా గ్నౌకరణం చ కార్య
మాహు ర్నత త్సాధ్వ గనూహ దర్శనాత్॥ ౬౭౫ ॥

మహాలయామావాస్యాది శ్రాద్ధములయందు మాతామహులకు బ్రాహ్మణభోజనము పిండప్రదానము, అర్ఘ్యదానము వేరువేరుగా చేయబడుటవలన అగ్నౌకరణముకూడ వేరుగా చేయవలెనని కొందరు చెప్పుచున్నారు. మంత్రమునను ఊహింపవలెనని చెప్పబడనందున అవిశేషము శాస్త్రసంమతము కాదు.

ఊడంతా నమశ్శంతస్త్వా యే చే హేంతి తిలోసిచ।
యస్మైమాతా ప్రభృత్యేతేమంత్రా హ్యానూహితాస్స్మృతాః॥

“ఉహితాం, ఉశంతస్త్వా, యేచేహా, యస్మైమాతా ప్రభృతులగు మంత్రములను ఊహించకూడదు

పిత్రాదీనాం దేవతాత్వాత్ త్రయాణాం
అన్యత్రోహో హ్యకార్య ఊహ్యం యది స్యాత్।
శాస్త్రాచ్ఛిష్టాచారతః పాపకృత్స్యాత్
సోఽస్తి ప్రోక్త్యహో పలావక్రియావాన్।

పిత్రాదులు అగ్నౌకరణదేవతలగుటవలన ఊహించకూడకపోయినను శాస్త్రీయముల వలనగాని, శిష్టాచారమువలనగాని, ఊహించతగిన పైనయుండు మహాలయామావాస్యాది శ్రాద్ధేతరములకు శ్రాద్ధములయందు ఊహించవచ్చును. స్వతంత్రించి కర్మలను చేయువాండు పాపాత్ముడగును.

యేషాం మృత్యా ప్రేతభావం గతానాం
పిత్రాదీనాం ప్రేతభావస్య ముక్త్యై॥ ౬౭౭॥
తేషాం కర్తవ్యా సపిండీక్రియా స్యా
త్తస్యా మూగాహయా యుజ్యతే స్వతంత్రస్యాత్॥

మరణించినవారలకు ప్రేతత్వవిముక్తికొఱకు చేయబడు సపిండీకరణమునందు ఊహ చేయవచ్చునుగాని ఇతరత్ర చేయకూడదు.

మాస్యష్టకా శ్రాద్ధ మహాలయామా
వాస్యాసు పిత్రోరపి మాతృపిత్రోః॥
పత్న్యాః పితృవ్యాగ్రజయోర్మృతాహే
సపిండనే గ్నౌకరణం త్వనూహం।
కర్తవ్యముక్తం త్విహ కర్మకర్తుః
పిత్రాదయో గ్నౌకరణాధిదేవతాః॥ ౬౭౯ ॥

* మాసిశ్రాద్ధము, అష్టకా, మహాలయము, అమావాస్య, తల్లిదండ్రులయొక్కయు మాతామహీమాతామహులయొక్కయు, పత్నియొక్కయు, పితృవ్యులయొక్కయు, అ

గ్రజునియొక్కయు ప్రత్యాబ్దికశ్రాద్ధములయందును, సపిండీకరణమునందును. కర్తయొక్క పితామహులు దేశాంతరస్థులైన అగ్నౌకరణమంత్రములు ఊహింపకూడదని చెప్పబడియున్నది

పితు స్సపిండీకరణ క్రియాయాం

జీవత్పితా మాతృ సపిండనేచ।

కృత్వా ద్యగ్ని ముఖ్యా ద్యథ హోమ కాలే

పితేత్యమూహేన పితుః పితేతి॥ ౬౪౦ ॥

పితృసపిండీకరణమునందును, జీవత్పితకర్తృకమగు మాతృ సపిండీకరణమునందును అగ్నౌకరణాద్యభాగములను చేసి అగ్నౌకరణసమయమున "పితుఃపితా" అని ఊహించ వలెను.

పితు స్సపిండీ కరణా దృతే స్యా

దూహో న కార్యః కృతిభిః కదాచిత్॥ ౬౪౧ ॥

తల్లిదండ్రుల సపిండీకరణములుగాక ఇతరశ్రాద్ధములయందు ఊహచేయకూడదు.

ఆదౌ యస్మై పితు ర్మాతా ప్రలులోభే తి చోహయేత్।

రేతః పితుః పితా వృజ్యాదిత్యూహ శ్చైవమూర్ధ్వయోః॥

పితుః పితామహీ చేతి స్యా త్పితుః ప్రపితామహీ।

పితుః పితామహో వృజ్యా స్యా త్పితుః ప్రపితా మహః॥

"యస్మైపితుర్మాతా ప్రలులోభ రేతః పితావృజ్యాం॥ యస్మైపితుః పితామహీ రేతః పితుః పితామహావృజ్యాం "యస్మైపితుః ప్రపితామహీ రేతః పితుః ప్రపితామ హోవృజ్యాం" అని ఊహించిచెప్పవలెను.

యే చే హేత్యృగనూహాస్యా త్పిత్రేస్వాహాద్య నూహితాః।

స్మార్తే తస్మా దృచంనోహే * దిత్యాసేధ వచశ్శ్రుతం॥౬౪౪॥

"యేచేహ" అను ఋక్కును, పిత్రేస్వాహా ఇత్యాదిమంత్రములు ఊహించకూడ దని చెప్పబడియున్నది.

---

* ౬౪౪ శ్లోకమునందలి నాలుగవపాదము నాకుదొరకినప్రతులలో భిన్న భిన్నముగానున్నందున ఏల్లుసవరణచేయుటకును శక్యముకానందున యథామాతృకముగానే ముద్రింపించినాను ఎవరైనను శుద్ధపాఠమును తెలుపుదు చేసినచో సవరణచేయుచున్నాను

సంస్థామాసి శ్రాద్ధ ఏ వేద్మ తంత్రిం
కర్తవ్యం స్యాన్నో మృతాహాది ష్వాక్త్రి।
యస్మే మాతేత్యాది హోమ ప్రిభృత్యా
శేషగ్రాస ప్రాశనాంతా స్సమానః॥

సంస్థామాసిశ్రాద్ధమునందే ఇధ్మతంత్రము చేయవలెను గాని ప్రత్యాబ్ది కాదులయందు చేయకూడదు. ఇధ్మతంత్రముగాక "యస్మేమాతా" ఇత్యాది హోమములగాయతు శేష గ్రాస ప్రాశనము వఱకు మాసిశ్రాద్ధ ప్రత్యాబ్ది కాదులయందు భేదములేదు

ఆపస్తంబులు పిండపితృ యజ్ఞోక్తక్రమముగా
అగ్నౌకరణము చేయకూడదు

శ్రాద్ధే హోమః చార్య ఇత్యగ్ని మిధ్వే
త్యస్మృత్యా ప్రహ్యోత్తరా భిరుహా్హోషేః।
తిస్రశ్చ ప్రానుజ్ఞయో షిత్య హోమ్య
మగ్నౌకుర్యా త్తస్మృతా హోదిష్వస్మ్యు ౬౮॥
పిత్రాద్య్తా గ్నౌకరణం త్రియోదశా
హుత్యాత్మకం తేస్సృతవాన రాటిష్టః।
మహాశ్వాఖినా మేవహి నాన్యశాఖినాం
తేషాంస్మృతం పిండపితృ క్రిమోదితం॥

సంస్థామాసిశ్రాద్ధమునను ఇధ్మతంత్రమును చెప్పకయే "అన్నస్యోత్తరాభిర్జు హోతి" ఆప-గృ-౨౧-౩॥ అని ఆపస్తంబుడు చెప్పియున్నాడు అకారణమువలన ప్రత్యాబ్దికాదులయందు విప్రానుజ్ఞను పొంది అగ్నౌకరణము చేయవలెను. త్రియోదశమంత్రాత్మకమగు అగ్నౌకరణము ఆపస్తంబసూత్రానుసారులు చేయవలెను. ఇతరశాఖలవారలు పిండపితృయజ్ఞోక్త ప్రకారముగా చేయవలెను.

అగ్నౌ కరిష్య న్నా దాయపృచ్ఛేదన్నం ఘృతప్లుతం।
కురుష్వేత్యభ్య నుజ్ఞాతో హుత్వాగ్నౌ పితృయజ్ఞవత్॥౬౮॥
ఇత్యుక్తం యాజ్ఞవల్క్యేన త న్నాపస్తంబ శాఖినాం।
అన్యేషామగ్నౌకరణమాచార్యోక్తమేవహి॥

విప్రాస్సృష్టే మద్రియతా మగ్నౌ చక్రియతామితి।
కామ ముద్ధ్రియతాం కామ మగ్నౌ చక్రియతామితి॥ ౯౦॥

అగ్నౌకరణమును చేయువాడు ఘృతప్లుతము అగు అన్నమును పట్టుకొని, "అగ్నౌకరణం కరిష్యే" అని అడుగగా భోక్తలచే "కురుష్వ" అని అనుజ్ఞాతుడై పిండపితృయజ్ఞకల్పప్రకారముగా చేయవలెనని యాజ్ఞవల్క్యుడు చెప్పుచున్నాడు యాజ్ఞవల్క్యసూత్రముగా ఆపస్తంబశాఖవారలు చేయకూడదు. కర్త "ఉద్ధ్రియతాం అగ్నౌచక్రియతాం అని అడుగగా "కామముద్ధ్రియతాం కామమగ్నౌచక్రియతాం" అని భోక్తలు ప్రత్యుత్తరము చెప్పి పిమ్మట అగ్నౌకరణము చేయవలయునని యీ విధానమును మన ఆచార్యులు చెప్పుచున్నారు.

అతో హి సృష్ట ఉద్ధరేజ్జుహుయాచ్చేత్యనుక్రమాత్।
త్రయోదశాహుతిమితం సూత్రోక్తమథ కేచన॥ ౯౧ ॥
సూత్రోక్తమగ్నౌకరణం సూత్రం త్యక్త్వాస ధీత్య చ।
శాఖాంతరాగ్నౌకరణం కుర్వంత స్సంత ఉత్తమాన్॥
దూషయంతో వయం శ్రేష్ఠా ఇహాపస్తంబశాఖినః।
ఇతి బ్రువంత......చారమేవాచారంతిహి॥ ౯౩ ॥

"అతిసృష్ట ఉద్ధరేజ్జుహుయాత్" ఆప-ధ-౨-౧౪-౯౦॥ అన్నమును అభిఘార్యా హుతులకొఱకు మఱియొకపాత్రియందు వేఱుగా ఉంచి హోమముచేయవలెను అని క్రమము చెప్పబడినది త్రయోదశాహుత్యాత్మకము సూత్రోక్తము అగు అగ్నౌకరణమును విడచి, సూత్రమును చదువుకొనక, శాఖాంతరాగ్నౌకరణమును చేయుచున్న కొందఱు విద్వాంసులు సూత్రోక్తాగ్నౌకరణమును చేయుచున్న ఉత్తములను నిందించుచూ, ఆపస్తంబశాఖులమగు మేము శ్రేష్ఠులము అని చెప్పుచున్న వారై శాఖాంతరాచారమునే చేయుచున్నారు

నానాగ్నౌకరణము

* వ్యాఖ్యాతృభిః ప్రాక్తన గృహ్యవిద్భి

* స్మృత్యర్థచంద్రికాకృద్భిరేవముక్తం। వ్యాఖ్యాతృభిః ప్రాక్తనగృహ్యవిద్భిః।
ఉక్తంతథాసంగ్రహకారికాసు। ప్రసంగతస్తాన్యుదాహరిష్యే॥ ఇతిపాఠాంతరం

ఉక్తం తథా సంగ్రహ కారికాసు।
ప్రసంగతస్తాస్సముదాహరిష్యే
కర్తవ్యమేవేత్యథ యాజుషాణాం॥ ౬౯౪ ॥

శ్రాద్ధే ద్వైవిధ్యమగ్నౌకరణమభిహితం పిండయజ్ఞోక్తమేకం।
త్వాపస్తంబోక్తమేకం తదుభయవిధయోః కల్ప్యతేహి వ్యవస్థా।
నైత్యాపస్తంబినస్తే తదపి కృతమనుష్ఠీయతే ప్రత్యబ్ద
శ్రాద్ధే ప్రత్యాబ్దికాద్యాపార్వణముఖవిధినా కార్యమన్యైశ్చవిప్రైః॥
"హుత్వాగ్నౌ పితృయజ్ఞవ" ద్వచనతస్తత్పూర్వతంత్రం పరి
త్యక్త్వాగ్నౌకరణాదికం [illegible] ప్రత్యాబ్దికాహాదిషు।
సంక్షిప్యాగ్నిముఖాదికం ప్రథమతోన్నస్యోత్తరాభిర్జుహో
తీత్యాపస్తంబవచస్ప్రమాణబలతః [illegible] హోమాదికం॥
శుద్ధాన్నత్రయతోఽర్చయేదశనతోన్నస్యోత్తరాభిర్జుహో
తీత్యుక్తేః పితృకర్మణోగ్న్యుపసమాధానాద్యనుక్తేస్తతః।
అన్త్యే హుత్వాగ్నిముఖం ద్విజాభ్యనుమతోయన్నైః ప్రభృత్యత్రయో
[illegible] హుత యస్స్వయమగ్నికరణే కార్యోప్రత్యాహాదిషు॥

* [illegible]లు, గృహ్యాదులు, అగు వ్యాఖ్యాలు తమ తమ సంగ్రహకారికావృత్తులయందు అగ్నౌకరణవిషయమై వ్రాసియున్నారు. ప్రసంగమువలన ఆకారికలను ఇచ్చట వ్రాయుచున్నాను॥

ప్రత్యాబ్దికాదిశ్రాద్ధములయందు పిండయజ్ఞవిధానమనియు మాసిశ్రాద్ధవిధానమనియు అగ్నౌకరణము రెండువిధములుగా చెప్పబడుచున్నది. ఆరెండువిధముల అ గ్నౌకరణములకు విషయవ్యవస్థ చెప్పబడుచున్నది ఆపస్తంబసూత్రానుసారులు ఆపస్తంబోక్తప్రకారముగా పదమూడుమంత్రములచేతను తదితరులు పిండయజ్ఞవిధానముగాను ప్రత్యాబ్దికాదిశ్రాద్ధములయందు అగ్నౌకరణము చేయవలెను.

"హుత్వాగ్నౌ పితృయజ్ఞవత్" యాజ్ఞవల్క్య, ఆచారకాం. ౨౩౫॥ అను వచనప్రకారముగా పిండపితృయజ్ఞమునందలి పూర్వతంత్రమును విడచి అగ్నౌకరణమును మాత్రము ప్రత్యాబ్దికాదిశ్రాద్ధములయందు చేయుచున్నారు. "అన్నస్యోత్తరాభిర్జుహోతి" ఆప–గృ–౨౧-౩॥ అను

పద్ధ ప్రకారముగా ఇధ్మతంత్రమును విడిచి మాసిశ్రాద్ధవిధానముగా అగ్నౌకరణమునుమా త్రము చేయుచున్నారు.

"సుచిన్మంత్రవతః" ఆప-గృ-౨౧.౨॥ అన్యస్యోత్తరాభిర్జుహోతి" ఆప,గృ-౨౧-౩॥ అని సూత్రములవలనను, మాసిశ్రాద్ధమునందు అగ్నితంత్రము చెప్పబడక పోవుటవలనను, మృతాహాదుల యందు అగ్నిముఖము చేయక, బ్రాహ్మణానుజ్ఞను పొంది "యన్మేమాతా" ఇత్యాదిపదమూడు మంత్రములుగల అగ్నౌకరణమును చేయవలెను.

స్మృత్యుక్తాహ్నిక కృద్ద్విజైర పరపక్షే మాసిమాస్యహ్నితత్కర్తవ్యాగ్నిముఖాది శేషక బలాన్న ప్రాశనాంతంహి యత్,
మాసిశ్రాద్ధ మితిస్మృతం పృథగిదం హోమాది భక్షాంతకృ న్మాసిశ్రాద్ధ విధానమిత్యభిహితం యత్తన్మృతాహాదిషు॥

స్మృత్యుక్త ఆహ్నికములను చేయు బ్రాహ్మణులచే ప్రతిమాసకృష్ణపక్షమునందును చేయబడునట్టి యు, ఇధ్మతంత్రము మొదలు ప్రాశనముగలిగినట్టి శ్రాద్ధమునకు మాసిశ్రాద్ధము అని పేరు. ప్రత్యాబ్దికాది శ్రాద్ధము లందు హోమాది శేషగ్రాసప్రాశనమువరకు చేయవలెనని చెప్పబడినది మాసిశ్రాద్ధవిధానమనబడుచున్నది.

మృతాహాద్యఖిల శ్రాద్ధే ష్వేవాపస్తంబశాఖినాం।
పిత్రాదయస్త్రయః కర్తు రగ్నౌకరణదేవతాః॥౧౯౯॥

ప్రత్యాబ్దికాదిసమస్తశ్రాద్ధములయందును ఆపస్తంభశాఖులకు కర్తకు పిత్రాదులే అగ్నౌకరణ దేవతలుగా తెలియవలెను.

ఇత్యాదివాక్యైర్బహుభిర్బహూక్తిభి
ర్బహుప్రకారైర్బహువారవాదరాత్।
కిం శృణ్వతాం నో బధిరోపమానకం
కిమత్ర మంత్రప్రతిపాద్యతేష్యతాం॥౨౦౦॥

సూత్రోదితాగ్నౌకరణం సంప్రదాయపరంపరాత్।
త్యాగోత్పన్నమధునా దృష్ట్వా శాఖాభిమానతః॥౨౦౧॥

ఉక్తం హి పూర్వపక్షోక్తం తదుక్తం ప్రలాపవత్।
తతోస్మత్పూర్వయోర్మాయం సమర్థానాం కృతాగసం॥

పూర్వోక్త ప్రకారముగా అనేకులగు కారికాకారులు అనేక విధములుగా అనేక పర్యాయములు తమగ్రంథములయందు వ్రాసియుంచిన పూర్వోక్త కారికలను వినియున్నమాకు నీవు చెముకుమెత్తునట్లు తిరిగి చెప్పుట నిష్ప్రయోజనము అని మీకు తోచవచ్చును. ఆపస్తంబసూత్రోక్తమగు అగ్నౌకరణము సంప్రదాయపరంపర నుండి ఆచారోత్సన్నమైపోవుటను చూచి శాస్త్రాభిమానము వలన ఉన్మత్త ప్రలాపము వలె చెప్పినదానినే తిరిగి తిరిగి చెప్పిననన్ను సమర్థులగు మీరలు క్షమించెదరు గాక.

పరివేషణ ప్రకారము.

అన్నాభిమర్శాత్పురస్తు కేచి
  త్తృతీయయామంత్రణమాచరంతి।
హోమావశిష్టాన్న ఘృతం పితౄణాం
  పాత్రేషు కృత్వా థ హావిష్యమన్నం॥౨౦౩॥
సతాపాయసాపూప ఘృతాది శాకాం
  సూపోంతిమస్సైం ధవయుగ్దధిస్యాత్।
స్వయంచకుర్యాత్పరివేషణాది
  పుత్రాశ్చశిష్యా అపివావిశిష్టాః॥౨౦౪॥

అన్నాభిమర్శనమునకు పూర్వమునందు తృతీయామంత్రణమును కొందరు ఆచరించుచున్నారు. హోమశేషములగు అన్నమును ఘృతమును పితృపాత్రలయందు ఉంచి అనంతరము ముఖ్యముగా అన్నమును తర్వాత పరమాన్నము, అప్పములు, నెయ్యి, కూరలు, పప్పు, పెరుగు సహితము అగు ఉప్పును క్రమముగా కర్తగాని, పుత్రులు గాని, శిష్యులు గాని, శ్రోత్రియులు గాని, వడ్డించవలెను.

అన్నత్యాగ ప్రకారము

గాయత్రియాద్భి రఖిలాశన పూర్ణపాత్రా
  న్యభ్యుక్ష్య దైవ ఉదగాస్య ఇహాపవీతీ।
భూత్వాథ దేవ సవితః ప్రసువేతి పాత్రం
  పర్యుక్ష్య దక్షిణక జాను నిపాత్యభూమ్యాం॥౨౦౫॥
పాత్రం ప్రగృహ్య పృథివీయజుషా భిమంత్ర్యే

దంవిష్ణు రిత్యుక్తన మూర్ధ్నిస్పృశేద్ద్విజస్య॥ ౨౦౬॥

అంగుష్ఠకం శ్రీవిష్ణో స్వాహా హవ్యం రక్షస్వపురూరవ ఆర్ద్ర వసంజ్ఞిక విశ్వదేవా ఏతత్తే హవ్యం సపరికరం విశ్వేదేవ బ్రాహ్మణాస్స్వాహానీయార్థేన త్వం దాస్యమానంచాత్ర ప్తేన తృప్త్యంగ మేయం భూర్గదాత్ర రోభోక్తా అన్నం బ్రహ్మైపాప బ్రహ్మసౌవర్ణం పాత్రమక్షయవటచ్ఛాయేయం విశ్వేదేవేభ్య ఇద మన్నం మమ్ముాం స్వరూప మూర్తే ప్త్రాన్యమానంచ అక్షయాత్ర ప్యర్థం యథాభాగాస్స్వాహానమ మేతి యవ్రోదకం విసృజేత్।
గయాయాం శ్రీవిష్ణుపాదాజనమస్తపాదేషుసర్వతీర్థే దత్తమస్తు యో దేవాదిత్యకాదశ స్థేభ్యచావిశ్వాస్తేవానుస్మృత్।

వస్త్రింయా అ నానవిమ్మట గాయత్ర్యభిమంత్రితముఅగుఉదకము చేభోజనపాత్రము ప్రోక్షించి విశ్వేదేవస్థానమున ఉత్తరాభిముఖుడై యజ్ఞోపవీతియై దేవసవితః ప్ర "అ మంత్రముతో విశ్వేదేవభోజన పాత్రను ప్రోక్షించి, దివ్యాకాశని భూపాయిజను ఉం, పాత్రము గ్రహించి,పృథివీ తే"అనుమంత్రముతో అభిమంత్రించి,భోక్తకు ఏ బొ వ్రేళి నిపట్టుకుని,"ఇదం విష్ణుర్విచక్రమే"యనుమంత్రముతో అన్నమును స్పృశింపజేయవలెను. "శ్రీవిష్ణో స్వాహా"ఇత్యాది"యథాభాగంస్వాహానమమ" ఇత్యంతమును చెప్పి "గయాయాం శ్రీవిష్ణుపాదాజనమస్తపాదేషు సర్వతీర్థేషు దత్తమస్తు"అని చెప్పి జలము విడువవలెను "యేదేవాదిత్యకాదశస్థ"యనుమంత్రముతో విశ్వేదేవోపస్థానము చేయవలెను.

ప్రాచీనావీతి సవ్యం జాన్వాచ్య। దేవసవితరిత్యాదిస్వధాకవ్యం రక్షస్వ పితృపితామహప్రపితామహః ఏతద్వః కవ్యమిత్యాదిరా జతమిదం పాత్రం పితృపితామహ ప్రపితామహేభ్య ఇదమన్న మిత్యాది స్వధానమస్తిలోదకం విసృజేత్॥

ప్రాచీనావీతియై యెడమమోకాలిని భూమినిజలేంచి" దేవసవితః ప్రమున"ఇత్యాది" శ్రీవిష్ణో స్వధా కవ్యం రక్షస్వ, ఇత్యంతము వరకు చెప్పి పితృపితామహ ప్రపితామహాః ఏతద్వః కవ్యం ఇత్యాది"రాజతంపాత్రం" ఇత్యంతము వరకు చెప్పి పితృపితామహప్రపితామహేభ్య ఇద మన్నం"ఇత్యాది"యథాభాగం స్వధానమః, ఇత్యంతం వరకు చెప్పి, తిలోదకమును విడువవలెను.

X రాయాంసి ష్ణు పాదాదీ త్యా భ్యో శ్యా మహితః।
మోచే హాపితరఇతి ప్తారా పత్రం వేః॥ ౨౦౭॥

శ్రీ విష్ణుపాదాది సమస్త పాదేషు సర్వతీర్థేషు వస్త్రమస్తు" అని చెప్పి "యే చే
తో మాతో పిత్రాపస్థానము చేయవలెను.

దేవతాభ్యః పితృభ్యశ్చ మహాయోగిభ్య ఏవచ నమః।
తు మనుతీర్థ ప్రాప్య ౨౦౮॥

భూ ఖంజ మధ్వం చ పిత్రూ జనార్దనః
బ్రాహ్మణాన్ భోజయేత్తతః॥ ౨౦౯॥

మహావిష్ణుం దద్యాద్ధనోత్తరః।

భ్యః పితృభ్యశ్చ" ఇత్యాది మాతృ చిన్న తీర్ధ స్థి
ది" బ్రాహ్మణాత్ విష్ణుర ఇత్యంతము వరకు చెప్పి "మధు
ము జపించి "ఖంజ మధ్వం" ఇత్యాది జనార్ద
అను" అనువరకు మహావిష్ణువునకు
నివాసి బ్రాహ్మణులను భుజింప చేయవలెను.

అభిశ్రవణపఠనము

త్రాణి దత్త్వోత్క్రమ్య హియోగినాం॥ ౨౧౦॥
భుంజానాం శ్రావయేన్మంత్రాన్ రక్షోఘ్నాన పివైష్ణవాన్
పిత్రాంశ్చ భ్యాసంశ్రావయేదితి వైమనుః॥ ౨౧౧॥
శ్రావయేత్పిత్ర్యే ధర్మశాస్త్రాణి చైవహి॥
పురాణాన్యఖిలానిచ॥ ౨౧౨॥

ముందు గాను విత్రములు రక్షోఘ్నములు వైష్ణవములు, పైత్ర
యమును, ధర్మశాస్త్రములను, ఆఖ్యానములను, ఇతిహాసము
ను వలెను. అని మన్వాదులు చెప్పుచున్నారు.

తృప్తాన్ జ్ఞాత్వా మధుమతీస్త్రిస్సంశ్రావయేద్ధ
అక్షన్నమీమదంతేతిచతుర్థింశ్రావయేద్ద్విజం॥ ౨౧౩॥
భోజన మైనపిమ్మట "మధువాతాః" ఇత్యాది మూడు ఋక్కులను పఠించి "అక్షన్న

మీమదంత "అనువాకమంత్రమును కూడ పఠింపవలెను.

భోజనానంతరకృత్యము

శ్రాద్ధోత్థసంపాదితపాచితాన్న
దానాది సంపన్న మితీహ పృష్ట్వా।
పిండప్రదానార్థమతో ఖిలాన్నా
దుచ్ఛిష్ట పిండార్థ మిహాభ్యక్షేత॥ ౭౧౪॥

"మయాకృతంశ్రాద్ధంసంపన్నం" అనికర్త భోక్తలను అడిగి పిండప్రదానము కొఱకు ను ఉచ్ఛిష్టపిండము కొఱకును' అన్నమును వేరుగా తీసి ఉంచవలెను.

కిమన్నశేషః క్రియతామితీహ
సవేద యేచ్ఛేషమిమం ద్విజేభ్యః।
ఇష్టైస్సహేష్టైస్సహభుంజతామి
త్యత్రాపిశిష్టాన్నమతో గృహీత్వా॥ ౭౧౫॥
యేఅగ్నిదగ్ధా ఇతిమంత్రముక్త్వా
చ్ఛిష్టాంతికేన్నం ప్రకిరేత్తుభూమ్యాం।
అథోత్తరాపోశన ముక్తమాహాం
తేషుద్విజేషుస్వదితంహివాచయేత్ ॥ [illegible] ॥

"పిండార్థంప్రాశనార్థంబోధ్యశ్చాన్నశేషఃకింక్రియతాం" అనికర్త అడుగగా భోక్తలును "ఇష్టైరిష్టైస్సహభుజ్యతాం" అనిప్రత్యుత్తరము చెప్పవలెను. అనంతరము అన్నమునుగ్రహించి" యేఅగ్నిదగ్ధాః" అనుమంత్రముతో ఉచ్ఛిష్టసమీపమునందు భూమిమీద అన్నమును వేయవలెను. అనంతరము ఉత్తరాపోశనము చెప్పబడినది. హస్తప్రక్షాళనములు అయినతర్వాత ఆచమనముచేసి బ్రాహ్మణులుస్వదితము చెప్పవలెను.

శ్రాద్ధభోక్తృవిసర్జనము

పిత్రర్థవిప్రానధిరో ఏ తేషాం
దేవార్థవిప్రానపివాచయేత్తతః ॥ ౭౧౭॥
స్వస్తివాచ్యంతతఃకుర్యాదక్షయ్యోదకమేవచ।
మయాకృతంశ్రాద్ధమన్నమక్షయ్యోదకమస్త్వితి॥ ౭౧౮॥

బ్రూతేత్యుక్తే ద్విజా బ్రూయురస్త్వత్యుద్యోదకం త్వితి।
స్వాహాం స్వధాం వాచయిష్యే ఇత్యుక్తే వాచ్యతామితి॥ ౨౧౯ ॥

భోక్తలను "అక్షయ్యమస్తు" అని అడుగవలెను. అనంతరము స్వస్తివాచనము చెప్పవలెను. పిమ్మట "మయా కృతం శ్రాద్ధమస్త్వితి సమ్యోదకం స్వస్తి బ్రూత" అని కర్త అడుగగా భోక్తలు "అస్త్వక్షయ్యోదకం" అని ప్రత్యుత్తరము చెపవలెను. తర్వాత "స్వాహాం చ వాచయిష్యే స్వధాం చ వాచయిష్యే" అని అడుగగా "వాచ్యతాం" అని భోక్తలు అనవలెను.

బ్రూయుః ఋచేత్యాదియజుర్భిరేవ
భూమావపాం నిక్షిపేదుదకం పితృభ్యః।
పితామహేభ్యః ప్రపితామహేభ్య
స్స్వధోచ్యతామిత్యుదితే ద్విజానాం ॥ ౨౨౦ ॥
అస్తు స్వధేత్యేవ బ్రూయుః ప్రతివాజలసేచనం।
స్వధాస్సంపద్యంతాం సంపద్యంతాం స్వధా ద్విజాః ॥ ౨౨౧ ॥
విశ్వేదేవాః ప్రీయంతాం ప్రీయంతాం విశ్వేదేవాః।
వాజేవాజే ఋచం జప్త్వా విప్రానుత్థాపయేత్తతః ॥ ౨౨౨ ॥

అనంతరము "ఋచేత్వా ఋచేత్వా" ఇత్యాది మంత్రములతో భూమిమీద ఉదకము ఉంచవలెను. కర్తపితృభ్యస్స్వధోచ్యతాం పితామహేభ్యస్స్వధోచ్యతాం ప్రపితామహేభ్యస్స్వధోచ్యతాం అని అడుగగా, భోక్తలు "అస్తుస్వధా" అని చెప్పవలెను. ఇప్పుడు గాని భూమిమీద ఉదకమును ఉంచవలెను. ఆ తరము "స్వధాస్సంపద్యంతాం" అని అడుగగా "సంపద్యంతాం స్వధాః అని యు, 'విశ్వేదేవాః ప్రీయంతాం" అని అడుగగా "ప్రీయంతాం విశ్వేదేవాః" అని యూ సమాధానము చెప్పవలెను. తర్వాత "వాజేవాజే" అను ఋక్కును జపించి బ్రాహ్మణులను లేవనెత్తవలెను.

యజ్ఞోపవీత్యేవ కృత ప్రదక్షిణ
స్తత్పాదసంవాహనమాచరేద్ధ్రువం।
తాంబూలగంధాక్షతదక్షిణాని
దత్వా ప్రయాచేత వరాని మాన్యాన్ ॥ ౨౨౩ ॥

దాతారోనోభివర్ధంతామిత్యాదిప్రార్థయేద్ద్విజాన్।
అపరాధాన్ క్షమధ్వంహీత్యాపీమాంతమనుప్రజేత్ ॥ ౭౨౮॥
ఉద్వాసయేద్విప్రవిసర్జనాంతే
తూష్ణీం ఛిష్టపాత్రాణిసుతాదిభిస్సత్।

యజ్ఞోపవీతిర్భూత్వా బ్రాహ్మణులకు ప్రదక్షిణముచేసి నమస్కరించెను. తాంబూలము, గంధము, అక్షతలు, దక్షిణ, ఇచ్చి "దాతారోనోభివర్ధంతా[illegible]" [illegible] తో అడిగెను "అపరాధాన్ క్షమధ్వంహి" అని ప్రార్థించినిమాంతము [illegible] వెళ్లెను. భోక్తృవిసర్జనమైనతర్వాత పుత్రాదులు ఉచ్ఛిష్టపాత్రలను [illegible]

పిండప్రదానము

ప్రత్యేక్య పిండస్థలమత్రకర్తా
చమోస్యాపవిశ్యైవసదక్షిణాస్యః॥ ౭౨౯॥
ప్రాచీనావీత్యవచాసూన్నియమ్యా
ద్యాత్స్మింప్రాద్దే పిండదాన[illegible]ప్యే।
వేద్యాందై్వదందక్షిణాగ్రాంస్సమూలాం
తాన్సగ్రాన్దర్భాంత్సవ్యగాస్త్రీయతూష్ణీం॥ ౭౩౦॥
పిత్రాదిభ్యః పూర్వభాగేస్వహాశ్చ
న్మాత్రాదిభ్యోథానపూర్వాగ్రతిలాంశ్చ
దద్యాత్పిత్రేత్రైవతీర్థేనతేషు
దర్భేష్వేవమాతామహపాత్రక్రమేణ ॥ ౭౩౧॥
మార్జయంతాంమమపితరఇత్యాదిప్య[illegible]మోః
యథాలింగందక్షిణాపవర్గాన్పిండాంస్తిలోదకాన్ ॥ ౭౩౨॥
జాన్వాభ్యస్యవ్యంత్వాహాప్రైతృకేణ
తీర్థేనపిండాన్ హుతభుక్తశేషే।
సంస్పృజ్యదద్యాత్తిలవారిభూయ
స్తన్మంత్రపాత్రక్రమతోతదూర్ధ్వం ॥ ౭౩౩॥

మాతామహశ్రాద్ధకృతో యదిస్యు
ర్వేద్యాందిశిప్రాక్తిలవారిపిండాన్ ।
దద్యుర్హిపిత్రోర్మృతవాసరాదౌ
పిండార్ఘ్యదానే ద్విజజగ్ధదేశే ॥ ౨౩౦ ॥

స్యాద్యేచపాత్రేతిహిపిత్ర్యప్రస్థితి
స్స్యాద్యాశ్చపాత్రేతిచమాతృప్రస్థితిః ।
పిత్రాంశ్చతేచేత్యథతాశ్చమాతౄః
పిత్రాంశ్చతృప్యంతుభవంతఏవ ॥ ౨౩౧ ॥

మాతౄశ్చతృప్యంతు భవత్యఊర్ధ్వం
తథోభయోస్తృప్యతతృప్యతేతి ॥ ౨౩౨ ॥

పుత్రాన్పౌత్రానిత్యృచాభాజనేనా
విచ్ఛిన్నాంబుత్రిఃప్రసవ్యంప్రసించేత్ ।
సర్వాన్పిండాంశ్చార్ఘ్యహోమార్థపాత్రా
ణీహాన్యగ్న్యాభతానికృత్వాతఊర్ధ్వం ॥ ౨౩౩ ॥

అనుచ్ఛ్వసంస్తృప్యతతృప్యతేతి
యజుస్త్రిరుక్త్వోత్క్ష్యచభాజనాని ।
ద్వంద్వంవిసృజ్యాత్రచపిండపూజాం
కృత్వాపిత్రౄన్ప్రార్థ్యథవర్తమానే ॥ ౨౩౪ ॥

ఇత్యాదిచోక్త్వాప్యపివాద్విజేగ్నౌ
పిండార్హతోష్పేద్గ్వ్యథపిండదేశే ।
సంప్రోక్ష్యచాన్నాదఖిలాద్గృహీత్వా
గ్రాసావరార్థ్యంగ్రసితవ్యమత్ర ॥ ౨౩౫ ॥

మంత్రేణచాథప్యుపవీతినైవ
కర్తవ్యమత్రాచమనంతదానీం ॥ ౨౩౬ ॥

> షాలేధృత్వా భస్మమచ్చందనంవా
> శిష్టైరిష్టైర్బంధుభిఃప్రోష్యవర్గైః।
> నిత్యశ్రాద్ధేనైవసార్ధంసుహృద్భి
> ర్భుంజీతైవాభ్యాగతాన్సాధుభిశ్చ ॥౨౩౭॥

బ్రాహ్మణవిసర్జనానంతరము కర్త, పిండప్రదానప్రదేశమునకు వచ్చి, కూర్చునిఆచమనము చేసి, దక్షిణాభిముఖుడై ప్రాచీనావీతము చేసికొని, ప్రాణాయామము చేసి "అస్మిన్మాసిశ్రాద్ధే పిండప్రదానం కరిష్యే,, అని సంకల్పించి, వేదికయందు మూలములు కలిగినట్టియు, అగ్రములు కలిగినట్టియు దర్భలను దక్షిణాగ్రములు గాను, రెండు పంక్తులు గాను పరవవలెను. తనకు పూర్వదిక్కున పిత్రాదులకును, తనకు పశ్చిమ భాగమున మాత్రాదులకును, మంత్ర ప్రశ్నోక్త పాఠ క్రమముగా "మార్జయంతాంమమపితరః" ఇత్యాదిమంత్రములతో పితృతీర్థమునుండి తిలోదకమును దక్షిణసమాప్తిగా ఇవ్వవలెను. అనంతరము ఎడమమోకాలిని భూమిమీద మోపి హుతశేషములను కలిపి పితృతీర్థముతో దక్షిణసమాప్తిగా పిండప్రదానము చేసి పూర్వోక్తప్రకారముగా తిరిగి తిలోదకమును ఇవ్వవలెను. మాతామహశ్రాద్ధాధికారులైనచో వేదికయందు తూర్పుదిక్కున తిలోదకమును పిండములను ఇవ్వవలెను. మాతాపితరుల ప్రత్యాబ్దికశ్రాద్ధాదులయందు, బ్రాహ్మణభోజన ప్రదేశమునందే పిండప్రదానము చేయవలెను. "యేచవోత్రయేచాస్మాస్వాగసంతే ... , శ్చవోత్రయాశ్చాస్మాస్వపగసంతే" ఇత్యాది మంత్రములచే పిత్రాద్యావాహనస్థానము చేసి "పుత్రాన్పౌత్రానభితర్పయంతీః" అనుయజుస్సుతో అరులో నీళ్లుపోసి అచ్ఛిన్నధారగాను అప్రదక్షిణముగాను పిండములకు ముమ్మారు చుట్టూత్రిప్పవలెను. తర్వాత ... పాత్రలను హోమపాత్రలను బోర్లించి, అనంతరము ఊపిరి విడువకుండా "తృప్యత తృప్యత తృప్యత" అను మంత్రమును ముమ్మారు ఉచ్చరించి, ఆకులను బోర్లించిన పాత్రలను ప్రోక్షించి బోర్లించిన పాత్రలను రెండేసి రెండేసి చొప్పున మరియొకచోట ఉంచి పిండములనుపూజించి "ఓం ఓం అద్య-పూర్వోక్త ... మాసిశ్రాద్ధేష్వపి తామహప్రపితామహ ... " ఇత్యాది, గయాపిండసదృశాభి ... అని వచనము చేసిధ్యానించి, ఉదకములయందుగాని, అగ్నియందుగాని, ఉంచవలెను. లేక గోవులకుగాని. బ్రాహ్మణులకుగాని, పెట్టవలెను. ... తపిండప్రదానప్రదేశమునందుప్రోక్షించిసమస్తాన్నమునుండి పిడచను తీసి ప్రాచీనావీతియై "ప్రాణేనివిష్టో,,అనుమంత్రముతో భక్షించి,ఉపవీతియై ఆచమనము చేసి ... అనంతరము ఫాలమునందు భస్మమునుగాని, మృత్తును గాని, చందనమునుగాని, ధరించి.

శిష్టులు, ఇష్టులు, బంధువులు, ప్రావ్యవర్గము, మిత్రులు, అభ్యాగతులు, అన్నార్థులుమొ
దలగువారితో కలసి భుజింపవలెను.

అష్టకాశ్రాద్ధము

మాఘేమాసేకృష్ణపక్షేష్టమీయా
జ్యేష్ఠానక్షత్రాన్వితానన్వితావా।
విఘ్నేత్పన్నే ఫాల్గునేమాసికృష్ణా
ష్టమ్యాందధ్నాహోమపర్వాత్రకార్యః ॥ ౨౩౮ ॥

మాఘబహుళాష్టమినాడు జ్యేష్ఠానక్షత్రమున్నను లేకపోయినను అష్టకాశ్రాద్ధము చేయవలెను. మాఘమాసములో విఘ్నము సంభవించినయెడల ఫాల్గునబహుళాష్టమినాడు చేయవలెను. అష్టకాశ్రాద్ధమునందు దధిహోమముచేయవలెను.

ప్రాతఃకృత్వాబ్రాహ్మణామంత్రణాని
స్నాత్వాకాలేకర్మనిర్వర్త్యనిత్యం।
స్యాత్ప్రాచీనావీత్యసౌదక్షిణాస్యః
ప్రాణానాయమ్యాష్టకాశ్రాద్ధకర్మ ॥ ౨౩౯ ॥
కరిష్యఇత్యగ్నిముఖాద్యథాజ్య
భాగావసానేధ గృహాగతేషు।
విప్రేషుసంకల్పముఖాదినాసౌ
దానాంతపర్యాప్తక్రియతామితీర్య ॥ ౨౪౦ ॥
లబ్ధాభ్యనుజ్ఞో దధిసంగృహీత్వా
దధ్నైవకార్యాగ్నిముఖాహుతిస్తు।
ఆజ్యేనకేచిత్తదసాధుచాత్రా
గ్నిస్విష్టకృద్భ్యాంహవిషోపృథక్త్వాత్ ॥ ౨౪౧ ॥

అష్టమినాడు ప్రాతఃకాలమున బ్రాహ్మణులను నిమంత్రించి, మధ్యాహ్నకాలమున స్నానముచేసి, నిత్యకర్మను చేసికొని, ప్రాచీనావీతియై దక్షిణాభిముఖుండుగా కూర్చుని, ప్రాణాయామముచేసి "అష్టకాశ్రాద్ధంకరిష్యే,, అని సంకల్పించి, అగ్నింధనాద్యాజ్యభాగాంతముదాక చేసి, బ్రాహ్మణులురాగా సంకల్పాది వస్త్రప్రదానాంతము వరకుచేసి.

"ఋద్ధియతామగ్నౌచక్రియతాం" అని అడిగి భోక్తలవలన అనుజ్ఞను పొందినవాడైదధి చేత ముఖాహుతి చేయవలెను. ఆజ్యముతో ముఖాహుతినిచేయవలెనని కొందఱుచెప్పు చున్నారు గాని అగ్నిస్విష్టకృత్తులకు హవిస్సు ఒక్కటే అగుటవలన ఆపక్షము శాస్త్ర సంమతము కాదు.

ఆచార్యవాచఃకిలపార్వణేనా
తోన్యానికర్మాణితదాదిశబ్దాః ।
యథోపదేశంత్వితిదేవతాన్స్వ
రగ్నిగ్స్విష్టకృతంచాంతరేణ ॥ ౨౮౨ ॥
ఇత్యంతముద్దిశ్యహవిష్యమేకం
ఆచార్యఏవాహపృథఙ్నతస్మాత్ ।
ఏకంహవిస్త్వగ్నిముఖాహుతిప్ర
ధానాహుతిస్విష్టకృదాహుతీనాం ॥ ౨౮౩ ॥
తస్మాద్ధిన స్విష్టకృతాన్నహోమే
ష్వన్నేనకార్యాగ్నిముఖాహుతిస్యాత్ ।
తతఃప్రధానాహుతయస్తతోగ్రా
గ్నిస్విష్టకృత్యాదితివాక్రమోయం ॥ ౨౮౪ ॥

"పార్వణేనాతోన్యానికర్మాణి" ఇది మొదలుగువన్నియు ఆచార్యవాక్యములే. యథోపదేశందేవతాః ఇత్యాది అగ్నిగ్స్విష్టకృతంచాంతరేణ, ఇత్యంతము వఱకు ఉద్దేశించి ఆచార్యుడు ఒకహవిస్సునే చెప్పియున్నాడు. వేఱుగా చెప్పలేదు. అందువలన అగ్నిముఖాహుతి, ప్రధానాహుతి, స్విష్టకృదాహుతులకు ఒక్కటేహవిస్సునే చేయవలెను. అందువలననే చరుహోమమునందు అన్నముతో ముఖాహుతిని చేసి, ప్రధానహోమములను చేసి, అనంతరము స్విష్టకృద్ధోమముచేయావలెను. ఇట్లుహోమక్రమము చెప్పబడినది.

యజ్ఞోపవీతీజుహుయాదాఘార్యాద్యుదితాత్క్రమాత్ ।
దధిహోమమిమాప్రాయశ్చిత్తహోమాంతమిత్యుత ॥ ౨౮౫ ॥

ఆఘారాదులను, ప్రాయశ్చిత్తహోమసహితము అగు దధి హోమము యజ్ఞోపవీతియై చేయవలెను.

ప్రాహ్ణే తు దధ్యంజలిహోమః కర్మ
తస్య పూర్వ్యహ్ని బ్రాహ్మణభోజనం జగుః।
కేచిత్ప్రధానత్రయయుక్తమష్టకా
శ్రాద్ధం వినాగ్నౌకరణం కథం భవేత్ ॥౨౦౭॥
పూర్వాహ్ణే ద్రవ్యవిధేరభావత
స్సూత్రే తు కాలప్రతిషిద్ధ్యనుక్తితః।
కార్యేషు మగ్నౌకరణస్య సిద్ధయే
పరాహ్ణకాలే దధిహోమ ఈరితః ॥ ౨౮౮ ॥

పూర్వాహ్ణకాలమున దధ్యంజలిహోమమును చేసి, బ్రాహ్మణులకు భోజనము పెట్టవలెనని కొందఱు చెప్పుచున్నారు గాని అదియుక్తముగాదు. ప్రధానత్రయయుక్తమగు అష్టకాశ్రాద్ధము అగ్నౌకరణము వినాగా ఎట్లు చేయనగును? అదియుగాక అష్టకాశ్రాద్ధము పూర్వాహ్ణమునందు చేయవలెను అను విధి లేకపోవుటవలనను, సూత్రమునందు కాల ప్రతిషిద్ధి చెప్పబడకపోవుటవలనను, అగ్నౌకరణము సిద్ధించుటకై అపరాహ్ణమునందు దధి హోమము చేయవలెనని చెప్పబడినది.

అతోఽష్టకాఖ్యేషు పైతృదైవతం
తద్దధ్నస్సహాంజలినాజుహోతి।
స్థానే స్వపూపాదిక హోమకర్మణాం
పరామ్యస్య పైతృప్రతినిధ్యుదీరితం॥ ౨౦౯ ॥

అష్టకాశ్రాద్ధదేవతలకు దధ్యంజలిచేతనే హోమము చేయవలెను. అపూపాది హోమస్థానమునందు ప్రతినిధిగా దధి చెప్పబడినది.

అపూపమాంస స్నవపాజ్యహోమ
పిష్టాన్నహోమా ఇతిపంచకానాం।
స్థానేయమేకో దధిహోమ ఏవా
చార్యేణ తూక్తో హికలాయుగేస్మిన్ ॥౨౪౯॥

అపూప, మాంస, అన్న, వపా, ఆజ్య, పిష్టాన్న హోమములు అను అయిదుహోమములకు కలిగియుండు స్థానమందు ప్రతినిధిగా దధిహోమము చేయవలెనని ఆచార్యుడు చెప్పియున్నాడు

అన్యేనచోపస్తరణావదానా
భిఘారణాన్యేవహికారయిత్వా।
కర్తవ్యకధ్యంజలిహోమమంత్ర
స్స్యాద్యాం జనాఇత్యథతేనదత్వా ॥౭౯॥
దర్వ్యాత తస్స్విష్టకృతంచహుత్వా
తల్లేపయోరాద్యఖిలంసమాప్య।
అన్నాభిమర్శద్విజభోజనాది
శిష్టేనదధ్నాసహపిండదానం ॥౮౦॥

ఉపస్తరణము, అవదానము, అభిఘారణము, ఇతరునిచే చేయించి "యాంజనాః" అను మంత్రముతో దధ్యంజలిహోమము చేసి, దర్విచే స్విష్టకృద్ధోమమును చేసి, లేపయోరితి త్యాది తంత్ర శేషమును సమాప్తిపొందించవలెను. అన్నాభిమర్శనయుత బ్రాహ్మణ భోజనమైనపిమ్మట మిగిలిన దధితో పిండప్రదానము చేయవలెను.

అన్వష్టకాశ్రాద్ధవిధిస్తుమాసి
శ్రాద్ధేనవిజ్ఞేయఇహావికారః।
సర్వేషుహోమేష్వపిపైతృకేషు
తూష్ణీం ప్రసవ్యంనిరృతేర్దిశం హి ॥౮౧॥
ఆరభ్యతాద్దక్షిణతోపవర్గావాక్యా
త్సమంతతఃపరిషేచనంస్యాత్।

అన్వష్టకాశ్రాద్ధము మాసిశ్రాద్ధమువలెను. వికృతి ఏమియు లేదు. సమస్తపైతృక హోమములయందు నైఋతి దిక్కున ప్రారంభించి దక్షిణాపవర్గముగాను మంత్రరహితముగాను సమంతపరిషేచనము చేయవలెను.

ప్రత్యాబ్దికాదులయందు ఇధ్మతంత్రము లేదు.

పిత్రోస్సపిండీకరణక్రియాయా
మేవాగ్నిమిధ్మాద్యఖిలంచకుర్యాత్ ॥౮౩॥
తయోర్మృతాహాదిషునాగ్నితంత్రం
కర్తవ్యమగ్నౌకరణాదిసర్వం ॥౮౪॥

మాతాపితరుల సపిండీకరణమునందు ఇంధ్మశంత్రమును చేయవలెను. ప్రత్యాబ్దికాదులయందు ఇధ్మశంత్రము మాని అగ్నౌకరణాదికమున్ను చేయవలెను.

సంస్థామాసిశ్రాద్ధేప్వేధ్మశంత్రం
కర్తవ్యంస్యాన్నోప్రత్యాబ్దికాదిషు కః।
యస్మిన్నాతేత్యాదిపూర్వమంత్రప్రత్యాబ్ద
శేషగ్రాసప్రాశనాంతంసమానం ॥౭౧౫॥

సంస్థామాసిశ్రాద్ధమునందే ఇంధ్మశంత్రమును చేయవలెను గాని ప్రత్యాబ్దికాదులందు చేయగూడదు. అగ్నౌకరణాది శేషగ్రాసప్రాశనము వఱకు మాసిశ్రాద్ధమునందు లేక ప్రత్యాబ్దికాదులయందు చేయవలెను.

ప్రాద్ధమునందుప్రధానత్రయనిరూపణము

[illegible] ద్ధప్రసంగాదధునాసమస్త
శ్రాద్ధక్రియాణాంక్రియతేవిచారః॥

[illegible] సంగమువలన సమస్తశ్రాద్ధకర్మలు వివరింపబడుచున్నవి

శ్రాద్ధేత్రీణిప్రధానానిబ్రాహ్మణానాంచభోజనం।
ఔపాసనాగ్నౌకరణంపిండదానమమూదిషు ॥౭౧౬॥

శ్రాద్ధములయందు బ్రాహ్మణభోజనము, అగ్నౌకరణము, పిండప్రదానము, అను నవి ప్రధానములు అని చెప్పబడుచున్నవి.

దర్శయందు మాతామహశ్రాద్ధవిచారము

శ్రాద్ధేష్వప్యేతాదృశేష్వేవమేవ
పిత్రోశ్చైకంచాత్రమాతామహానాం।
[illegible] గజ్యాదేకంభోజయేచ్చోభయోరి
త్యేషోద్ధోక్తోద్ధు............ఏవ ॥౭౧౭॥

ఏకంవిప్రం భిన్నగోత్రేషుపిత్ర్యే
దైవత్యేషుప్రాశయేన్నోదపాది।
ఇత్యేషోధోదృశ్యతేనూత్రభాష్య
స్మృత్యర్థేష్వప్రాహతంయాజ్ఞవల్క్యః ॥౭౧౮॥

దర్శశ్రాద్ధాదులయందు మాతాపితరులకొక బ్రాహ్మణుని మాతామహులకు ఒక్క బ్రాహ్మణుని భుజింపచేయవలెను. భిన్నగోత్రములకు పితృమాతామహస్థానములయందు ఒక బ్రాహ్మణునిభుజింపచేయకూడదు. అనిసూత్రములయందు, భాష్యమునందు, స్మృతులయందు చెప్పబడియున్నది.

ద్వౌదైవే ప్రాక్త్రయః పిత్ర్యే ఉదగేకైకమేవవా।
మాతామహానామప్యేవంతంత్రంవా వైశ్వదైవికం ॥ ౭౫౯ ॥

విశ్వేదేవస్థానమునందు ఇద్దరిని పితృస్థానమునందు ముగ్గురిని కూర్చుండబెట్టవలెను లేదా ఒకొక్కని ఐనను కూర్చుండబెట్టవలెను. మాతామహస్థానమునందును ఇట్లే చేయవలెను బ్రాహ్మణులు ఇద్దరుదొరికినచో విశ్వేదేవస్థానమునందు తంత్రము చేయవలెను. అని యాజ్ఞవల్క్యుడు చెప్పియున్నాడు త్రిశశ్రాద్ధము౬౧౦-శ్లోకమునందు వివరించబడినది.

లభ్యేతేచేద్ద్వౌబ్రాహ్మణౌ ద్వౌపితృభ్య
శ్చైకంచైకంచాపిమాతామహానాం।
ఏవంయోజ్యంస్థండిలం వైశ్వదేవం
కార్యంవిజ్ఞానేశ్వరేణైవముక్తం ॥ ౭౬౦ ॥

ఇద్దరుబ్రాహ్మణులు లభించినయెడల పితృస్థానమునందొకనిని, మాతామహస్థానమునందొకనిని కూర్చుండబెట్టి విశ్వేదేవస్థానమునందు స్థండిలవిధానముగా చేయవలెనని పూర్వోక్త యాజ్ఞవల్క్యవచనమునకు విజ్ఞానేశ్వరుడుటీకను వ్రాసియున్నాడు.

సూత్రేపిత్ర్యంశ్రాద్ధకర్మవచోక్తం
దోషాభావాన్నాత్రమాతామహానాం।
యద్యప్యేకో బ్రాహ్మణోలభ్యతేతం
పిత్రర్థంవాభోజయేద్వైశ్వదేవం ॥ ౭౬౧ ॥

కృత్వాతత్రస్థండిలంకౢప్తమన్నం
ప్రాశ్యేద్వాగ్నౌబ్రహ్మచారిభ్యఏవ।
దద్యాద్విద్యార్థిభ్యఏవంవసిష్ఠః
ప్రాహేత్యుక్తంతత్రసాదృశ్యనాద్యైః ॥ ౭౬౨ ॥

యద్యేకం భోజయేచ్ఛ్రాద్ధే దైవం తత్ర కథం భవేత్।
అన్నం పాత్రే సముద్ధృత్య సర్వస్య ప్రకృతస్య చ ॥౭౬౩॥
దేవతాయతనే కృత్వా తత్ర శ్రాద్ధం ప్రకల్పయేత్।
ప్రాస్యేదగ్నౌ తదన్నంతు దద్యాద్వా బ్రహ్మచారిణే॥

సూత్రమునందు పితృశ్రాద్ధము చెప్పబడినది విధించబడకపోవుట వలనదోషము లేదు గనుక మాతామహశ్రాద్ధము చేయనక్కఱలేదు. ఒక్క బ్రాహ్మణుడే లభించిన యెడల అతనిని పితృవర్గమునకు భుజింపచేసివిశ్వేదేవస్థానమునందు స్థండిలమును కల్పించి ఒక [illegible] అన్నమును వేఱుగాయుంచి ఆఅన్నమునుఅగ్నియందు వ్రేల్చవలెను. లేదా [illegible] బ్రహ్మచారికి యియ్యవలెను అనిసుదర్శనాదులు "యద్యేకం", ఇత్యాది రెండు శ్లోకములను తమభాష్యాదులయందుదాహరించి వ్రాసియున్నారు.

"[illegible]శ్రాద్ధం గయాశ్రాద్ధం శ్రాద్ధంచాపరపక్షికం।
ఏకమప్యాశయే ద్విప్రం పిండానర్ఘ్యం పృథక్పృథక్॥
ఇదం వచనమ్మాతాపితృవర్గద్వయాత్మకం। మాతామహ వచో భావాచ్ఛ్రాద్ధే కస్మిన్నథ గౌతమః॥౭౬౬॥ పితరో యత్ర పూజ్యంతే తత్ర మాతామహో ధ్రువం। అవిశేషేణ కర్తవ్యం విశేషాన్నరకం వ్రజేత్ ॥౭౬౭॥
ఇత్యాది వాక్యాని బహూని సంతి
మాతామహశ్రాద్ధపరాణి తేషాం।
అర్థోయమేతే ష్వసుతస్య మాతా
మహస్య యచ్ఛ్రాద్ధకృదేవతస్య ॥౭౬౮॥
తస్మాద్ధి పుత్రీకృత పుత్రికాత్మజా
మాతామహస్యాఖిల రిక్థహారిణః।
అథాసురోద్వాహిత పుత్రికాత్మజా
స్తచ్ఛ్రాద్ధకృత్యే హ్యధికారిణ స్త్రయః ॥౭౬౯॥

"దర్శశ్రాద్ధము, గయాశ్రాద్ధము, మహాలయశ్రాద్ధము, వీనియందు ఒక బ్రా

హ్మణుని భుజింపచేసి పిండములను అర్ఘ్యమును వేఱువేఱుగా ఇయ్యవలెను,, అను ఈవచ నమునందు మాతామహశబ్దము లేకపోవుటవలన మాతాపితృవర్గములనే బోధించుచున్నది. మాతాపితరులను పూజించునపుడు మాతామహాదును కూడపూజింపవలెను అట్లు చేయని యెడల నరకప్రాప్తి అగును అని గౌతముడు చెప్పుచున్నాడు మాతామహశ్రాద్ధ విధా యకములగు గౌతమాదివాక్యములు అనేకములు గలవు. పుత్రహీనుడగు మాతామహునకు శ్రాద్ధమును చేయు దౌహిత్రునకు మాతామహశ్రాద్ధమును చేయవలెనని విధించుచున్నవి ఈశ్లోకమునకర్థము, నిరుక్తార్థమేమనగా, పుత్రీకృత పుత్రికాత్మజులు,మాతామహునిస మస్తధనమునకు అధికారులు అనురోధ్యాహిత పుత్రికాత్మజులు, అను యీముగ్గురు మా తామహశ్రాద్ధమును చేయుటకు అధికారులుగాని ఇతరులకు గాచేయవలసిన అగత్యము లేదు నాందీశ్రాద్ధము గయాశ్రాద్ధము, మహాలయముప్రయాగాదితీర్థశ్రాద్ధము. మొదలగు శ్రాద్ధ ములను దర్శాదిశ్రాద్ధములను అనుగ్గాటిచేయవలెను.

న ప్రత్యవాయో కరణే కృతేభ్యుదయ ఇత్యపి।
ఉక్తం సుదర్శనాచార్యైః సూత్రేనుక్త హేతుతః॥౨౨౦॥

సూత్రమునందు చెప్పకపోవుటవలన మాతామహశ్రాద్ధము చేయనిచో ప్రత్యవా యము లేదనియు చేసిన అభ్యుదయము కలుగుననియు సుదర్శనాచార్యుడు తనభాష్య ములో వ్రాసియున్నాడు.

దర్శయందు సంక్రాంత్యాది శ్రాద్ధ నిర్ణయము.

సంక్రాంతి మన్వాది యుగాది వైధృ
త్యలభ్య యోగా వ్యతిపాతముఖ్యాః।
దర్శేనయుక్తా యది తత్రదర్శం
త్యక్త్వోత్తరం త్వాగత మాచరేత్తు॥౨౨౧॥
ఏవం పురాతన నిబంధన కృద్భి రుక్తం
మన్వాద్యశేష తిథయః ఫలకామ్యయుక్తాః।
దర్శస్య చాకరణ ఏవ మహాంశ్చదోష
ఇత్యాదరేణ బహుభి స్స్మృతికృద్భి రుక్తం॥౨౨౨॥

సంక్రాంతులు,మన్వాదులు, యుగాదులు, వైధృతివ్యతీపాద్యలభ్యయోగములు దర్శ ముతో వచ్చినయెడల దర్శశ్రాద్ధమును మాని ఆగంతుకములగు సంక్రాంత్యాదిశ్రాద్ధమును

చేయవలెనని ప్రాచీన నిబంధన కారులు చెప్పుచున్నారు. సంక్రాంతి మన్వాదిశ్రాద్ధములు కామ్యశ్రాద్ధములనియు దర్శశ్రాద్ధము చేయనియెడల ప్రత్యవాయము కలుగుననియు అనేకులగు స్మృతికర్తలు.

"ననిర్వపతి యశ్శ్రాద్ధం ప్రమీత పితృకోద్విజః।
ఇందుక్షయే మాసి మాసి ప్రాయశ్చిత్తీయతే హిసః॥
అమావాస్యా వ్యతీపాత పౌర్ణమాస్యష్టకాసుచ।
విద్వాం శ్చ్రాద్ధమకుర్వాణః ప్రాయశ్చిత్తీయతేహిసః"

అని సమస్మృతులయందు వ్రాసియున్నారు. ఈశ్లోకములకు అర్థము దర్శశ్రాద్ధావశ్యకతయందు వ్రాయబడుటవలన తిరిగి ఇచ్చట వ్రాసిన గ్రంథవిస్తరభయముచే వ్రాయలేదు.

సమాన దైవత్య సమానకాల
సమాన కర్మైక ఫలాధికావంతి।
శ్రాద్ధాని చాయాంతిదినేచ యస్మిం
స్తేనైవ సర్వాణి కృతార్థకాని ॥౭౨౩॥

సమానదైవత్యములు, సమానకాలములు, సమానకర్మలు, తుల్యఫలములు అగు అనేక శ్రాద్ధములు ఒకదినమందు సంభవించినయెడల వానిలో ఒకశ్రాద్ధమును చేసిన మిగిలిన శ్రాద్ధములు కృతార్థములు అగును.

దర్శస్య కర్మాధిక కారణత్వా
ద్దర్శేన సిద్ధిర్భవతీ తరేషాం।
స్వల్పక్రియావన్మను సంక్రమాద్యై
ర్దర్శోనసిధ్య త్యథతైఃకదాచిత్ ॥౭౨౪॥

దర్శశ్రాద్ధము అధికకర్మకలది అగుటవలన దర్శశ్రాద్ధముతో సంక్రాంత్యాదిశ్రాద్ధములుసిద్ధించును గాని స్వల్పకర్మగల సంక్రాంత్యాది శ్రాద్ధములతో దర్శశ్రాద్ధము సిద్ధించదు.

సత్యత్వదోష శ్రవణప్రధాన
త్రయాత్మకత్వాగ్రత ఈరితత్వాత్।
సర్వాసు శాఖాస్వవిగీతశిష్టా

చారాచ్చ దర్శేన సమానకించిత్ ॥ ౭౭౫॥

నిత్యకర్మ యగుటవలనను, ప్రధానత్రయ యుక్తమగుటవలనను, ప్రథమమున చెప్పబడుటవలనను, సమస్తశాఖీయ శిష్టులచే ఆచరింపబడుచుండుటవలనను దర్శశ్రాద్ధము సంక్రాంత్యాదిశ్రాద్ధములకంటె అధికమైనది. దానితో సమమైనశ్రాద్ధములేదు.

దర్శః ప్రధాన త్రితయేన యుక్త
స్సంక్రాంతి కాద్యా ద్విజభోజనాంతాః।
స్యాత్ప్రత్యవాయో హ్యకృతేతు దర్శ
శ్రాద్ధేన దోషశ్రవణం పరేషాం ॥ ౭౭౬॥

దర్శశ్రాద్ధము ప్రధానత్రయముతో గూడినది. సంక్రాంత్యాదిశ్రాద్ధములు బ్రాహ్మణభోజనము మాత్రము కలవి. దర్శశ్రాద్ధముచేయని యెడల ప్రత్యవాయము కలుగును. సంక్రాంత్యాది శ్రాద్ధములు చేయనియెడల ప్రత్యవాయములేదు.

దర్శే ఆబ్దికనిర్ణయము

పిత్రోర్మృతాహేయదిచేత్కుహూదినే
హ్యనాహితాగ్ని కుతపేసమారభేత్।
శ్రాద్ధంసమాప్యాథపితుః క్రతుస్తతో
మాశ్రాద్ధమిత్యుక్త మనాహితాగ్నిభిః ॥ ౭౭౭॥
చేదాహితాగ్నిస్తుకృతాబ్దిక స్తతో
న్వాధానకృత్స్యాచ్చతతఃపితుః క్రతుః।
తతఃప్రధానత్రయయుక్త దర్శ
శ్రాద్ధంహికుర్యాచ్చతురగ్ని కోర్థాత్ ॥ ౭౭౮॥

అమావాస్యనాడు మాతాపితరుల ప్రత్యాబ్దికశ్రాద్ధములు సంభవించినయెడల కర్త అనాహితాగ్ని అయినయెడల కుతపకాలమునందు ప్రత్యాబ్దికశ్రాద్ధమును ప్రారంభించి, సమాప్తిపొందించిన పిమ్మట పిండపితృయజ్ఞమును తర్వాత దర్శశ్రాద్ధమును జరి[illegible]ను. ఆహితాగ్ని అయినయెడల ప్రత్యాబ్దిక శ్రాద్ధమును జరిగించిన తర్వాత అన్వాధానమును, తర్వాత పిండపితృయజ్ఞమును, పిమ్మట ప్రధానత్రయయుక్తదర్శశ్రాద్ధమును చేయవలెను.

పిత్రబ్దే శేనై వక ర్తవ్యనిత్య

శ్రాద్ధే ప్యేకః పాక ఏకో౽గ్నిహోమః।
పత్నీయుక్తా న్భోజయే ద్భోజనేతు
వర్గం వర్గం పిండదానే పృథక్చ ॥౨౨౯॥

పితృదేవతలను ఉద్దేశించి చేయబడు నిత్యశ్రాద్ధమునందు పాకము ఒకటే. అగ్నౌకరణము ఒకటే. భోజనమునందు సపత్నీకులనుగా చెప్పి పిండప్రదానము వేఱు వేఱుగా చేయవలెను.

యస్మిన్ శ్రాద్ధే మాతృమాతామహాద్యా
యేయే ప్రోక్తాస్తేభ్య ఏవ ప్రదద్యాత్।
వృద్ధిప్రత్యబ్దాష్టకాసు గయాయాం
దద్యాన్మాతృభ్యః పృథగ్దృష్టమేవ ॥౨౩౦॥
అష్టకాసుచ వృద్ధౌచ గయాయాం చ మృతేహని।
మాతుః శ్రాద్ధం పృథక్కుర్యా దన్యత్ర పతినా సహ ॥౨౩౧॥

పితృమాతృమాతామహాది శ్రాద్ధములయందు పితృమాతృమాతామహాదులను ఉద్దేశించి పెట్టవలెను. నాందీశ్రాద్ధము ప్రత్యాబ్దికశ్రాద్ధము, అష్టకాశ్రాద్ధము, గయాశ్రాద్ధము, వీనియందు మాతృశ్రాద్ధము వేఱుగా జరిగించవలెను. అని స్మృతులయందు చూడబడుచున్నది. అష్టకలయందు, నాందీశ్రాద్ధమునందు, గయాశ్రాద్ధమునందు, ప్రత్యాబ్దికశ్రాద్ధమునందు మాతృశ్రాద్ధము వేఱు వేఱుగా చేయవలెను.

ఏకదినమందు మాతాపితృప్రత్యాబ్దిక నిర్ణయము.

అత్రాష్టకాస్వితి బహువచనా దన్యశాఖినాం
తిస్రోస్మచ్ఛాఖినాం ద్వేవైహ్యష్టకాన్వష్టకేపిచ॥౨౩౨॥
అన్వష్టకాయాం మేవైకే పిండానుపదిశంతిచ
సూత్రేణైవద్వయోరహ్నో శ్రాద్ధం కర్తవ్యమేవహి॥౨౩౩॥

"అష్టకాసుచ" అను శ్లోకమందు "అష్టకాసు" అని బహువచన నిర్దేశమువలన అన్యశాఖలవారికి అష్టకలుమూడు అనియు ఆపస్తంబసూత్రానుసారులకు అష్టకలు రెండనియు స్పష్టమగుచున్నది. "అన్వష్టకాయా మేవైకే పిండనిదానముపదిశంతి" ఆప-గృ-౨౨-౧౬ అను సూత్రము వలన అష్టకాన్వష్టకలయందు శ్రాద్ధమునుచేయవలెను.

వృద్ధిశబ్దేనవిజ్ఞేయం నాందిశ్రాద్ధంశుభాగమే।

తత్ప్రకారంతూత్తరత్ర వర్ణయిష్యామ్యసంశయం॥ ౭౮॥

వృద్ధిశబ్దము చేశుభకర్మలయందు చేయబడు నాందీశ్రాద్ధము చెప్పబడుచున్నది. ఆ నాందీశ్రాద్ధవిధానము ముందు నిస్సంశయముగా చెప్పబడును.

గయాయామితిశబ్దేన ప్రయాగాద్యఖిలేష్వపి।
గంగాకృష్ణాదితీర్థేషుమాతృశ్రాద్ధంపృథక్చరేత్ ॥ ౭౯॥

"గయాయాం,, అను శబ్దముచే ప్రయాగాది క్షేత్రములయందును, గంగాకృష్ణాది పుణ్యనదులయందును చేయబడు తీర్థశ్రాద్ధమునందు మాతృశ్రాద్ధము వేఱుగా చేయవలెను.

మృతేహనీతివచనాత్స్వపిత్రోరేకదామృతిః।
అనుయానేపివాతస్మిన్దినేకాలాంతరేమృతిః॥ ౮౦॥
మాతుశ్శ్రాద్ధేపృథక్పాకఃపృథగ్బ్రాహ్మణభోజనం।
పిండదానంపృథక్కార్యంపాకైక్యంచాదిషుత్రిషు॥ ౮౧॥

"మృతేహని,, ఇతివచనమువలన తలిదండ్రులు ఒక్కనాడే మరణించినను, సహగమనముచేసినను, తల్లి తండ్రులలో ఒకరొకనాడు మరణించగా కాలాంతరమున ఆరోజుననే మిగిలినవారు మరణించినపుడును, మాతాపితరుల ప్రత్యాబ్దికశ్రాద్ధములు ఒకరోజుననే చేయవలసియుండును గనుక మాతృశ్రాద్ధమునందు పృథక్పాకమును, పృథగ్బ్రాహ్మణభోజనమును, వేఱుగా పిండప్రదానమును చేయవలెను. గాని మాతాపితరులకు ఒకపాకముచే ప్రత్యాబ్దికము జరిగించకూడదు. అష్టకాశ్రాద్ధమునందును నాందీశ్రాద్ధమునందును తీర్థశ్రాద్ధమునందును ఒకపాకముతోనే శ్రాద్ధమును జరిగించవచ్చును.

మృతేహనిపృథక్పాకస్యాగ్నౌకరణసిద్ధయే।
పిత్రోరాబ్దికయోఃపాకఃపృథక్కర్తవ్యఏవహి॥ ౮౨॥

మాతాపితరుల ప్రత్యాబ్దికశ్రాద్ధము ఒకరోజుననే సంభవించినయెడల అగ్నౌకరణముకొఱకు పృథక్పాకము చేయవలసి యున్నది.

మాత్రాదీనాంవై పృథగ్భుక్త్యభావే
వ్యక్తంతాభ్యఃపిండదానంతుతాసాం।
భుక్తిస్సాకంభర్తృభిర్విద్యతేత
త్తద్దైవత్యందార్శికేస్మన్మతేతు॥ ౮౩॥

దర్శశ్రాద్ధమునందు పిత్రాదులతో కలిపి ఒక బ్రాహ్మణునికే పెట్టుటచే మాత్రాదుల కవేఱుగా భోజనము లేకపోయినను పిండప్రదానమును వేఱుగాచేయవలెను. ఆకారణము వలన దర్శశ్రాద్ధము షడ్దైవత్యము అని మామతము.

ఆచార్యేణానుక్తమాతామహానాం
స్మృత్యుక్తేన శ్రాద్ధమంగీకృతం చేత్।
మత్తోన్యేషాం శాఖినామేవ తత్స్యా
త్షడ్దైవత్యం తస్మ తేనో కదాచిత్॥౭౯౦॥

అపస్తంబాచార్యునిచే చెప్పబడనట్టియును, ఇతరస్మృతికర్తలచే చెప్పబడినట్టియును మాతామహశ్రాద్ధము అంగీకరించినయెడల ఆశ్రాద్ధము మనకు విధాయకము గాకపోవుట వలన ఆశ్వలాయనాదిశాఖీయులగువారలకు దర్శశ్రాద్ధము నవదైవత్యమగునుగాని షడ్దైవత్యము ఎన్నటికిని కాదు.

తస్మాత్పిత్రాద్యాస్త్రయస్త్వైవతిస్రో
మాత్రాద్యాస్స్యుర్మాసికస్యామావాస్యయోశ్చ।
ప్రత్యబ్దేతు స్యాత్త్రిదైవత్యమేవ
వృద్ధౌ దైవం స్యాన్నవస్యాచ్చకామ్యే॥౭౯౧॥

తీర్థే యుందద్వాదశ దైవస్యం గయా శ్రాద్ధం మహాలయం।
పిండాగ్నౌకరణాభ్యాం యుక్తశ్రాద్ధస్యైష విధిస్స్మృతః॥౭౯౨॥

ఆకారణము వలన మాసిశ్రాద్ధదర్శశ్రాద్ధములయందు పిత్రాదులుమువ్వురును, మాత్రాదులు మువ్వురును దేవతలు, ప్రత్యాబ్దికశ్రాద్ధము త్రిదైవత్యము, నాందీశ్రాద్ధము నవదైవత్యము. మహాలయశ్రాద్ధము, గయాశ్రాద్ధము మొదలగు కామ్యశ్రాద్ధము ద్వాదశదైవత్యములు. పిండప్రదానము అగ్నౌకరణము గలిగిన శ్రాద్ధముల విధి ఇట్లు స్మృతులయందు చెప్పబడినది.

వ్యతీపాతవైధృత్యాదులయందు శ్రాద్ధవిధి

వ్యతీపాతే వైధృతౌ సంక్రాంతిమన్వాద్యాదిషు సర్వదా।
పిండాగ్నౌకరణే త్యక్త్వా కర్తవ్యం విప్రభోజనం॥౭౯౩॥

వ్యతీపాతవైధృతిమన్వాదిసంక్రాంతియుగాదులయందు చేయబడు శ్రాద్ధమునందు పిండప్రదానమును అగ్నౌకరణమును విడిచి బ్రాహ్మణులకు భోజనము మాత్రము పెట్టవలెను.

సంకల్పశ్రాద్ధకృత్యేషు సహమాతామహైః పితౄన్।
భోజయేదితిశంసంతిగృహ్యజ్ఞాస్సూరయోఖిలాః॥ ౭౮॥

సంకల్పశ్రాద్ధములయందు మాతామహాదులతో పిత్రాదులను కలుపవచ్చును అని గృహ్యశాస్త్రజ్ఞులగు విద్వాంసులు చెప్పుచున్నారు.

కర్కాటకమకరసంక్రాంతిపుణ్యకాలనిర్ణయము

సంధ్యాకాలోర్ధ్వమర్కోయదిమకరగతేస్నానదానంపరేహ్ని
కర్కిణ్యర్కోదయస్సూర్యాత్ప్రాక్సవితరియదిపూర్వేహ్నికర్తవ్యమేవ।
నక్తేసూర్యేకుళీరేహానితదహనిపూర్వోమ్యరన్యేషుకుర్యా
త్పూర్వంచేదర్ధరాత్రాదుపరిపరదినేశ్రాద్ధమేవాపరాహ్ణే

"ఉదయాత్ప్రాక్తనీసంధ్యాఘటికాత్రయముచ్యతే। సాయంసంధ్యాత్రిఘటికాహ్యస్తాదుపరిభాస్వతః" ఇతిస్కాందపురాణే॥ సూర్యోదయాత్పూర్వము ఘటికాత్రయము ప్రాతస్సంధ్యగాను, సూర్యాస్తమయానంతరము మూడుఘటికలవఱకు సాయంసంధ్యగాను సంధ్యాకాలనిరూపణము చేయబడియున్నది. సాయంసంధ్యానంతరము సూర్యుడు మకరమును ప్రవేశించినయెడల మకర సంక్రమణ ప్రయుక్త స్నాన దానాదికము పరదినమునందు చేయవలెను. సాయంసంధ్యయందు మకరసంక్రమణమైనయెడల పూర్వదినమునతత్ప్రయుక్తస్నానదానాదికమును చేయవలెను. ప్రాతస్సంధ్యాకాలాత్పూర్వము కర్కాటక సంక్రమణము అయినయెడల పూర్వదినమునందు దక్షిణాయన ప్రయుక్త స్నానదానాదికమును చేయవలెను. ప్రాతస్సంధ్యయందు కర్కాటక ప్రవేశమైనయెడల పరదినమునందు స్నానదానాదికమును చేయవలెను. కర్కాటక మకర సంక్రమణములు పగటియందైనయెడల ఆదినమునందే తత్ప్రయుక్తస్నానదానాదిక చేయవలెను. ఇతర సంక్రమణములు అర్ధరాత్రాత్పూర్వము అయినయెడలపూర్వదినమునందును అర్ధరాత్రాత్పరమునందు అయినయెడల పరదినమునందును అర్ధరాత్రమునందైనయెడలఉభయదినములయందును తత్తత్సంక్రమణప్రయుక్తస్నానదానాదికమును చేయవలెను. సంక్రమణశ్రాద్ధము అపరాహ్ణకాలమునందు చేయవలెను.

ఆమశ్రాద్ధవిధి

అన్నశ్రాద్ధాసంభవేజాతుమాసి
శ్రాద్ధాదౌతుశ్రాద్ధమామేనవిప్రః
అగ్నౌకార్యంపిండదానంచకుర్యా

దిత్యేవ్రోక్తంస్యాత్స్మృతిష్వేవసిద్ధం॥ ౨౯౬॥

మాసిశ్రాద్ధము మొదలగు శ్రాద్ధములయందు అన్నము సంభవముకానియడల ఆమద్రవ్యముచేతనే శ్రాద్ధమును జరిగించవలెను. అగ్నౌకరణము, పిండప్రదానము, ఆమద్రవ్యముచేతనే చేయవలెనని స్మృతులయందు చెప్పబడియున్నది

ఉదాహరంత్యత్రబృహాత్రిప్రచేతో
బృహస్పతివ్యాసవసిష్ఠవాచః
క్రమేణహారీతవచోపివృద్ధా
స్సూత్రార్థతాత్పర్యవిదః ప్రసంగాత్ ॥ ౨౯౭॥

సూత్రార్థతాత్పర్యవిదులగు వృద్ధులు ప్రసంగవశమువలన బృహాత్రిప్రచేతోబృహస్పతివ్యాసవసిష్ఠ వచనములను యీవిషయమైఉదాహరించియున్నారు.

ఆపద్యనగ్నౌతీర్థేచచంద్రసూర్యగ్రహేయది।
ఆమశ్రాద్ధంద్విజఃకుర్యాచ్ఛూద్రఃకుర్యాత్సదైవహి ॥ ౨౯౮॥
ఇతిబృహస్పతిప్రచేతసౌ

ఆపదయందును, అగ్న్యభావమందును, తీర్థశ్రాద్ధమునందును, చంద్రసూర్యగ్రహణములయందును, బ్రాహ్మణుడు ఆమశ్రాద్ధమును చేయవచ్చును. శూద్రుడు ఎల్లప్పుడు ఆమశ్రాద్ధమును చేయవలెను. అని బృహస్పతి బృహాత్రిప్రచేతసులు చెప్పుచున్నారు.

ఆవాహనంచకర్తవ్యమర్ఘ్యదానంతథైవచ।
ఏవమేవతిథిర్యత్రఆమశ్రాద్ధంవిధీయతే ॥ ౨౯౯॥

ఆమశ్రాద్ధమునందు ఆవాహనము అర్ఘ్యదానము గలవు.

యద్యద్దదాతివిప్రేభ్యశ్శృతంవాయదివాశృతం
తేనాగ్నౌకరణంకుర్యాత్పిండాంస్తేనైవనిర్వపేత్ ॥౩౦౦॥

బ్రాహ్మణులకు ఆమద్రవ్యము ఇచ్చినయడల ఆమద్రవ్యముతోను అన్నమునుపెట్టినయడల అన్నముతోను అగ్నౌకరణమును పిండప్రదానమును చేయవలెనని వ్యాసుడు చెప్పియున్నాడు.

ఆమశ్రాద్ధంయదాకుర్యాత్పిండదానంకథంభవేత్।
గృహాదాహృతపక్వాన్నాత్పిండదానంతిలైస్సహ ॥౩౦౧॥

అమశ్రాద్ధము చేయవలసివచ్చినప్పుడు పిండప్రదానము ఇంటినుండి తీసుకురాబడిన అన్నముతో చేయవలెనని షట్త్రింశన్మతమునందు చెప్పబడినది.

శ్రాద్ధవిఘ్నే ద్విజాతీనామామశ్రాద్ధంవిధీయతే।
అమావాస్యాదినియతంమాసిసాంవత్సరాదృతే ౮౦౨॥

శ్రాద్ధవిఘ్నము సంభవించినపుడు అమావాస్యాది నిత్యశ్రాద్ధములను బ్రాహ్మణుడు ఆమద్రవ్యముతో చేయవచ్చును. మాసికప్రత్యాబ్దికములు మాత్రము చేయకూడదు అని హారీతుడు చెప్పియున్నాడు.

ఏతేషాంవచనానాంతుతాత్పర్యార్థఇహోచ్యతే।
సంక్షేపేణైవవిద్వద్భ్యోయథామతియథాశ్రుతం ॥౮౦ ॥

పూర్వోక్తబృహస్పత్యాదివచనములకు యథామతిగాను, యథాశ్రుతముగాను తాత్పర్యార్థము సంగ్రహముగా చెప్పుచున్నాను.

రోగోదేశోపప్లవోరాజబాధా
ద్రవ్యాపద్ద్రవ్యాలాభ ఇత్యేవమాద్యాః
శ్రాద్ధాపత్నీపుత్రహీనోద్విజశ్చే
న్నోచేదన్నశ్రాద్ధకృత్స్యాత్సపుత్రః ॥౮౦౪॥

రోగము, దేశోపప్లవము, రాజబాధ, ద్రవ్యము దొరకకపోవుట మొదలగు ఆపదల యందును శ్రాద్ధాపత్నీపుత్రులు లేనప్పుడును బ్రాహ్మణుడు ఆమశ్రాద్ధమును చేయవచ్చును, పత్నీపుత్రులు ఉన్నప్పుడు అన్నశ్రాద్ధము చేయవలెను.

పత్నీయుక్తస్తీర్థయాత్రాంగతశ్చే
దన్నశ్రాద్ధంతేనకర్తవ్యమేవ
యద్యేకశ్చేచ్ఛ్రాద్ధమామేనకుర్యా
దుక్తోర్థస్స్యాదాపదాదిత్రయాణాం ॥౮౦౫॥
శబ్దానాంవైచంద్రసూర్యగ్రహే
యద్యేతస్యార్థోవిస్తరేణోచ్యతేత్ర।

బ్రాహ్మణుడు పత్నీయుతుడై తీర్థయాత్రకు వెళ్లినయెడల అన్నశ్రాద్ధమును చేయవలెను. పత్నిని ఇంటిదగ్గిరనుంచి ఒకడే తీర్థయాత్ర వెళ్లిన యెడల ఆమశ్రాద్ధమును చేయవలెను. ఇట్లు ఆపదాదిత్రిశబ్దములను మూడుశబ్దములకు అర్థము చెప్పబడినది. ఇకను

చంద్రసూర్యగ్రహే,, అను శబ్దమునకు విస్తరముగా అర్థము చెప్పబడుచున్నది.

దర్శశ్రాద్ధేర్కగ్రహశ్చేద్యదీహ
ప్రాతఃకాలేబ్రాహ్మణామంత్రణాది ॥౮౦౬॥
కృత్వాస్నాత్వాపిండయజ్ఞంసమాప్య
విప్రానాహూయాత్రసంకల్పకాలే।
వాసోదానాంతేద్విజానుజ్ఞయామం
చాజ్యంసంగృహ్యామమౌపాసనాగ్నౌ ॥౮౦౭॥
యన్మేమాతేత్యాదిసప్తాశదూర్ధ్వా
మాజ్యంహుత్వాభోజనం ద్వాతృయామే॥
సాజ్యంపాత్రేష్వేవసంస్థాప్యదత్వా
విప్రేభ్యస్తచ్ఛ్రాద్ధశేషంసమాప్య ॥౮౦౮॥
సిద్ధాన్నమాదాయగృహాద్ధుతావ
శిష్టేనసంయోజ్యహిపిండదానం।
కర్తవ్యమేవేతిసుదర్శనాద్యై
ర్ద్విజామదానక్రమఉక్తఏవం ॥౮౦౯॥

అమావాస్యనాడు సూర్యగ్రహణము సంభవించినయెడల దర్శశ్రాద్ధమును ఆమతో చేయవలెను. అమావాస్యనాడు ప్రాతఃకాలమున బ్రాహ్మణులను పిలచి, స్నానము చేసికొని, పిండపితృయజ్ఞమును జరిగించి, బ్రాహ్మణులను పిలిపించి, వారు వచ్చినతర్వాత సంకల్పాది వస్త్రప్రదానాంతమువఱకుచేసి బ్రాహ్మణానుజ్ఞనుపొంది, ఆమముతో ఆజ్యముతోను "యన్మేమాతా" ఇత్యాది త్రయోదశమంత్రాత్మకమగు అగ్నౌకరణమును ఔపాసనాగ్నియందు చేసి, రెండవయామమున బ్రాహ్మణులకు భోజనము పెట్టవలెను. శ్రాద్ధశేషమును సమాప్తి పొందించి, హోమముచేయగా మిగిలినట్టి అన్నము ఇంటిలోనున్న అన్నమును కలిపి పిండప్రదానము చేయవలెనుఅని ఇట్లు ద్విజామ శ్రాద్ధవిధానము సుదర్శనాచార్యాదులు తమ గ్రంథములయందు వ్రాసియున్నారు

మాసిశ్రాద్ధాదిష్విదంనోమృతాహే
త్వత్యంతాపద్యేవకుర్యాద్ధిరణ్యం।

విప్రేభ్యోయత్సంభవంసర్వథస్మ
రాహిత్యంతద్ధానమాత్రంత్వథాహుః ౮౧౦॥

మాసిశ్రాద్ధాదులు ఆమశ్రాద్ధవిధానముగా చేయవచ్చును గాని మృతాహాదులయందు చేయకూడదు. మృతాహామునం అధిక ఆపద వచ్చినయెడల హిరణ్యశ్రాద్ధము చేయవచ్చును. శ్రాద్ధకర్మములు వినాగా సంభవమగు ద్రవ్యమును విప్రులకు ఇచ్చుట దానమనబడును.

ఆమంతుద్విగుణంప్రోక్తంహిరణ్యంతుచతుర్గుణం।
అన్నమాతృప్తిపర్యంతమిత్యుక్తంశ్రాద్ధలక్షణం॥౮౧౧॥

ఆమద్రవ్యము ద్విగుణముగాను హిరణ్యము చతుర్గుణముగాను ఇవ్వవలెను. అన్నము తృప్తి అగునటుకు పెట్టవలెను. అని ఆమహిరణ్యాన్నశ్రాద్ధముల లక్షణము చెప్పబడినది.

పిండాగ్నౌకరణాభావశ్రాద్ధేష్వప్యఖిలేషుచ।
ససంకల్పవిధానేనబ్రాహ్మణాన్భోజయేదితి ॥౮౧౨॥

అగ్నౌకరణము, పిండప్రదానములేని శ్రాద్ధములయందు సంకల్పవిధానముగా బ్రాహ్మణులకు భోజనము పెట్టవలెను.

స్యాద్దర్శామశ్రాద్ధకాలోపరాహ్ణే
యేషాంసూత్రేపిండక్రియోక్తా।

ఎవరిసూత్రమునందు పిండపితృయజ్ఞముచేయవలెనని చెప్పబడినదో వారు అమావాస్యనాడుఆమశ్రాద్ధవిధానముగా చేయవలసి వచ్చినయెడలఅపరాహ్ణమునందు చేయవలెను.

గ్రస్తేభానౌతంచదృష్ట్వాసరిత్సు
స్నాత్వాగ్రాహశ్రాద్ధమామేనకార్యం ॥౮౧౩॥
దర్శేనాలంచాపరాహ్ణేగ్రహాశ్చే
నోచేత్పార్థక్యేనకర్తవ్యమేవ।

సూర్యగ్రహణము సంభవించినయెడల గోదావర్యాది నదులయందు స్నానముచేసి గ్రహణశ్రాద్ధము ఆమశ్రాద్ధవిధానముగా జరిగించవలెను అమావాస్యనాడు అపరాహ్ణసమయమున గ్రహణము సంభవించినయెడల దర్శశ్రాద్ధము చేసిన చాలును. గ్రహణశ్రాద్ధము పెట్టనక్కరలేదు. అపరాహ్ణమునందు గ్రహణము సంభవించక ఇతరకాలమునయందు సంభవించినయెడల గ్రహణశ్రాద్ధము వేరుగా చేయవలెను.

గ్రహణే ప్రత్యాబ్దిక శ్రాద్ధనిర్ణయము.

ప్రాప్తేపి త్రోరాబ్దికే తు గ్రహే హి
ముక్త్వా నత్వాం శ్రాద్ధమన్నేన కార్యం ॥౭౧౪॥

గ్రహణాదివమునందు మాతాపితరుల ప్రత్యాబ్దిక శ్రాద్ధము సంభవించినయడల ముక్త్యనంతరము అన్న శ్రాద్ధము జరిగింపవలెను.

గ్రస్తే సూర్యేస్తంగతే చేత్తదాస్తం
జ్యోతిశ్శాస్త్రాత్తస్య విజ్ఞాయ ముక్తిం।
శ్రాద్ధం కర్తవ్యం తదా సింహినో చే
చ్చండాలస్స్యాత్కోటిజన్మస్వధోక్తిం ॥౭౧౫॥

గ్రస్తాస్త సూర్యగ్రహణము సంభవించినపుడు జ్యోతిశ్శాస్త్రమువలన ముక్తిని తెలిసికొని, ముక్త్యనంతరము ప్రత్యాబ్దిక శ్రాద్ధము జరిగింపవలెను. అట్లు జరిగింపనియడల కోటిజన్మములవరకు చండాలుడై పుట్టును అని స్మృతులయందు చెప్పబడినది.

జ్ఞానినః పండితా వాపి మూర్ఖా యోషిత ఏవ వా।
యో మృతాహమతిక్రమ్య చండాలః కోటిజన్మసు ॥౭౧౬॥

జ్ఞానులు, పండితులు, మూర్ఖులు, స్త్రీలు, వీరిలో నెవరైనను మృతాహమును అతిక్రమించినయడల కోటిజన్మలవరకు చండాలుడై పుట్టుదురు.

చంద్రసూర్యగ్రహే నిత్యభోజనే విషయే స్మృతౌ।
గృహస్థస్యాధికారోహ దృశ్యతే నిర్ణయామృతే ॥౭౧౭॥

చంద్ర సూర్యగ్రహణములయందు గృహస్థునకు భోజనము చేయుటకు అధికారము గలదని నిర్ణయామృతమునందు చూడబడుచున్నది.

చంద్రసూర్యగ్రహే నాద్యాత్ పశ్చిన్ స్నానపూర్వకః।
రాహోర్విముక్తిం విజ్ఞాయ స్నాత్వా కుర్వీత భోజనం ॥౭౧౮॥

చంద్ర సూర్య గ్రహణములు సంభవించినపుడు గ్రహణాత్పూర్వము భుజింపకూడదు ముక్త్యనంతరము స్నానము చేసి, భుజింపవలెను.

గ్రస్తే చంద్రే తూదితే తస్య ముక్తిం
దృష్ట్వా తత్ర శ్రాద్ధమన్నేన కుర్యాత్।

రాత్రేస్త్వస్యాఃపూర్వయామే గ్రహశ్చే

త్ప్రాతర్యామేపౌర్ణమాస్యాంవిధేయం॥౧౯॥

యామాదూర్ధ్వంమధ్యరాత్రాదధశ్చే

త్పూర్వంమధ్యాహ్నచ్చకర్తవ్యమేవ।

తస్మాదూర్ధ్వంచేద్గ్రహశ్చాపరాహ్ణే

కర్తవ్యంస్యాత్పౌర్ణమాస్యామ్మృతాహం॥౨౦॥

గ్రస్తే చంద్రేచాస్తగే చేత్తదహ్ని।

కుర్యాత్ప్రత్యబ్దంయథాకాలమేవ॥

గ్రస్తోదయచంద్రగ్రహణము సంభవించినయెడల రాత్రిముక్తానంతరము అన్నశ్రాద్ధము చేయవలెను. పూర్ణిమనాడు రాత్రి ప్రథమయామమున గ్రహణము సంభవించినయెడల పూర్ణిమనాడు ప్రాతఃకాలమున ప్రత్యాబ్దిక శ్రాద్ధముజరిగింపవలెను. జాము రాత్రి అయినతర్వాతను రెండుజాములరాత్రిలోపునను గ్రహణము సంభవించినయెడల పూర్ణిమనాడు మధ్యాహ్నపూర్వము ప్రత్యాబ్దికశ్రాద్ధము పెట్టవలెను. అర్ధరాత్రానంతరము చంద్రగ్రహణము పట్టినయెడల పూర్ణిమనాడు అపరాహ్ణకాలమునందు ప్రత్యాబ్దికశ్రాద్ధము పెట్టవలెను. గ్రస్తాస్త చంద్రగ్రహణము సంభవించినయెడలపూర్ణిమనాడుయథాకాలమునందు ప్రత్యాబ్దికశ్రాద్ధము జరిగించవచ్చును.

రాత్రిశ్రాద్ధనిషేధోఽత్ర దృశ్యతేసనుతత్కథం। నచన

క్తగ్ శ్రాద్ధంకుర్వీతేత్యాచార్యేణచోదితం॥౨౨॥ రా

త్రౌశ్రాద్ధంనకుర్వీతేత్యుక్తంహిమనునాపిచ। రాత్రౌ

శ్రాద్ధంనకుర్వీత రాహోరన్యత్రదర్శనాత్॥౨౩ ఇత్య

న్యత్రాపిదృష్టంతునిషేధాబహవస్మృతాః। ఏతావత్సర్వ

మేవోక్తంతథాప్యుత్తరముచ్యతే॥౨౪॥ ఉపరాగోప

ద్రవాది దైవికంరాజికంవినా। నకార్యమితితత్రోక్తా సం

వర్తఃప్రాహనిశ్చయం॥౨౫॥ రాత్రావపిప్రకర్తవ్యం

గ్రహణేచంద్రసూర్యయోః। ప్రత్యాబ్దికంప్రమాదాద్వా

శ్రాద్ధంకుర్యాద్విధానతః॥౨౬॥ ఏవం వ్యాసోప్యాహాపి

శ్రోత్యపదేబ్ధికఆపది। స్వకాలాతిక్రమేకుర్యాద్రాత్రేః
పూర్వాంయథావిధి॥౮ ౨౭॥

"నచనక్తగ్ంశ్రాద్ధంకుర్వీత"ఆప-ధ- ౨-౧౦-౫౦-॥రాత్రియందు శ్రాద్ధముజరిగించకూడదనిఆపస్తంబుడును,"రాత్రౌశ్రాద్ధంనకుర్వీత" మను.స్మృ ౩-౨౮౦॥అనిమనువును, రాహుదర్శనమైనప్పుడు గాక ఇతరత్ర రాత్రియందు శ్రాద్ధము జరిగించకూడదు. అని గ్రంథాంతరమునందును, రాత్రిశ్రాద్ధనిషేధము కనుపడుచుండగా రాత్రిశ్రాద్ధము చేయవచ్చునని నీవెట్లుచెప్పుచున్నావు? అని మీకుసందేహము కలుగవచ్చును. అదినిజమేఆసందేహమునకు సమాధానము చెప్పుచున్నాను. దైవికరాజికోపద్రవములు చంద్రసూర్యగ్రహణములుగాక రాత్రియందు శ్రాద్ధము చేయకూడదని సంవర్తుడు స్పష్టముగా చెప్పియున్నాడు. చంద్రసూర్యగ్రహణములు సంభవించినపుడు రాత్రియందును ప్రత్యాబ్దికశ్రాద్ధము యథావిధిగా జరిగించవచ్చును. అని వ్యాసుడుచెప్పియున్నాడు. ఆపద వచ్చినపుడు కాలాతిక్రమణము అయినయెడల రాత్రికాకుండా ప్రత్యాబ్దికశ్రాద్ధము జరిగించవలెను.

సత్యాముక్తంహినస్యాత్రనిషేధోదృశ్యతేపరః॥౮ ౨౮॥ గ్రహణేతుద్వితీయేహ్నిరజోదోషాత్తుపంచమే। మృతేకేతుత్రయోదశ్యాంజాతేత్వేకాదశేహ్నిచ॥౮ ౨౯॥ కాగతిర్వచనస్యాస్యవక్తవ్యంసమ్యగుత్తరం। అపిరాత్రివిషయంత్వేతత్తథావ్యస్యార్థఉచ్యతే। పతిపుత్రవిహీనాయాః కర్త్ర్యాస్తుగ్రహణేదినే॥౮ ౩౦॥ ఉపవాసవిధానాచ్చద్వితీయేహ్నిమృతాహకం। అయనేవిషువేచైవగ్రహణేచంద్రసూర్యయోః।౮ ౩౧॥ ఉపవాసంయతిఃకుర్యాదపుత్రావిధవాపిచ। రజస్వలాచేచ్ఛ్రాద్ధాచ్ఛుద్ధేహానిమజ్జనాత్॥ శ్రాద్ధాధికారిణీచస్యాద్దైవే పిత్ర్యేచపంచమే। సపిండానాంమృతేపిత్రోస్స్యాత్క్రియ్చేద్భవేద్యది॥౮ ౩౩। త్రయోదశేహ్నికుర్వీతక్రియాణీతికేచన। జాతేచైకాదశేహ్నితిసూతకాంతోపలక్షణం।౮ ౩౪।

రాత్రియందు శ్రాద్ధమును జరిగించకూడదు అను వచనములకు సరియగు సమాధానమును చెప్పియున్నావు గాని యింకనొక నిషేధముకనపడుచున్నది. అదిఏదనగా? గ్రహ

ణము సంభవించినపుడు ద్వితీయదినమునందును, రజోదర్శనము అయినయెడల పంచమదిన మునందును, మృతాశౌచము వచ్చినపుడు పదుమూడవరోజునను, జాతాశౌచము వచ్చినపుడు పదునొకండవరోజునను శ్రాద్ధము జరిగించవలెను. అను శ్లోకమునకుగతిఏది. బాగుగ సమాధానమును చెప్పుము అని మీరుఅడుగుచున్నారా? యీవచనము పతిపుత్రవిహీన యగు శ్రాద్ధకర్త్రియగు అగు స్త్రీవిషయము అయినను ఈవచనమునకు అర్థము చెప్పుచున్నాను. పతిపుత్రవిహీనయు శ్రాద్ధకర్త్రియు అగు స్త్రీకి గ్రహణదినమునందు ఉపవాసము సిద్ధి పడుటవలన గ్రహణ ద్వితీయ దినమునందు ప్రత్యాబ్దిక శ్రాద్ధమును జరిగించవలెను. పుత్రజన్మోత్తరాయణములయందు, విషువత్పుణ్యకాలమునందు, గ్రహణము సంభవించినపుడు యతియు పతిపుత్రవిహీనయగు స్త్రీయు ఉపవాసమును చేయవలెను. అని స్మృతుల యందు చెప్పబడియున్నది. రజస్వలయగు స్త్రీ చతుర్థదినమున స్నానముచేయుటచే శుద్ధురాలు అగును పంచమదినమున స్నానముచేసినయెడల దైవపిత్ర్యకర్మలయందు అధికారిణి యగును. క్షత్రియస్త్రీ మాతాపితృశ్రాద్ధకర్త్రియైనయెడల జ్ఞాత్యాశౌచమునందు మాతాపితరుల ప్రత్యాబ్దికములు వచ్చినవుడు పదుమూడవరోజున జరిగించవలెనని కొందఱు చెప్పుచున్నారు. జ్ఞాత్యాశౌచమువచ్చినపుడు పదునొకండవదినము జరిగించవలెను. అగు నది మూలకారులతో పలకునాము అనగా బ్రాహ్మణస్త్రీ పదునొకండవదినమునను క్షత్రియస్త్రీ పదుమూడవదినమునను శ్రాద్ధమును జరిగించవలెను.

ఆమశ్రాద్ధాదికాలనిర్ణయము.

> ఆమశ్రాద్ధంనోమృతాహేకదాచి
>
> ద్దర్శేమాస్యేవాపరాహ్ణేచకార్యం।
>
> మన్వాద్యాదౌసంగవేకాలఉక్త
>
> మామశ్రాద్ధంహేమవాపిద్విజానాం॥౨౩౭॥

ప్రత్యాబ్దికశ్రాద్ధమునందు ఆమశ్రాద్ధము ఎప్పుడు చేయగూడదు. దర్శశ్రాద్ధము మాసిశ్రాద్ధము, ఆమవిధిగా చేయవలసివచ్చినయెడల అపరాహ్ణమునందు చేయవలెను. మన్వాదిశ్రాద్ధములు ఆమద్రవ్యవిధానముగా చేయుయెడల సంగవకాలమున జరిగించవలెను. బ్రాహ్మణులకు ఆమశ్రాద్ధముగాని హిరణ్యశ్రాద్ధముగాని పూర్వోక్తకాలములయందు జరిగించవలెను.

> శూద్రోన్నాన్నేనైవకుర్యాన్మృతాహ
>
> శ్రాద్ధామావాస్యాబ్దికంచాదరేణ।

సత్యాంతిథ్యాంషణ్ముహూర్తస్థితాయాం
పూర్వాహ్ణేహ్యామశ్రాద్ధమేవకుర్యాత్ ॥౨౩౬॥

శూద్రుడు మృతాహాది సమస్తశ్రాద్ధములయందు ఆమశ్రాద్ధము నే చేయవలెనుగాని అన్నశ్రాద్ధము చేయకూడదు. తిథి ఆరుముహూర్తములున్నప్పుడు ఆరోజుననే పూర్వాహ్ణమునందు ఆమశ్రాద్ధము జరిగింపవలెను.

ఆమశ్రాద్ధం తుపూర్వాహ్ణే ఏకోద్దిష్టం తుమధ్యమే।
పార్వణంచాపరాహ్ణేతు ప్రాతర్వృద్ధినిమిత్తకం ॥
ఇతిశ్రాద్ధచతుష్కస్య కాలస్తూదీరితస్స్మృతౌ।
వర్ణదేశవ్యవస్థాభ్యాం తత్కార్యం ప్రోచ్యతేబుధైః ॥౨౩౭॥

ఆమశ్రాద్ధము పూర్వాహ్ణమునందును, ఏకోద్దిష్టము మధ్యాహ్నమునందును, పార్వణశ్రాద్ధము అపరాహ్ణమునందును నాందీశ్రాద్ధము ప్రాతఃకాలమునను జరిగించవలెనని స్మృతులయందు చెప్పబడియున్నది. ఈవచనమునకు దేశవ్యవస్థానుసారముగా విద్వాంసులు అర్థమును చెప్పియున్నారు.

అన్నశ్రాద్ధం బ్రాహ్మణానాం నిత్యమామంతుసంకటే।
ఆమశ్రాద్ధం తుశూద్రాణాం బహ్వాపత్సు ప్రతిష్ఠితం ॥౨౩౮॥

బ్రాహ్మణులు ఎప్పుడు అన్నశ్రాద్ధము చేయవలెననియు ఆపదవచ్చినప్పుడు ఆమశ్రాద్ధము చేయవచ్చుననియు శూద్రులు ఎప్పుడును ఆమశ్రాద్ధము నే చేయవలెననియు స్మృతులయందు చెప్పబడియున్నది

ఆపద్యనగ్నౌతీర్థేచ చంద్రసూర్యగ్రహేయథా।
ఆమశ్రాద్ధం ద్విజఃకుర్యాచ్ఛూద్రఃకుర్యాత్సదైవహి ॥౨౩౯॥

ఆపదయందు అగ్న్యభావమునందు తీర్థశ్రాద్ధమునందు చంద్రసూర్యగ్రహణములయందు బ్రాహ్మణుడు ఆమశ్రాద్ధము చేయవచ్చును, శూద్రుడు ఎప్పుడును ఆమశ్రాద్ధము నే చేయవలెను.

ఆపద్యనగ్నౌతీర్థేచ ప్రవాసే పుత్రజన్మని।
ఆమశ్రాద్ధంద్విజఃకుర్యాచ్ఛూద్రఃకుర్యాత్తుసర్వదా ॥౨౪౦॥

ఆపదయందు, అగ్న్యభావమునందు, తీర్థశ్రాద్ధమునందు, ప్రవాసమునందు, పుత్రజన్మయందు, ద్విజుడు ఆమశ్రాద్ధము చేయవచ్చును. శూద్రుడు ఎప్పుడును ఆమశ్రా

ద్ధమును చేయవలెను.

అనగ్నికః ప్రవాసీచ యస్య భార్యా రజస్వలా

ఆమశ్రాద్ధం ద్విజః కుర్యాత్ శూద్రః కుర్యాత్సదైవహి ॥౭౪౧॥

అనగ్నికుడు, ప్రవాసముచేయుచున్నవాడు, రజస్వలాభర్తయు, అగు ద్విజుడు ఆమశ్రాద్ధమును చేయవలెను. శూద్రుడు ఎల్లప్పుడు ఆమశ్రాద్ధమును చేయవలెను.

ఆపన్నో దేశకాలాద్యై రపి ప్రాప్తే న సంస్థితే।

ఆమశ్రాద్ధం ద్విజైః కార్యం శూద్రేణతు సదైవహి ॥౭౪౨॥

దేశకాలాది పరిస్థితులు వచ్చినపుడు బ్రాహ్మణుడు ఆమశ్రాద్ధము చేయవచ్చును. శూద్రుడు ఎల్లప్పుడు చేయవలెను.

అనగ్నికః ప్రవాసీచ యస్య భార్యా రజస్వలా।

ఆమశ్రాద్ధం ద్విజః కుర్యాత్ కుర్యాత్స్మృతేహని ॥౭౪౩॥

అనగ్నికుడు, ప్రవాసముండువాడు రజస్వలాపతియు అగు ద్విజుడు దర్శాది శ్రాద్ధములయందు ఆమశ్రాద్ధము చేయుచున్నను గాని మృతాహమునందు చేయకూడదు.

మృతాహన్యపి శూద్రస్తు కుర్యాదామేన పైతృకం।

ఇత్థం మరీచినా ప్రోక్తం సువర్ణ్యాహ్ని కిల్బిషం ॥౭౪౪॥

సపక్వం భోజయేద్విప్రాంచ్ఛూద్రోపి హితే ధించనః।

భోజయన్ ప్రత్యవాయీ స్యాన్నచాస్మాత్ఫలంలభేత్ ॥౭౪౫॥

శూద్రుడు మృతాహము నందును ఆమశ్రాద్ధము నే చేయవలెను. అని మరీచి చెప్పియున్నాడు. శూద్రుడు మృతాహదినమందు బ్రాహ్మణులకు పక్వపదార్థము పెట్టకూడదు. బ్రాహ్మణులకు పక్వపదార్థమును భుజింపజేసినయెడల ప్రత్యవాయమే కాకుండా ఆ శ్రాద్ధమువలన ఫలముకూడ పొందడు.

భుంజానస్య హి విప్రస్య యత్పాపం స్యాద్దురాత్మనః।

తేనాసౌ విష్యతే శూద్రో యశ్శూద్రో భోజయేద్ద్విజాన్ ॥౭౪౬॥

శూద్రదత్తపక్వపదార్థమును భుజించు బ్రాహ్మణునకు కలుగు పాపము పక్వపదార్థమును బ్రాహ్మణులకు పెట్టు శూద్రుని చెందును.

పా[illegible]భావేన కారస్య [illegible] ప్రాచీనాం నరాధిప।

[illegible] మహాబాహో [illegible] గమనాదిభిః ॥౭౪౭॥

ఆపత్తికలుగ బ్రాహ్మణాదులకు ప్రవాసాదులు సంభవించినపుడు పాకము సంభవించదు గనుక ఆమశ్రాద్ధము చేయుటకు అధికారము ఉన్నది.

సదా చైవహి శూద్రాణామామశ్రాద్ధం విపశ్చితః।
ఇత్యాదివచనైశ్శూద్రో దద్యాదామం విధానతః ॥౨౮౮॥
ఆమశ్రాద్ధాధికారీస్యాత్ప్రవాసే బ్రాహ్మణోపి వా
కర్మోపవాదజానాంతు శ్రాద్ధం త్వామేన వైదికః ॥౨౮౯॥

శూద్రులకు ఎప్పుడు ఆమశ్రాద్ధమే విధియని పండితులు చెప్పుచున్నారు. ఇత్యాది పూర్వోక్త వచనములవలన శూద్రులును బ్రాహ్మణాదులును మృతాహాదులను ఆమశ్రాద్ధవిధానముగా చేయుటకు అధికారి అగుచున్నారు. ఆమశ్రాద్ధము అపరాహ్ణమందు చేయవలెను. క్షత్రియులను వైశ్యులను శూద్రులును సమస్తశ్రాద్ధములు ఆమశ్రాద్ధవిధానముగా చేయవలెనని విధింపబడియున్నది.

షణ్ముహూర్తగతే చాహ్ని తత్ర ప్రోక్తం మహర్షిభిః।
మార్తాండోదయమారభ్య యావత్తిష్ఠన్ముహూర్తకాః ॥౨౯౦॥
ఆమశ్రాద్ధం తదా కార్యం ప్రధానోదయవర్తితే।
ఆమశ్రాద్ధం యదా కుర్యాత్ప్రాతఃకాలే సముపస్థితే ॥౨౯౧॥
మధ్యాహ్నవ్యాపినీ యత్ర త్యాద్విధ్యజస్యతిథిర్యదే।

ఉదయమునుండి యారు ముహూర్తములు తిథియున్నప్పుడు ఆమశ్రాద్ధము చేయవలెను, ఆరుముహూర్తములకు తక్కువగా ఉన్నప్పుడు ఆమశ్రాద్ధము చేయకూడదు. ద్విజుడు మృతాహమునందు ఆమశ్రాద్ధము చేయవలసి వచ్చినయెడల మధ్యాహ్నవ్యాపిని యగు తిథియందు ఆమశ్రాద్ధమును చేయవలెను.

కాలత్రయాత్తతస్తస్మాదూర్ధ్వం త్రిముహూర్తాతు యా తిథిః ॥౨౯౨॥
ఆమశ్రాద్ధస్య కాలోయం త్వముహూర్తోర్ధ్వనాథ నేత్

ప్రాతఃకాలాదూర్ధ్వము మూడు ముహూర్తములుగాని, నాలుగుముహూర్తములుగాని తిథి ఉన్నయెడల ఆమశ్రాద్ధము చేయవచ్చును.

ఆమశ్రాద్ధం తు పూర్వాహ్ణే హ్యేకస్య ప్రతిపూజితః ॥౨౯౩॥
శూద్రస్యైవ బ్రాహ్మణానామపరాహ్ణే స్మృతం బుధైః।
ఇయం వర్ణవ్యవస్థేతి ప్రాహుస్సర్వే మహర్షయః ॥౨౯౪॥

శూద్రులు పూర్వాహ్ణమునందును, బ్రాహ్మణులు అపరాహ్ణమునందును, ఆమశ్రాద్ధము చేయవలెనని స్మృతులయందు చెప్పబడియున్నది. ఇట్లువర్ణవ్యవస్థను మునులు చెప్పిరి.

ఏకోద్దిష్టశ్రాద్ధము

అథ దేశవ్యవస్థాతు ప్రోచ్యతే బహుధర్మిభిః ।
వర్షేవర్షేతు కర్తవ్యా మాతాపిత్రోస్తు సత్క్రియా ॥౮౫॥

ఋషులు దేశవ్యవస్థను అనేక విధములుగా చెప్పుచున్నారు. ప్రతిసంవత్సరమున మాతాపితరులకు కర్మచేయవలెను.

అదైకంభోజయేచ్ఛ్రాద్ధే పిండమేకంతు నిర్వపేత్ ।
సపిండీకరణాదూర్ధ్వం ప్రతిసంవత్సరం సుతః ॥౮౬॥

సపిండీకరణానంతరము ప్రతిసంవత్సరమున మాతాపితరుల మృతతిథియందు ఏకోద్దిష్ట విధానముగా శ్రాద్ధముచేయవలెను.

మాతాపిత్రోః పృథక్కార్యం ఏకోద్దిష్టం మృతేహని ।
ఏకోద్దిష్టం పరిత్యజ్య పార్వణం కురుతే నరః ॥౮౭॥
అకృతం తద్విజానీయాద్భవేచ్చ పితృఘాతుకః ।

మాతాపితరులకు ఏకోద్దిష్టశ్రాద్ధము వేరుగా చేయవలెను. ఏకోద్దిష్టశ్రాద్ధమును చేయకుండా పార్వణశ్రాద్ధము చేసినను ఆశ్రాద్ధము చేయబడనట్టుల తెలుసుకొనవలెను. ఇంతేకాకుండా పితృఘాతుకుడుకూడ అగును.

ప్రత్యబ్దం పార్వణేనైవ విధినా క్షేత్రజౌరసౌ ॥౮౮॥
కుర్యాతామితరే కుర్యురేకోద్దిష్టం సుతాదశ ।

క్షేత్రజౌరసులు ప్రత్యబ్దమున పార్వణవిధిగా మాతాపితరుల ప్రత్యాబ్దికశ్రాద్ధములను జరిగించవలెను, మిగిలిన పది పుత్రులు మాతాపితరుల ప్రత్యాబ్దికశ్రాద్ధమును ఏకోద్దిష్ట విధానముగా చేయవలెను.

ఏకోద్దిష్టంతు కర్తవ్యమౌరసేన మృతేహని ॥౮౯॥
సపిండకరణాదూర్ధ్వం మాత్రోః పిత్రోశ్చ పార్వణం ।

సపిండీకరణానంతరము ఔరసపుత్రుడు మాతాపితరుల ప్రత్యాబ్దికశ్రాద్ధమును ఏకోద్దిష్టవిధానముగా చేయవలెను. గాని పార్వణవిధిగా చేయకూడదు.

వర్షేవర్షే సుతః కుర్యాత్పార్వణం యోగ్నిమాన్ద్విజః ॥౯౦॥

పిత్రోరనగ్నిమాన్కుర్యాదేకోద్దిష్టంమృతేహని।
బహ్వాగ్నయస్తుయేవిప్రాయేచైకాగ్నయఏవచ ॥౮౬౧॥
తేషాంసపిండనాదూర్ధ్వమేకోద్దిష్టంనపార్వణం।

ఆహితాగ్ని ద్విజుడు ప్రతిసంవత్సరమును మాతాపితరుల ప్రత్యాబ్దిక శ్రాద్ధమును పార్వణవిధిగాను అనాహితాగ్ని యగు ద్విజుడు ఏకోద్దిష్టవిధానముగాను చేయవలెను. బహ్వాగ్నులు గాని, ఏకాగ్నులుగాని, అగు బ్రాహ్మణులు సపిండీకరణాదూర్ధ్వమునందు మాతాపితర మృతాహమునందు ఏకోద్దిష్టవిధానముగా శ్రాద్ధమును జరిగించవలెను. గాని పార్వణవిధిగా చేయకూడదు.

ఇతివిజ్ఞానేశ్వరేణోదాహృతానివచాంసిచ ॥౮౬౨॥
ఏకోద్దిష్టపరాణ్యేవస్మృతిసూక్తానియానిచ ॥౮౬౩॥

అని స్మృతులయందు చెప్పబడినట్టివియు ఏకోద్దిష్ట శ్రాద్ధవిధాయకములు అగు వచనములు విజ్ఞానేశ్వరునిచే యాజ్ఞవల్క్యస్మృతి వ్యాఖ్యానమందు ఉదాహరించబడినవి.

ఏకోద్దిష్టమితీరితంస్మృతిషుతత్పిత్రోర్మృతాహేక్వచి
ద్దేశేసంప్రతిసంప్రవర్తితఇదంమధ్యాహ్నకాలేస్మృతం
పత్న్యాభ్రాతృసహోదరీప్రభృతిగుర్వాద్యాబ్దికానామయం।
కాలఃప్రోక్తఇదంసమాసముదితందేశేషుసర్వేష్వపి ॥౮౬౪॥

మాతాపితరుల మృతాహశ్రాద్ధమునందు ఏకోద్దిష్టవిధానముగా చేయవలెనని స్మృతులయందు చెప్పబడియున్నది. ఆప్రకారముగా కొన్నిదేశములయందు ఇప్పటికి జరుగుచున్నది. ఏకోద్దిష్ట శ్రాద్ధము మధ్యాహ్నకాలమునందు చేయవలెను. పత్నీభ్రాతృసహోదరీగురు ప్రభృతుల ప్రత్యాబ్దిక శ్రాద్ధములు మధ్యాహ్నకాలమునందు జరిగించవలెనని స్మృతులయందు చెప్పబడియున్నది. ఆప్రకారముగా సర్వదేశములయందు ఆచరింపబడుచున్నది.

ఏకోద్దిష్టంయతేర్నాస్తిత్రిదండగ్రహణాదిహ
సపిండీకరణాభావాత్పార్వణంతస్యసర్వదా ॥౮౬౫॥

త్రిదండగ్రహణముచేయుటవలన యతికి ఏకోద్దిష్ట శ్రాద్ధముచేయకూడదు. సపిండీకరణము లేక పోవుటవలన ఏకాదశాహమున నాడు సపిండీకరణస్థానమునందు పార్వణశ్రాద్ధముచేయవలెను. అని ప్రచేతసుడు చెప్పియున్నాడు.

అహన్యహనిపిండత్వమాగతోవిధివత్సుతైః।

కుర్వీత దర్శవచ్ఛ్రాద్ధం మాతాపిత్రోః క్షయేహని ॥౮౬౬॥

పౌత్రసప్తగుడు శాఖాబోధగా సపిండీకరణము చేసి, ప్రతిసంవత్సరమును మాతాపితరుల మృతాహమునందు దర్శశ్రాద్ధము వలె శ్రాద్ధమును జరిగించవలెను అని జమదగ్ని చెప్పుచున్నాడు.

సపిండీకరణం కృత్వా కుర్యాత్ పార్వణవత్సదా।

ప్రతిసంవత్సరం విద్వాంశ్ఛాగలేయోదితో విధిః ॥౮౬౭॥

సపిండీకరణానంతరము ప్రతిసంవత్సరమునందు దర్శశ్రాద్ధము వలె మాతాపితరుల మృతాహమునందు ప్రత్యాబ్దికము జరిగించవలెను. అని ఛాగలేయుడు చెప్పియున్నాడని శాతాతపుడు చెప్పుచున్నాడు.

ఏతాని [illegible] ప్రత్యాబ్దిక పరాణిచ।

అపివిజ్ఞానేశ్వరేణోదాహృతాన్యత్ర ద్వినిః ॥౮౬౮॥

అని ప్రత్యాబ్దికపరములగు వచనములను విజ్ఞానేశ్వరుడు తన యాజ్ఞవల్క్యస్మృతి వ్యాఖ్యానమందు వ్రాసియున్నాడు.

ప్రత్యాబ్దికాదిశ్రాద్ధకాలము.

ప్రారభ్య కుతపే శ్రాద్ధం కుర్యాదా రౌహిణాం బుధః।

విధిజ్ఞో విధిమాస్థాయ రౌహిణాంతు నలంఘయేత్ ॥౮౬౯॥

ఊర్ధ్వం ముహూర్తాత్కుతపాద్యన్ముహూర్త చతుష్టయం।

ముహూర్త పంచకం హ్యేతత్స్వధాభవనమిష్యతే ॥౮౭౦॥

ఏతద్ద్వవచనే జ్ఞేయే ప్రత్యబ్దవిషయే త్వథ।

కుతపకాలము (దివసము యొక్క ఎనిమిదవ ముహూర్తము) నందు శ్రాద్ధమును ప్రారంభించి రౌహిణము వఱకు చేయవలెను. రౌహిణమును అతిక్రమించకూడదు. కుతపకాలానంతరము ముహూర్త చతుష్టయము గాని, ముహూర్త పంచకము గాని, స్వధాభవనమని చెప్పబడుచున్నది. ప్రారభ్య "ఊర్ధ్వం" ఇత్యాది రెండు వచనములు ప్రత్యాబ్దిక శ్రాద్ధవిషయములు.

అపరాహ్ణే సమభ్యర్చ్యస్వాగతేనాగతాంస్తుతాన్।

ఇత్యుక్తం యాజ్ఞవల్క్యేన హ్యమావాస్యాష్టకాదిషు ॥౮౭౧॥

దర్శ మాసి శ్రాద్ధాది శ్రాద్ధములయందు అపరాహ్ణకాలమున వచ్చిన బ్రాహ్మణ బ్రాహ్మణులను పూజించి శ్రాద్ధమును జరిగించవలెను. అని యాజ్ఞవల్క్యుడు చెప్పుచున్నాడు

ప్రారంభః కుతపే మృతాహవిషయే శ్రాద్ధేషు దర్శాష్టకా
మాసిశ్రాద్ధమహాలయేషు తదుపక్రామోఽపరాహ్ణే స్మృతః।
ప్రాతః కర్మ వృద్ధినిమిత్తకం స్మృతమిహ స్మార్తేషు వా సంగవే
శ్రౌతే తూక్తవిశేషమాహ సగతే కాలే చ నాందీముఖం ॥౧౨౭॥

ప్రత్యాబ్దిక శ్రాద్ధము కుతపకాలమునందును దర్శాష్టకా మాసిశ్రాద్ధ మహాలయములు అపరాహ్ణమునందును ప్రారంభించవలెను. స్మార్తకర్మలయందుచేయబడు నాందీశ్రాద్ధము ప్రాతఃకాలముననగాని, సంగవకాలముననగాని, ప్రారంభించవలెను. శ్రౌతమునందు చేయబడు నాందీశ్రాద్ధము కర్మాంగముగా ఎప్పుడు విధింపబడునో అప్పుడే చేయవలెను.

తీర్థే విప్రనిమంత్రణాదినియమాభావాచ్చ కాలస్తథా
పిండాగ్నౌకరణప్రయుక్తవిహీనశ్రాద్ధేషు కాలస్స్మృతః।
సంక్రాంతివ్యతీపాతవైధృతియుగేభచ్ఛాయామన్వాదిక
శ్రాద్ధానామిహ పిండహోమరహితానాం చోదితానామపి॥
సర్వేషాం విషువాయనద్వితయయోః కాలోఽపరాహ్ణస్స్మృతో
నిత్యశ్రాద్ధమలభ్యయోగ ఉపరాగశ్చేతి తాత్కాలికాః।
యః కాలస్స్మృతిషూదితోఽశన హవిశ్శ్రాద్ధస్య దర్శాదిషు
స్యాద్ద్విబ్రాహ్మణకర్తృకామహవిశ్శ్రాద్ధస్య కాలోఽపి సః ॥౧౨౮॥
ఇత్యుక్తస్స్మృతికృద్భిరంఘ్రిజవరైః కార్యామదానక్రియా
కాలోదగ్ధమృతాహకాదిషు సదా పూర్వాహ్ణకాలస్స్మృతః

తీర్థశ్రాద్ధమునందు బ్రాహ్మణ నిమంత్రణనియమము లేక పోవుటవలన ప్రధాన క్రియయుక్త శ్రాద్ధకాలమగు అపరాహ్ణమునందు తీర్థశ్రాద్ధము జరిగించవలెను. అగ్నౌకరణ పిండప్రధాన రహితములగు సంక్రాన్తి, వ్యతీపాత, వైధృతి, యుగాది, గజచ్ఛాయా, మన్వాది శ్రాద్ధములకును విషువత్పుణ్యకాల దక్షిణోత్తరాయణ పుణ్యకాలములయందు చేయబడు శ్రాద్ధములకును, అపరాహ్ణము ముఖ్యకాలము నిత్యశ్రాద్ధ అలభ్యయోగ పుణ్యకాల కర్తవ్యశ్రాద్ధ, గ్రహణ శ్రాద్ధములు తత్కాలములయందు చేయవలెను. దర్శాదిశ్రాద్ధకాలము అగు అపరాహ్ణమునందు బ్రాహ్మణుడు ఆమశ్రాద్ధమును చేయవలెను. శూద్రుడు అమావాస్యా ప్రత్యాబ్దికాది శ్రాద్ధములను ఆమశ్రాద్ధవిధానముగా పూర్వాహ్ణమునందు చేయవలెనని స్మృతులయందు చెప్పబడియున్నది.

శ్రాద్ధవిఘ్నములు

శ్రాద్ధవిఘ్నే ద్విజాతీనామిత్యస్యార్థశ్చకథ్యతే।
విఘ్నాస్సంత్యత్రబహవః కాంశ్చిద్వక్ష్యేతథాపిహి ॥౭౬౬॥

"శ్రాద్ధవిఘ్నే ద్విజాతీనాం" అను శ్లోకమున కర్థము చెప్పుచున్నాను. విఘ్నములు అనేకములు కలవు. వానిలో కొన్నిటిని చెప్పుచున్నాను.

శ్రాద్ధేషు దర్శాదిషు భోజనార్థ
నిమంత్రితబ్రాహ్మణపుంగవానాం
ఆశౌచరోగాగ్నినృపోత్థమార్గ
చోరప్రభృత్యాపదుపాగతేషు ॥౭౬౭॥

ప్రాప్తేష్వముక్తాస్తమితోపరాగే
గ్రస్తాస్తగే సత్యపిసంకటేపి।
క్వచిత్సమీపేషుగృహేషుకశ్చి
ద్విప్రోమృతశ్చేన్యదివాపి యోషిత్ ॥౭౬౮॥

ప్రాక్పిండదానాద్వమనం యదాచే
ద్రజస్వలా చేద్యదికర్తృపత్నీ।
తత్పిండయజ్ఞానధికారహేతో
ర్దర్శస్యపిండక్రతుపూర్వకత్వాత్ ॥౭౬౯॥

విఘ్నేషుసత్స్వేవముపస్థితేష్వమా
వాస్యాన్వితం శ్రాద్ధమిహాపరాహ్ణే।
ఆమేనకుర్యాద్విగుణేనయత్నతో
నోచేద్ధిరణ్యం విభవానుసారతః ॥౭౭౦॥

దర్శాది శ్రాద్ధముల యందు నిమంత్రిత బ్రాహ్మణులకు ఆశౌచము, రోగము, అగ్నిబాధ, రాజపీడ ఋణపీడ, చోరబాధ, మొదలగు ఆపదలు వచ్చినపుడును, గ్రస్తోదయ, గ్రస్తాస్తను గ్రహణములు వచ్చినపుడును, సంకటము వచ్చినపుడును, సమీపగృహములయందు బ్రాహ్మణుడు గాని స్త్రీగాని, మరణించినపుడును, శ్రాద్ధభోక్త, పిండప్రదానపూర్వమందు వమనము చేసికొనినను, కర్తృపత్ని రజస్వల అయినయెడల పిండపితృయజ్ఞము చేయు

[illegible] లేకున్నను పిండపితృయజ్ఞము చేయకుండా దర్శశ్రాద్ధము [illegible]
ము చేయవలెను, ఇత్యాదివచనములవల్లనపుడు దర్శాదిశ్రాద్ధములు అపరాహ్ణమందు [illegible]
ద్ధవిధానముగా గాని, హిరణ్యశ్రాద్ధవిధానముగాని, చేయవలెను.

నాంధీశ్రాద్ధము

అనిష్ట్వాతుపితౄంశ్శ్రాద్ధే దైవికంకర్మనారభేత్।
ఇతిస్మృతేస్తుకర్తవ్యంశ్రౌతస్మార్తాదికర్మసు॥౮౮౧॥

పితృదేవతలను పూజించకుండా దైవకర్మలు చేయకూడదు అనిస్మృతులయందు చెప్ప బడుటవలన శ్రౌతస్మార్తకర్మలయందు నాందీశ్రాద్ధము చేయవలెను.

సీమంతాన్నప్రాశనోపాయనాఖ్య
చౌలాఖ్యేషుబ్రాహ్మణాన్భోజయిత్వా।
ఇత్యుక్తత్వాత్తేషుకర్తవ్యమేవ
వృద్ధిశ్రాద్ధంచాఖిలేష్వాహుకేకే॥౮౮౨॥

సీమంతము, అన్నప్రాశనము, ఉపనయనము, చౌలము, ఇత్యాది కర్మలయందు "బ్రాహ్మణాన్భోజయిత్వా" అని చెప్పబడుటవలన పూర్వోక్త కర్మలయందు నాందీశ్రాద్ధమును చేయవలెను. సమస్తకర్మలయందు చేయవలెనని కొందఱు చెప్పుచున్నారు.

సర్వార్థికరకర్మభ్యఃపూర్వేద్యుస్సద్యఏవవా।
బ్రాహ్మణాన్భోజయేదష్టౌహిరణ్యేనాదనేనవా॥౮౮౩॥

సమస్తవృద్ధికర్మలయందుపూర్వదినమునగాని, తత్కాలమునగాని, ఎనమండ్రుగురు బ్రాహ్మణులకు హిరణ్యశ్రాద్ధవిధానముగాగాని, అన్నశ్రాద్ధవిధానముగాని, పెట్టవలెను.

సీమంతోన్నయనేకర్మణ్యన్నప్రాశనచౌలయోః।
ఉపాయనేచగోదానేచాదావేవవిశేషతః॥౮౮౪॥
బ్రాహ్మణాన్భోజయిత్వాథపుణ్యాశీషోవాచయేదితి।
వివాహేకన్యకాయాశ్చవరస్యైగృహేపిచ॥౮౮౫॥
నాందీశ్రాద్ధంహిపూర్వేద్యుఃకర్తవ్యంస్మృతిశాసనాత్॥

సీమంతోన్నయనము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, గోదానము, ఈ కర్మలయందు ముందుగా నాందీశ్రాద్ధముచేసి కర్మణఃపుణ్యాహవాచనమును చేయవలెను.

కన్యాకాగృహమునందు కన్యాకయు, వరగృహమునందు వరుడును వివాహపూర్వదినమున నాందీశ్రాద్ధమును చేయవలెనని స్మృతులయందు వ్రాయబడియున్నది.

మాతుశ్శ్రాద్ధంతుపూర్వంస్యాత్పితౄణాంతదనంతరం॥౮౮౬॥
తతోమాతామహానాంతువృద్ధౌశ్రాద్ధత్రియంస్మృతం॥

నాందీశ్రాద్ధమునందు ముందుగా మాతృశ్రాద్ధమును, తర్వాతపితృశ్రాద్ధమును, అనంతరము మాతామహశ్రాద్ధమును, చేయవలెను.

నాందీముఖేవివాహేచప్రపితామహపూర్వకం ॥౮౮౭॥
నామసంకీర్తయేద్విద్వానన్యత్రపితృపూర్వకం।

నాందీశ్రాద్ధమునందును, వివాహమునందును, ప్రపితామహపూర్వకము చెప్పవలెను. ఇతరకర్మలయందు పితృపూర్వకముగా చెప్పవలెను.

ప్రదక్షిణంచోపచారాస్తిలార్థేతుయవాస్మృతాః ॥౮౮౮॥
అస్మద్రూపంతిలాన్దర్భానపసవ్యంస్వధాపిచ।
నాందీశ్రాద్ధేత్యజేద్విద్వాన్మాతృపూర్వంతుసర్వదా ॥౮౮౯॥

ప్రదక్షిణము ఉపచారములు నాందీశ్రాద్ధమునందు కలవు. తిలలకు మారుగా యవలను వేయవలెను. అస్మచ్ఛబ్దము, రూపము, తిలలు, దర్భలు, అపసవ్యము, స్వధా, అనునవి నాందీశ్రాద్ధమునందు పరిత్యజించవలెను. నాందీశ్రాద్ధమునందు మాతృపూర్వకముగాచెప్పవలెను.

జీవత్పితుర్నాందీశ్రాద్ధేవిశేషము

అపిజీవత్పితానాందీశ్రాద్ధంకుర్యాచ్ఛుభాగమే।
పితుశ్చప్రపితామహ్యాదీనుద్దిశ్యయథావిధి ॥౮౯౦॥
యేభ్యఏవపితాదద్యాత్తేభ్యోదద్యాత్స్వయంసుతః ॥౮౯౧॥

జీవపితరుడును శుభకర్మలయందు తండ్రిప్రపితామహ్యాదులను ఉద్దేశించి నాందీశ్రాద్ధమును చేయవలెను. తండ్రి ఎవరినుద్దేశించిచేయునో వారలను ఉద్దేశించియే జీవపితరుడు నాందీశ్రాద్ధమును చేయవలెను.

నాందీముఖేకర్మణిసంప్రవృత్తే
పితర్యతోజీవతియస్యపుంసః
యేభ్యశ్చదద్యాత్సపితావ్యయంచ

తేభ్యశ్చదద్యాదితిశాస్త్రనిశ్చయః ॥౮౯-౧

జీవపితరుడు నాంద్రీశ్రాద్ధము చేయవలసి వచ్చినపుడు తండ్రిఎవరిని ఉద్దేశించిచే యునో వారలనుద్దేశించియే తానును నాంద్రీశ్రాద్ధము చేయవలెనని శాస్త్రముల నిశ్చయమై ఉన్నది.

సత్యాంమాతరిజీవంత్యాం శేషవర్గాసమర్పయేత్॥
మాతామాతామహాసంతౌజీవంతౌపితరంయజేత్।

తల్లి జీవించియుండినయెడల పితృశ్రాద్ధమును మాతామహశ్రాద్ధమును చేయవలెను మాతృశ్రాద్ధము చేయకూడదు. తల్లియు, మాతామహుడును, జీవించి యుండినయెడల మాతృశ్రాద్ధమును మాతామహశ్రాద్ధమును మాని పితృశ్రాద్ధమును మాత్రము చేయవలెను.

అసగోత్రస్సగోత్రోవాయఆచార్యఉపాయనే ॥౮౯-౩॥
సతూపనేయపిత్రాదీనుద్దిశ్యాభ్యుదయంచరేత్।

ఉపనయనకర్తయగు ఆచార్యుడు సగోత్రుడైనను అన్యగోత్రుడైనను వటుని పిత్రాదుల నుద్దేశించియే నాంద్రీశ్రాద్ధమును చేయవలెను.

కన్యకాయాఅయంమార్గోమునిభిస్సముదాహృతః ॥౮౯-౪॥
ఇత్యుక్తంయాజ్ఞికైర్గృహ్యవిద్భిర్వృద్ధైఃపురాతనైః ॥౮౯-౫॥

కన్యకకుకూడ ఇదియేవిధమని మునులు చెప్పియున్నారు. అని యాజ్ఞికులు, గృహ్యవిదులు, వృద్ధులు, అగు ప్రాచీనులు చెప్పియున్నారు.

నాంద్రీశ్రాద్ధేబ్రాహ్మణసంఖ్య

ద్వాద్వావేకైకస్యవిప్రౌచవృద్ధి
శ్రాద్ధేమాతృశ్రాద్ధఏవంనియుంజ్యాత్।
షణ్మాతౄణాంషట్పితౄణాంచమాతుః
పిత్రాదీనాంషట్చవిశ్వేచదేవాః ॥౮౯-౬॥
చత్వారస్స్యుర్బ్రాహ్మణానాంచసంఖ్యా
వృద్ధ్యాదౌద్వావింశతిర్ముఖ్యపక్షః।
ద్వాద్వావేకైకస్యవర్గస్యవిప్రా
వష్టౌసంఖ్యాగౌణపక్షోద్విజానాం ॥౮౯-౮॥

నాందీశ్రాద్ధమునందు మాత్రాదివర్గములో ఒక్కొక్కనికి ఇద్దఱిద్దఱుగా మాత్రాదులకు ఆఱుగురును, పిత్రాదులకు ఆరుగురును, మాతామహాదులకు ఆరుగురును, విశ్వేదేవులకు నలుగురును మొత్తము ఇరువదియిద్దరు బ్రాహ్మణులను నిమంత్రించుట ముఖ్యపక్షము. అథవా మాత్రాదివర్గమునకు ఇద్దఱును, పిత్రాదివర్గమునకు ఇద్దఱును, మాతామహాదివర్గమునకు ఇద్దఱును, విశ్వేదేవులకు ఇద్దఱును మొత్తము ఎనమండ్రుగురు బ్రాహ్మణులను నిమంత్రించుట గౌణపక్షము.

నాందీశ్రాద్ధకాలము

నాందీశ్రాద్ధస్యోదితో ముఖ్యకాలః।
ప్రాతస్సద్భిస్సంగవో గౌణకాలః।
తస్మాదూర్ధ్వం నోపచారాదికుర్యా
త్తూష్ణీం విప్రాన్భోజయేద్వృద్ధికామః ॥౯౮॥

నాందీశ్రాద్ధమునకు ప్రాతఃకాలము ముఖ్యము. సంగవకాలము గౌణము అని విద్వాంసులు చెప్పుచున్నారు. సంగవకాలము దాటినతర్వాత నాందీశ్రాద్ధము చేయునెడల ఉపచారాదికము చేయకూడదు. మంత్రరహితముగా బ్రాహ్మణులను భుజింపచేయవలెను.

నాందీశ్రాద్ధవిధి

ప్రాతస్సముత్థాయ కృతాహ్నికస్సం
త్స్రుగ్గంధపుష్పాక్షతభూషణాద్యైః।
అలంకరిష్ణుః కృతవైశ్వదేవ
స్సపంచయజ్ఞో హరిపూజనాంతే ॥౯౯॥
సమాహితాన్మంత్రవతస్స్వలంకృతా
న్విప్రాంత్సమాహూయ తదోపవేశయేత్।
తాన్ప్రాఙ్ముఖాంత్సత్యవసూసమన్వితా
న్ద్వావింశతిర్వాష్టమహీమాతృపూర్వకం ॥౧౦౦॥
ఆసాద్య గంధాక్షతపుష్పధూప
యవానపోచ్చాబదరీఫలాని।

ప్రదక్షిణం ప్రాగపవర్గమేత

త్సర్వం హ్యుదగ్వాఖిలకర్మకార్యం ॥౯౦౧॥

ప్రాతఃకాలమున లేచి ఆహ్నికములగు స్నానసంధ్యావందనాదులను చేసికొని, గంధపుష్ప భూషణాదులతో నలంకరించికొని, వైశ్వదేవమును పంచమహాయజ్ఞములను చేసి, దేవపూజానంతరము వేదవిదులు, సమాహిత చిత్తులు, అలంకృతులు అగు బ్రాహ్మణులను ఇరువదియిద్దఱినిగాని, ఎనమండ్రుగుఱినిగాని, నిమంత్రించి, ప్రాఙ్ముఖులనుగా ఆసీనులను చేసి, మాతృపూర్వకముగా గంధమును, అక్షతలను, ధూపమును, యవలను, స్వాన్నోదకమును, రేగుపండ్లను, ఆసాదించి, ప్రదక్షిణముగాను, ప్రాక్సమాప్తిగాగాని, ఉత్తరసమాప్తిగాగాని సమస్తము చేయవలెను.

ఉదఙ్ముఖస్సన్నఖిలోపచారై

రావాహనాద్యైశ్చసమర్చయేత ॥౯౦౨॥

ఉత్తరాభిముఖుడై ఆవాహనము మొదలగుసమస్తోపచారములతోను పూజించవలెను.

తత్పదార్థానుసమయః కాండానుసమయోపివా।

ద్రష్టవ్యస్తత్రపూజాయాం సర్వకర్మసునిశ్చయః ॥౯౦౩॥

ఆ నాందీశ్రాద్ధపూజయందు పదార్థానుసారముగాగాని, కాండానుసారముగాగాని, చేయవలెనని శాస్త్రములయందు నిశ్చయముగా చెప్పబడియున్నది.

యజ్ఞోపవీతప్రపితామహీతి

పితామహీమాతర ఇత్యథాపి॥

పిత్రాద్యపివర్గప్రపితామహాది

తద్వైవమాతుః ప్రపితామహాది॥

మాతామహాదీతివదంతి కేచి

త్పత్నీయుతాంత్సత్యవసూచవిశ్వే ॥౯౦౪॥

శ్రౌతేచదక్షక్రతుసంజ్ఞకౌచ

దేవాస్స్వరగ్రేచఉదాహరంతి।

తన్మాతృపూర్వం ప్రపితామహీతి

క్రమేణకుర్యాదఖిలోపచారాన్ ॥౯౦౫॥

యజ్ఞోపవీతియై “ప్రపితామహీపితామహీమాతరః, అనిమాతృవర్గమునందును, ప్రపితామహోపితామహాపితరః” అని పితృవర్గమునందును మాతుఃప్రపితామహామాతుఃపితామహామాతామహాస్సదారాః, అనిమాతామహవర్గమునందును “సత్యవసుసంజ్ఞకవిశ్వేదేవాః” అని విశ్వేదేవస్థానమునందును చెప్పుచు సకలోపచారములతో పూజించవలెను. మాతామహ మాతుఃపితామహ మాతుఃప్రపితామహాస్సదారాః” అని మాతామహాదిగా కొందఱు చెప్పుచున్నారు. శ్రౌతమునందు చేయబడు నాందీశ్రాద్ధమునందు క్రతుసంజ్ఞక విశ్వేదేవులను చెప్పవలెను.

ఏకైకస్యైదేవతాయైవిభవేసతిపూజనం।
అపివావర్గవర్గస్యకుర్వీతైవయథావిధి ॥౯౦౬॥

సామర్థ్యము ఉన్నయెడల వేఱుగా వేఱుగా ఒక్కొక్కరికిగాని, అథవా ఒక్కొక్క వర్గమునకు గాని యథావిధిగా పూజచేయవలెను.

మాతౄశ్చయుష్మానుపితౄన్భవత్సు
మాతామహాన్సకళత్రయుక్తాన్।
భవత్సువిశ్వానితిచాసనాది
కుర్వీతదీపాంతమనుక్రమేణ ॥౯౦౭॥

మాత్రాదివర్గమును, పిత్రాదివర్గమును, మాతామహాదివర్గమును బ్రాహ్మణులయందావాహనముచేసి, ఆసనాది దీపాంతమువఱకు యథాక్రమముగా అర్చింపవలెను.

తతస్సాంగ్యంహవిష్యాన్నమాదాయోపాసనానలే।
నాందీముఖేభ్యస్స్వాహేతియన్మాత్యైవత్రయోదశ ॥౯౦౮॥
ఆహుతీర్జుహుయాత్తత్రతూత్రానేనసుపాణినా।
భక్ష్యభోజ్యాదిచాన్నానియథాసంభవమాదరాత్ ॥౯౦౯॥
దత్వోపాస్మైగాయతేతిపంచర్చేతున్నమిత్యృచం।
దధ్నాక్షతైశ్చబదరీఫలమిశ్రౌదనేనచ ॥౯౧౦॥
ఆదౌతుప్రపితామహ్యైపితామహ్యైతతఃపరం।
మాత్రేచేతిక్రమేణైవంశేషవర్గద్వయాయచ ॥౯౧౧॥
ద్వౌద్వౌవైకైకస్యపిండౌదాతవ్యౌసాక్షతోదకం।
తత్రశేషంనకార్యంస్యాద్భుంజీతసహబంధుభిః ॥౯౧౨॥

అనంతరము ఆజ్యసహితము అగు అన్నముతో ఔపాసనాగ్నియందు "యదేశ్మ మహతా" ఇత్యాది త్రయోదశ మంత్రాత్మకమగు అగ్నౌకరణమును చేసి, అనంతరము భక్ష్య భోజ్యాదులతో అన్నమును యథాసంభవముగా బ్రాహ్మణులకు పెట్టి "ఉపాస్మైగాయత" ఇత్యాది అయిదు ఋక్కులను "అక్షంన్న మీమదంత" అను ఋక్కును జపించి దధి, అక్షతలు, రేగుపళ్లు, యావన్నములతో మిశ్రితమగు అన్నముతో ముందుగా ప్రపితామహికిని, తర్వాత పితామహికిని, అనంతరము మాతకును, ఇట్లనే పితృమాతామహవర్గములకును, ఒక్కొక్కరికి రెండేసి రెండేసి చొప్పున సాక్షతోదకపూర్వకముగా పిండప్రదానమును చేయవలెను. తంత్రశేషమును సమాప్తి చేయక అంతట ఆపివేసి బంధువులతో భుజింపవలెను.

ఆవాహనాసనే పాద్య మర్ఘ్యమాచమనీయకం।
వస్త్రగంధాక్షతాః పుష్ప ధూపదీపాస్సుభోజనం ॥౯౧౩॥
తాంబూలం దక్షిణాదానం ప్రదక్షిణసమస్కృతీ।
అత్రాభ్యుదయికే శ్రాద్ధే షోడశైవోపచారకాః ॥౯౧౪॥
స్యాత్పదార్థానుసమయః కాండానుసమయోపి వా।
ద్రష్టవ్యస్తత్ర పూజాయాం సర్వేషు స్మార్తకర్మసు॥

ఆవాహనము, ఆసనము, పాద్యము, అర్ఘ్యము, ఆచమనము, వస్త్రము, గంధము, అక్షతలు, పుష్పము, ధూపము, దీపము, భోజనము, తాంబూలము, దక్షిణాదానము, ప్రదక్షిణము, నమస్కారము, అని ఈ నాంది శ్రాద్ధమునందు ఉపచారములు పదునారు.

పక్షాంతర నాందీశ్రాద్ధము

అథ పక్షాంతరం వక్ష్యే త్రాపి స్యాన్మాతృపూర్వకం।
నాందీముఖాః పితర ఇతి కుర్యాత్సర్వోపచారకాన్ ॥౯౧౫॥

పక్షాంతర నాందీశ్రాద్ధమును చెప్పుచున్నాను, పక్షాంతర నాందీశ్రాద్ధమునందును మాతృపూర్వకముగానే "నాందీముఖాః పితరః" అని షోడశోపచారములతో పూజించవలెను.

నాందీముఖాఖ్యాంశ్చ పితౄంస్త్రివర్గా
నావాహయిష్యే త్ర భవత్సు సత్సు।
తతో యథాసంభవవిప్రపూజాం
కుర్యాదథ స్వస్త్యయనం జపిత్వా ॥౯౧౬॥

నాందీముఖానాం భవతాంపితౄణా
మిమానిపాద్యానిసుఖాసనాని।
దైవేతుణోత్రక్రియతాంసమస్తా
స్తేప్రాపుఞవన్త్వత్రభవంతఏవ ॥౯౧౭॥
నాందీముఖాఖ్యాఃపితరస్త్విదంవః
పాద్యంతతోంభఃకలశేభిమంత్ర్య॥
యావ్రాసిదేవదేవేభ్యఃపుష్ట్వానాందీముఖాన్పితౄన్।
ఇమాన్‌లోకాన్ప్రీణయాహినస్వాహేతియవాన్‌క్షిపేత్॥౯౧౮॥
సుగంధగంధాక్షతపుష్పజాతా
న్యంభస్సువిన్యస్యచతాభిరద్భిః ॥౯౧౯॥
నాందీముఖాఖ్యాఃపితరోర్ఘ్యమేత
న్నాందీముఖాఖ్యాఃపితరఃప్రియంతాం।
ఇత్యేవమర్ఘ్యంక్రమశఃప్రదద్య
ర్దాతవ్యమత్రాచమనీయమేవ ॥౯౨౦॥
అత్రార్చతప్రార్చతమంత్రముక్త్వా
క్షతైశ్చపుష్పైరపిచార్చయేయుః।
వస్త్రాణ్యలంచందనకుంకుమాక్షత
స్రగ్ధూపదీపాంశ్చసమర్పయేత్త్ర ॥౯౨౧॥
సాజ్యాన్నమగ్నౌజుహుయాచ్చపూర్వవ
ద్భుక్త్యైన్నభోజ్యాద్యఖిలంప్రదాపయేత్।
తదావ్యాపాస్మాఇతిపంచచాక్ష
న్నమీమదంతేత్యృచఏవజప్త్వా॥౯౨౨॥
విచిత్రనానావిధరంగవల్లీ
విచిత్రితాలంకృతవేదికాయాం।

దధ్నాహారిద్రాబదరీఫలాక్షతై
స్మిశ్రౌదనేనైవహి దేవతీర్థతః ॥౯౨౩॥
నాందీముఖేభ్యః పితృభ్యస్స్వాహేతి
ద్వాద్వౌతుపిండౌయుగపత్ప్రదద్యాత్ ॥
ఏకైకస్యైదేవతాయైక్రమేణ
మహాత్రృభ్యః పితృభ్యోథమాతుః ॥
పిత్రాదిభ్యస్తత్రపత్నీయుతేభ్య
ష్షట్పిండాస్స్యుర్ముఖ్యపక్షేవికాసే ॥౯౨౮॥
తేషాంపూజాగంధపుష్పాక్షతాద్యైః కర్తవ్యైవస్యాత్ ॥

నాందీముఖాఖ్యలగు వర్గత్రయ పితృదేవతలను, బ్రాహ్మణులయందు ఆవాహనము చేసి సంధి వించినట్టులు బ్రాహ్మణులను పూజించి స్వస్తి పుణ్యాహవాచనమును జపించవలెను. "నాందీముఖాఖ్యానాంపిత్రాణామిమాన్యాసనాని" అనిఆసనములనిచ్చి, "ద్వైనే క్షణఃక్రియతాం" అని క్షణమునుయిచ్చి "ప్రాప్నువంతు భవంతః" అనిచెప్పి, "నాందీముఖాఖ్యాఃపితర ఇదం వఃపాద్యం" అని పాద్యమునిచ్చి, పాదప్రక్షాళనము చేయవలెను. అనంతరము "యవోసి "అనుమంత్రముతో యవలను అర్ఘ్యపాత్రలయందుంచి, చందనము, అక్షతలు, పుష్పములు వానియందుంచి, "నాందీముఖాః పితర ఇదంవోర్ఘ్యం" అని అర్ఘ్యమును ఇచ్చి, అనంతరము ఆచమనీయమును ఇవ్వవలెను. "అగ్నత్రపార్ధ్వశి" అను మంత్రమును చెప్పి అక్షతలతోను పుష్పములతోనుపూజించి, వస్త్రములు, అలంకారములు చందనము, కుంకుమ, అక్షతలు, పుష్పమాలికలు, ధూపము, దీపము, అనువానిని ఇచ్చిన తర్వాత అజ్యముతోను అన్నముతోను అగ్నౌకరణము చేయవలెను. బ్రాహ్మణులకు భోజనముపెట్టవలెను. అనంతరము "అపాస్మై" ఇత్యాది ఐదుబుక్కులను "అక్షన్నమీమదన్త" అనుబుక్కును జపించి, అనేకవిధములగు ముగ్గులచే అనేకవిధములుగా అలంకరింపబడిన వేదికయందు పెరుగు, పప్పు అక్షతలు, రేగుపండ్లు కలసిన అన్నముతో "నాందీముఖేభ్యః పితృభ్యస్స్వాహా" అని దేవతీర్థమువలన రెండేసి రెండేసి పిండములను ఒక్కొక్కమారు ఉంచవలెను. ఇట్లు ఒక్కొక్క దేవతకు రెండేసి రెండేసిగా మాతృవర్గమునకు ఆరును, పితృవర్గమునకు ఆరును, సపత్నీకమాతామహవర్గమునకు ఆరును, ముఖ్యగౌణపక్షములందు పంపములనుఇచ్చి ఆపిండములకుగంధపుష్పాక్షతాదులతో పూజింపవలెను.

ఇడాంవాచయిష్యే।

ఇత్యుక్త్వేడాదేవహూరామంత్ర్య
త్య్రాంతంవక్తవ్యంతదానింత్రివారం ॥౯-౨౫॥

అనంతరము "ఇడాంవాచయిష్యే" అని సంకల్పించి "ఇడాదేవహూః" అను మంత్రమును మూడుపర్యాయములు చెప్పవలెను.

పిండానప్సుప్రక్షిపేద్వాద్విజాదా
దద్యాత్కించిచ్చాత్రవక్తవ్యమస్తి॥
కృత్వాదిమేగ్నౌకరణంతతఃపరం
పిండప్రదానంత్వథవిప్రభోజనం॥
మనుస్మృతౌ వేవముదీరితంద్విజైః
కర్తవ్యమిత్యభ్యుదయేవగమ్యతే ॥౯-౨౬॥

పిండములను ఉదకమునందు ఉంచవలెను, లేక, బ్రాహ్మణులకు గాని గోవులకు గాని పెట్టవలెను. ఈవిషయమై చెప్పతగిన విషయముకలదు. ముందుగా అగ్నౌకరణ మును చేసి అనంతరము పిండప్రదానమునుచేసి. తర్వాత బ్రాహ్మణులకు భోజనము పెట్టవలెను. అనిమనుస్మృతియందు క్రమము చెప్పబడియున్నది. శుభకార్యములయందు బ్రాహ్మణులు ఇట్లు చేయవలెనని తోచుచున్నది.

గాయత్ర్యాభ్యుక్ష్యపరివేషితభాజనాని
సర్వత్రదేవసవితఃప్రసువేతిచోక్త్వా।
పృథ్వీతేపాత్రంశ్రీవిష్ణోన్నంరక్షస్వేతి
నాందీముఖాఃపితరఏతదిదంహిభుఙ్క్ష్వ॥౯-౨౭॥

హస్తేష్వథద్విజానాముపస్పర్శయిత్వా
నానాపాత్రస్థానిచాన్నానితస్మై
తస్మైప్రత్యేకంసంప్రవదేత్స్యా
దేకోవిష్ణుశ్చాపిసర్వంసమానం॥౯-౨౮॥

భక్ష్యాది పదార్థ పూర్ణములగు భోజనపాత్రలను గాయత్రితో ప్రోక్షించి, "దేవ సవితఃప్రసువ" అనిచెప్పి, "పృథివీతే" ఇత్యాది శ్రీవిష్ణోఅన్నంరక్షస్వ" అను వాక్యమును చెప్పి, "నాందీముఖాఃపితరఃఏతద్వోన్నం" అని బ్రాహ్మణులహస్తములలో అన్నమును స్పృశింపచేయవలెను. ఇట్లే పితృాదివర్గమునందు ప్రత్యేకప్రత్యేకముగా చెప్పవలెను. తర్వాత "ఏకోవిష్ణుః" ఇత్యాది సర్వము సమానము.

నాందీముఖాఖ్యాః పితరో యథాసుఖం
జుషధ్వముక్త్వేవహి భోజయేద్ద్విజాన్।
తాంబూలదానంత్వథ దక్షిణాంతతః
ప్రదక్షిణంచాపి సమస్కృతిస్తతః॥౯ ౨౯॥

శ్రైర్వాచయిత్వాశిష ఏవ బంధుభి
ర్భుంజీత శిష్యైరశనార్థిభిస్సహ॥

"నాందీముఖాః పితరః యథాసుఖం జుషధ్వం" అని చెప్పి బ్రాహ్మణులను భుజింప చేయవలెను. తాంబూలమును ఇచ్చి, దక్షిణను ఇచ్చిన తర్వాత ప్రదక్షిణమును నమస్కారమును చేసి. వారివలన ఆశీర్వాదముపొంది బంధువులతోను, శిష్యులతోను అన్నార్థులతోను కలిసి భుజింపవలెను.

శ్రాద్ధప్రసంగాదభ్యుదయశ్రాద్ధముక్తంయథామతి॥
సనిమిత్తాదిచాస్థూణావిరోహాంతమసంశయః ॥౯ ౩౦॥

శ్రాద్ధప్రశంసవలన నాందీశ్రాద్ధము యథామతిగా చెప్పబడినది. "సనిమిత్తోవా రాంజపేత్" ఆప.గృ. ౨౨-౧౩॥ ఇత్యాది అగారస్థూణాః విరోహాణే" ఆప.గృ- ౨౩-౯ వరకు సందేహములు లేవు.

అద్భుతోత్పాతశాంతివిధి

స్థూణావిరోహణాదిప్రోక్తోత్పాతాదద్భుతాన్యథ॥
తేషామన్యేషు చోత్పాతేష్విత్యుక్తంతత్ప్రయోజనం ॥౯ ౩౧॥

ఇతరోత్పాతములయందు శాంతిని చేయుటకుగాను స్థూణావిరోహణము మొదలగు అద్భుతోత్పాతములను చెప్పియున్నాడు.

అన్యేషు చేతివచనాదుపనాయజాత
కర్మాఖ్యశావహుతభుక్షు వినాశనేషు॥
సచ్ఛ్రోత్రియస్యభవనాహృతవీతిహోత్రే
స్యాద్వక్ష్యమాణఘృతహోమమిహైవకార్యం ॥౯ ౩౨॥

"అన్యేషు" ఆప-గృ-౨౩-౯॥ అను వచనమువలన ఉపనయనాగ్నియు, జాతకర్మాగ్ని, శావాగ్నియు నష్టము అయినయెడల శ్రోత్రియగృహమునుండి తీసుకుని రాబడిన అగ్నియం

దు వక్ష్యమాణప్రకారముగా ఆజ్యహోమము చేయవలెను.

నక్షత్రసంఘపతనాసనపృచ్ఛయుక్త
తారోదయాదిధరణీచలనాదికేషు॥
ప్రత్యఙ్ముఖీచకదళీయది సూయతేవా
యామ్యాననాథదృశివాయసమైథునాదౌ ॥౩౩॥
రాత్రీంద్రచాపదృశిగౌర్యదిసూయతేవా
భార్యాయమాయదిసదంతజనౌచతేషు॥
ఔపాసనేత్రగృహిణోవ్రజినాపనుత్త్యై
కుర్వంతితత్రవిధురాఅపిలౌకికాగ్నౌ ॥౩౪॥

నక్షత్రపతనము, తోకచుక్క ఉదయించుట, భూకంపము, అరటిచెట్టు, పడమట ముఖముగా గాని, దక్షిణముఖముగా గాని, గెలవేయుట, కాకిమైథునము చూచుట, రాత్రియందు ఇంద్రచాపము కనపడుట, ఆవురెండుదూడలను ఈనుట, భార్యకవలపిల్లలను కనుట, శిశువు దంతసహితముగా పుట్టుట, మొదలగు ఉత్పాతములు సంభవించినపుడు తద్దోషపరిహారమునకు ఔపాసనాగ్నియందు గృహస్థులును, విధురులు లౌకికాగ్నియందును హోమము చేయవలెను.

తత్రాగ్నిమిధ్వాద్యాజ్యభాగావసానకే॥
ఇమంమేవరుణేతిద్వే త్వన్నోఅగ్న ఇతిద్వయం ॥౩౫॥
త్వమగ్నేఅయాస్యాచ తథైవైకంప్రజాపతే॥
సంమ్రాజంచవ్యాహృతయఃఆజ్యేనైకాదశాహుతీః ॥౩౬॥
హుత్వాశమ్యాస్స్వజాయాదిసమమాపరిషేచనాత్।
నిమిత్తేమరణేచేయంక్రియాచేత్పరిధింశిలాం ॥౩౭॥
నిదధ్యాద్దక్షిణేనాగ్నింఇమంజీవేభ్యఇత్యృచా।

అగ్నింధనాద్యాజ్యభాగాంతమునందు, ఇమంమేవరుణ, తత్త్వాయామి, త్వంనోఅగ్నే, సత్వంనోఅగ్నే, త్వమగ్నే, ప్రజాపతేనత్వదేతా, సమ్రాజంచ, భూః, భువః, సువః, భూర్భువస్సువః" అను మంత్రములతో పదునొకండు ఆహుతులను చేయవలెను. శాంతులయందు శమ్యలను వేయవలెను. జయాది తంత్రశేషమును సమాప్తిపొందింపవలెను. పుత్రాదులందెవరైన మరణించుచున్నపుడుపూర్వోక్తప్రకారముగా శాంతినిచేసి, అగ్నికిదక్షిణభాగమున "ఇమంజీవేభ్యః"అను ఋక్కుతో మృత్యునివారకమగు శిలనుంచవలెను.

ఉపసంహారః

యథామతీత్థంసాహసికోపిసిద్ధ్యైకృతాపివినిస్సంశయకారికాశతః।ఉక్తా
ర్థసారంపరిగృహ్యాస్మిన్వృత్తౌమత్కల్పితంభవతిస్ఫుటంయథా ॥౯౩౮॥
శంకా శూన్యా న్నిరస్యా స్తుతి రిహ రచితా కారికావృత్తిరస్యా స్త్వా
త్యాగేన స్వీయా న్నిస్స్మృతివిహితసదాచారనిష్ఠావతాంహి । గాఢాంశః
ప్రోచ్యతేధోక్షజ్వలనము ఖవిధాద్యసంఖ్యాసచోక్తా యాత్రాన్తేప్రోక్షణే
తజ్జంముభిముఖతో త్వావసంప్రాకార్యం ॥౯౩౯॥ కర్తవ్యంస్రుక్స్రువా
ప్రత్యాసల తపస దర్భాగ్రసమ్మృష్టతాపః ప్రోక్షణీంకర్తనాస్యాగ్రదిత
మిహాకదాస్రువమగ్రప్రభృతి। ఆఘారౌద్వౌస్తుకృత్స్నః పరిధయఇతినా
న్యాసమిత్స్యాత్కదాచి త్స్థాలీపాకేషుచాంతేజయప్రభృతియదస్త్యోప్యత్ర
చాస్విష్టకృత్స్యాత్ ॥౯౪౦। ఆగ్నేయే వైశ్వదేవాగ్రయణబలిశ్రా
వణాస్వష్టకాసు, నో శమ్యా నో జయాద్యాః క్వచి దపిచ సపిండీ
క్రియాయాం చ పిత్ర్యే। స్నానం కర్మాదగేర్హ ప్రథమ మాపయమ
శోచ్ఛదగర్భ వసంతే జ్యేష్ఠే వా శైశిరే నో క్వచి దథ తు వివాహ క్రి
యాం ద్వష్టసు స్మ ॥౯౪౧॥ ప్రాణాయామా యతాసూత్రరత ఇహ న
రో ప్రాహ్మణో ద్వాసనాస్త్రం హ్యేకీనస్స్వైకర్మాణ్యపిఖిలువర ఏవా
వపే దత్రలాజాన్। సభ్రాతా జాతు తిష్ఠ న్నహి భవతి తతో రుంధతీ
దర్శనాంతే స్థాలీపాకో థ చౌపాసన విధిరుభయోః కాలయో రగ్ని
కేవ ॥౯౪౨॥ ప్రాతః స్నాత్వా చౌపాసన దిన *పరతః పౌర్ణమాస్యాంచ
సత్యాం స్యా దన్వారంభణీయ స్సురు విధి రుదితో థాగ్నిముఖ్యా
హుతిస్సుస్థాలీపాకా వదానా ద్విహిత విధిముక్తేనోపదిష్టాతిరిష్టః స్థాలీపా
కేషు న క్వాప్య పిచ ఘృత హవిష్కేషు నాజ్యాహుతిస్స్యాత్ ॥౯౪౩॥
పర్వా ణ్యన్వారంభణీయా గ్రయణ హృదయ సర్గ క్రియా వైశ్వదేవ
మాసి శ్రాద్ధా ష్టకే శ గ్రహ మఖ గణ హోమా మహారాజయో
గః॥ స్థాలీపాకేషు చైషాం విధిషు తు జుహుయా దగ్ని పక్త్రిం ప్రధాన
దేవా గ్ని స్విష్టకృద్భ్య పిచ ఖలు హవిష్షై కేస చో ద్గోస్సవేచ ॥౯౪౪॥

---

* త్రిష్వపరత ఇతిపాఠాంతరం.

ఉద్వాహాద్యూర్ధ్వ రాకా హని కృత నియమో వైశ్వదేవార్థ సిద్ధ్యై
స్థాలీపాకో త్ర కార్యో ధ్వయన పతన తోగ్న్యాది రార్ద్రాం తమం
త్రై॥ దోష్ణా సంమార్జనా ఘ్రాతుణ బలి పరిషేకా క్రమేణైవ కు
ర్యాత్ స్థానం స్థానం ప్రతిష్ఠం తదను చబలి దేశేషు తేష్వా నుపూ
ర్వ్యాత్॥౨౪౫॥ పశ్చిమార్ధాన యోన్యా శమన దిశి బలీ పిత్ర్య సాంగ్రా
ప్రసవ్య సవ్యాభ్యా మేవ కాంక్ష్యాతదుపరి పరిషేకౌ చ తద్ధర్మ భేదాత్।
కాండా ధ్యాయ ప్రశ్నో పాకరణ విశేషా చో త్సర్జనేషు ప్రయత్నాన్నో
పస్థానం న సూక్తం నవ జయ విధయ స్త్రీశే సామ్యస్య ఆహుః।
॥౨౪౬॥ మౌంజీ బంధో వసంతే పృథగశన భుజే వాత్ర మాత్రా
న సాకం భుక్త్వా వా స్యాత్కుమారా నల విధి సమిధ స్సు స్త్రమో
దశ్య ఉక్తా। వ్యాహృత్యా సాక మేవా ప్యుదగయన శుభ ర్క్షే సమా
వర్తనం స్యాత్కర్తవ్యం శుక్ల పక్షే హని సుత జననే కార్య మేకా
దశే హ్ని ॥౨౪౭॥ జాతేష్టిర్నామజాతం త్రితయమపి తతో నామకర్మాప్య
మంత్రం చాంగాదాది ప్రవాసాచ్ఛ్వసనమభిసమేత్యాభిమంత్ర్యాదికార్యం॥
మాసి శ్రాద్ధ క్రియాయాం జ్వలన ముఖవిధిశ్చాజ్య భాగా వసానే
సంకల్పాద్యంబరాంతే ద్విజ గణ సమనుజ్ఞాతఆదాయహో మ్యం॥౨౪౮॥
అగ్న్యాది స్విష్టకృద్భ్యో హవి రిహ జుహుయా ల్లేపయో రాది విప్రాన్
సంభోజ్యో త్సృజ్య పిండాన్ (ద్విజనహుతశిష్టా) ద్గ్రాస భు క్శిష్ట భు
క్స్యాత్।పిత్రోః ప్రత్యాబ్దికాదౌ కృత పృథగశనా ద్వైశ్వదేవం చ
పంచయజ్ఞా న్నిర్వర్త్య చాగూః ప్రభృతి వసన దానాం తిమే విప్ర
వాక్యాత్॥౨౪౯॥ హోతవ్యా అంధసా జ్యేనచ హుత భుజి దర్వ్యా
త్రయోదశ్య ఉక్తాః యస్మై మాతా ప్రభుస్యాః పర మిహ శబల ప్రా
శనాంతం సమానం। నిత్యో ధార్యో యమగ్ని ర్యది సమనుగతో మం
థ్య ఇత్యాది నోక్తా వహ్న్యుత్పత్తి స్తదేనో నిరసన ముపవాసేన ప
త్న్యా శ్చపత్న్యాః ॥౨౫౦॥ నాశే చైవా పహారే జ్వలన ముప సమాధా
య సంస్కృత్యసర్పి శ్చాయాశ్చ వ్యాహృతీ ద్వే హుతభుజి జుహు
యాత్స్రుక్స్రువాభ్యాం క్రమేణ।భూయ స్సంధాన మేత న్మదభిమత మా
యా శ్చేత్స్రువం వ్యాహృతి శ్చేన్నాన్య త్కించి త్స్వశాఖాంతర హి

కరణే తస్య దృష్టం ప్రమాణం ॥౯౧౧॥ ఉక్తం స్యాజ్జాతకర్మాద్యవనయ
న శవ కర్మ స్విష్టకృన్నేః ప్రమాదాన్నష్టే ప్రోష్ఠత్రియాగారజ
మరణే భవం వా నలం స్థాపయిత్వా। తంత్రం కుర్యాదిమం మే వరుణ
తదిత్తి చారిభ్య చైతాదశాపి హోమాత వ్యాసస్య జయాద్యా అపి ఘృత
హోవిషాస్వేషు చేత్యేవ సూత్రాత్ ॥౯౧౨॥ బహ్వల్పం వా స్వగృ
హ్యోక్తం యస్య కర్మ ప్రచోదితం। తస్య తావతి శాస్త్రార్థే కృతే
సర్వం కృతం భవేత్ ॥౯౧౩॥ ఇత్యుక్తం మనునా గర్భాధాన నామా
న్న కర్మసు। హోమో నోక్తో నామ్న మంత్రాస్త్వవ దేవాలమి
ష్యతే ॥౯౧౪॥ అనుక్త మన్యతో గ్రాహ్య మవిరుద్ధ మపేక్షితం। ఇత్యే
వాన్యత్ర సంస్కార హోమ మంత్రేభ్య ఉచ్యతే ॥౯౧౫॥

అవశ్యకరణీయశిష్టాచారకర్మలు.

ఆచార్యేణా ప్యనుక్తా సకరణ దురితా వశ్య కార్యా విగీత
శిష్టా చారాంశ్చ వక్ష్యే గ్రహమఖ సర బంధాంకురా రోపణాని
స్నాత్రం పుణ్యాహ కర్మా భ్యుదయిక సరణి ర్వాంశ దేవ ప్రతిష్ఠా స్నా
నం యజ్ఞోపవీతా హత వసన మహో భూషణానాం వరాయ ॥౯౧౬॥
ఉద్వాహే గ్నిప్రతిష్ఠావసథ మరణే భవం శ్రోత్రియా గారజం వా దం
పత్యో శ్శ్చేభమో ర్వారణ వసన విజ్ఞె ద్దీపికా బ్రాంగ పాత్రే। ల
గ్నాం మాంగళ్య సూత్రా భరణ వసన బంధాంకురా రోపణాని జా
యా పత్యో ర్నభో తత్రాంతేస మపి హారి ద్రాణ్య గ్నసం చాంబి
కాయాః ॥౯౧౭॥ పాత్రాణాం నామ దర్వీ ప్రభృతి హుత వహ ధ్యా
న పూజా తథో పస్థానం చో పాసనా గ్ని ర్జ్వలిత ధృతి రథో పూర్ణ
పాత్రో క్షణం చ। బ్రహ్మా గ్న్యాసో ద్విధార్యాద్వలన యుగళే సం
సర్గ మాధ్యాహ్నికే చ హోమ ద్రవ్య ప్రమాణం ప్రథమ చరు రథో
దుష్ట నక్షత్ర శాంతిః ॥౯౧౮॥ కార్పాసం కర్ణ వేధో హ్యుపనయన విధేః
ప్రాగనాచార దోష ప్రాయశ్చిత్తం చ తం తుం నవ గుణ మపి య
జ్ఞోపవీతస్య కాలః మాహూర్తం మాతృభిక్షాచరణమథచతుర్థేష్ని పాలాశ
పూజా మౌంజీ దండాజినానాం నిరసన మక్షతస్నాతనానాం చ ధార్యం॥౯౧౯

ఆచార్యైః కథితం హి సర్వబుధతృప్త్యై వా హి కస్యేతి యత్తత్సార్థో ద్వివిధో వ్యవస్థిత వికల్పో కోచ్యతే సూరిభిః। యస్యాం సా నయుతో వివాహాకవిధి స్తస్యా యదేచోత్తరేత్యవేషాం తు నృణాం హి సర్వబుధతృప్త్యై గ్రాహ్యా వివాహోత్సవే ॥౯౭౦॥

గ్రంథకర్తృప్రార్థనా

సూత్రాణ్యాపస్తంబగృహ్యస్య గూఢసందేహవ్యాఖ్యానాత్తాని తాని సంశోధ్యాలోచ్యైవ సంక్షేపతస్తుప్రోక్తాత్ర శ్లోకరూపేణ వృత్తిః ॥౯౭౧॥ ఇత్యాపస్తంబీయ గృహ్యమిత్థమావేదితం మయా సత్యేస్సారం తు వై గ్రాహ్యమసారం త్యజ్యతామిహ ॥౯౭౨॥ మంత్రప్రశ్నద్వితీయపాఠోస్తి యేషాం గృహ్యప్రశ్నస్యార్థతాత్పర్యజ్ఞానాం। వ్యాఖ్యాతౄణాం కారికావృత్తిరేషా నాధ్యా నాన్యేషాం క్వచిత్కేవలానాం ॥౯౭౩॥ అర్థాత్తుత్రత్రే శ్లోకరూపేః పఠత్సు సత్యాగాదో భంగతా ప్రాయశస్స్యాత్। తత్సూత్రార్థా చిత్య కర్మ ఘటిత్యత్ర తత్ప్రత్యామే పరాధో మహాంతః ॥౯౭౪॥ నమో లక్ష్మీనృసింహాభ్యామాపస్తంబాయ వై నమః। భాష్యకృద్భ్యో నమో మాతాపితృభ్యాం చ నమో నమః ॥౯౭౫॥ ఆనంద వర్షే యది శాలివాహకే గతే చతుష్షష్టివిహీన షోడశే। శరచ్ఛ్రుతే శీత ఉపేంద్ర తుష్టయే శ్రీకారికా వృత్తిరకార్య సంశయా ॥౯౭౬॥ నృసింహనామ్నైవ యథామతీత్థం స్వ నిత్య నైమిత్తిక కర్మభిస్తు। పుంసాం భవత్యేవ హి చిత్తశుద్ధిర్జ్ఞానం చ తస్మాత్తత ఏవ ముక్తిః ॥౯౭౭॥ దురుక్తముప్యుక్తమనుక్తమన్యథా ప్రోక్తం యదస్యాం మయా విమృశ్య తత్। తుంతరాం క్రియా పితృకృతినో ర్హ్యధో త్సవాత్సమాద్రియధ్వం కథితాం కృతిం మయా ॥౯౭౮॥ అస్యా వృత్తే రాదిత శ్లోకసంఖ్యా పంచత్రింశ న్యూన్యన సాహస్రమాసీత్। గ్రంథస్తావత్సచ్ఛ్రుత ద్వాశతంచపంచాశచ్చాప్యుత్తరం సిద్ధమేవ ॥౯౭౯॥

నృసింహకారికావృత్తిస్సమాప్తా

ఇతి శ్రీపాద వేంకటరమణదైవజ్ఞవిరచితా నృసింహకారికావృత్తి భాష్యప్రకాశాఖ్యాంధ్రవివృతిస్సమాప్తా

౦౦

11010